ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ  f: fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


9-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 311 పేజీలు: 10+4 వెల: 6.50

ఉక్రెయిన్‌కు యుఎస్ తాజాగా బిలియన్ డాలర్ల సాయం

5లో

ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై టియర్ గ్యాస్

## దేశం వీడి వెళ్లిపోయిన సిరియా అధ్యక్షుడు



### కాదు విమానం కూల్చేశామంటున్న రెబెల్స్

### దశాబ్దాల అణిచివేతనుంచి సిరియాకు విముక్తి

**డమాస్కస్, డిసెంబరు 8:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం వీడి వెళ్లినట్లు రష్యా ప్రకటించింది. మరోవైపు ఆయన వెళుతున్న విమానాన్ని రెబెల్స్ కూల్చివేసినట్లు సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. హయత్ తహరీర్ అల్‌షామ్ నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌పై పట్టు బిగించిన నేపథ్యంలో అసద్ కుటుంబంతో సహా నగరాన్ని వీడి వెళ్లినట్లు ప్రచారంజరుగుతోంది. తిరుగుబాటుదళాలతో చర్చల అనంతరం బషర్ అల్ అసద్ సిరియాను వీడి వెళ్లిపోయారని, అధికారాన్ని శాంతియుతంగా బదిలీచేయడానికి సూచనలుచేసారనిరష్యా విదేశాంగశాఖప్రకటించింది. అయితే చర్చల్లో మాస్కో నేరుగా పాల్గొనలేదని వెల్లడించింది. ఇదిలా ఉంటే అసద్ ప్రయాణిస్తున్న ఐఎల్76 విమానం ఎత్తు ఒక్కసారిగా 3650 మీటర్లనుంచి 1070 మీటర్లకు పడిపోయిందని ఫ్లైట్‌ట్రాకింగ్ వెబ్‌సైట్ సమాచారం అందిస్తున్నట్లు ఈజిప్టు రచయిత ఖలీద్‌మహమూద్ పోస్టుచేసారు. ఈప్రాంతం లెబనాన్ గగనతలం పరిధిలో ఉంది. ఎవరైనా దీనిని కూల్చి ఉంటారని అనుమానం వ్యక్తంచేసారు. అయితే ఈ విషయాలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సిరియా రాజధాని డమాస్కస్‌లోకి రెబెల్స్ బలగాలుప్రవేశించిన సమయంలోనే అసద్ రష్యా తయారీ ఐఎల్ 76 విమానంలో బయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ విమానం తొలుత సిరియా సముద్రతీరంవైపు వెళ్లింది. ఈ ప్రాంతంలో అసద్‌కు చెందిన అలవైట్ వర్గానికి మంచి పట్టుంది. కానీ మార్గమధ్యంలో విమానం హటాత్తుగా >>6

## అయిదేళ్లలో పది లక్షల కోట్ల పెట్టుబడులు

### 7.50 లక్షల మందికి ఉపాధికల్పన లక్ష్యం

### 2047 నాటికి ప్రజల ఆదాయం 15 రెట్లు పెరిగేలా ప్రణాళికలు

### ఇంధన సామర్థ్యాన్ని పెంచే ఊర్జావీరులందరికీ అభినందనలు

### భవిష్యత్తులో ప్రతి 30 కి.మీ. ఒక ఇవి ఛార్జింగ్ స్టేషన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు రంగంలో వినూతన్న సంస్కరణలు తీసుకునివస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సరికొత్త నైపుణ్యాలు నేర్చుకుంటేనే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్తురంగంలో పనిచేసే వారికి మంచి నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. నూతన నిపుణతలు మన దగ్గర ఉన్నప్పుడే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. ఇంధన సామర్థ్యం, సుస్థిరతను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ పిఎస్‌యుల క్రింద ఒక జెవి అయిన ఎనర్జీ ఎఫిషియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో, వ్యక్తులకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఉర్జవీర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సమర్ధవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించడానికి, విక్రయించడానికి, ఆర్థికాభివృద్ధితో పాటు శక్తి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ ఇది దోహదపడుతుంది. ఉర్జవీర్‌లో భాగంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు ఎలక్ట్రికల్ ఉపకరణాల్లో ఇంధన సామర్థ్యంపై శిక్షణ ఇస్తారు కృష్ణా జిల్లా పోరంకిలో ఉర్జవీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇందనశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కలిసి సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, తొలుత విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాలను ప్రదర్శించి అధికారులు వివరించారు. ఇంధన సామర్థ్య పెంపు విధానాల ఫలితాలను వివరించారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మనిషినీ ఇంధన సామర్థ్య ఛాంపియన్‌గా తీర్చిదిద్దే కార్యాచరణను ప్రతిబింబించే కార్యక్రమాల ఏవీని ప్రదర్శించారు.

కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి.. ఆర్థిక చేయూతనందించి, పర్యావరణ సుస్థిరతకు దోహదం చేసే ఇంధన పొదుపు ఉపకరణాలు, నవ ఆవిష్కరణల సమాహారాన్ని అతిథుల ముందు ఆవిష్కరించారు. పర్యావరణానికి తూట్లు పొడుస్తున్న కర్బన ఉద్గారాలను భారీగా తగ్గించే భారత ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం ఊర్జావీర్ టూల్ కిట్‌లను ఆవిష్కరించారు. ఊర్జావీర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు విద్యుత్‌ను ఆదా చేసే ఇండక్షన్ కుక్ సెట్లను అందజేశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన 2.0 స్కీమ్‌పై కుదిరిన ఎంవోయూపత్రాలను ఇరు పక్షాల >>2



ఆదివారం జ్యోతి ప్రజ్వలనతో ఊర్జావీర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్



## పేర్లు మార్చి ప్రచార ప్రహసనం

### సిఎంపై మాజీ సిఎం జగన్ విమర్శల ట్వీట్లు

**విజయవాడ,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు తాము అధికారంలో అమలులోకి తెచ్చిన పథకాలకు కొత్త పేర్లుపెట్టి ప్రక్కదోవ రాజకీయాలు చేస్తున్నారని మాజీ ముఖ్య వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ఆయన చేసే ప్రచారాలు,ఆర్భాటాలు ప్రహసనంగా మాదిరిగా ఉన్నాయన్నారు. ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వం విద్యారంగంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయ సమావేశాలను తప్పు పట్టారు. సహజంగా ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా, వాటిని ప్రచార వేదికలుగా మార్చుకుని చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. వైయస్సార్సీ హయాంలో ఎంతో కష్టపడి తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లను, విద్యారంగాన్ని ఒకవైపు నాశనం చేస్తూ, అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగాచేసి, మళ్లీ ఇప్పుడు రొటీన్‌గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకోవడం, ఈ ప్రపంచంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఇలాంటివి మోసాలు చేయగలరు. టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు కొత్తేమీ కాదు. క్రమం తప్పకుండా గతంలోనుంచీ జరుగుతున్నవే. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్ మెయింటినెన్స్ ఫండ్, స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ నిర్వహణలో తల్లిదండ్రులదే ముఖ్య భూమిక. ఇప్పుడు ఈ సమావేశాలకు కొత్త టైటిల్స్ పెట్టి, ఓవైపు విద్యారంగాన్ని నాశనంచేస్తూ, మరోవైపు తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి చంద్ర బాబు, ఆయన నాయకులు ప్రయత్నిస్తున్నారు. మేం అమ్మ ఒడి కింద ప్రతి తల్లికీ ఏడాదికి రూ.15వేల చొప్పున, క్రమం తప్పకుండా 44.49 లక్షల మంది తల్లులకు రూ. 26,067 కోట్లు ఇచ్చాం. నీకు రూ.15వేలు, నీకు 15వేలు, నీకు రూ.15వేలు అంటూ చంద్రబాబు సహా కూటమి పార్టీల నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయ్యింది. ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదు కదా, >>2

## సరిహద్దుల భద్రత కోసం యాంటీడ్రోన్ వ్యవస్థ

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా


**జైపూర్, డిసెంబరు 8:** దేశసరిహద్దుల్లో మరీ ముఖ్యంగా పాకిస్థాన్ నియంత్రణ రేఖ వెంబడి ప్రాంతాల్లోడ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా బలగాలకు సవాళ్లు విసురుతున్నాయి. ఈక్రమంలో సరిహద్దుల్లోభద్రతను పటిష్టంచేసేందుకు త్వరలో సమగ్ర యాంటీడ్రోన్ విభాగానిన ఏర్పాటుచేయనున్నట్లుకేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా ప్రకటించారు. లేజర్‌తో కూడిన యాంటీడ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమిక ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని తెలిపారు. తద్వారా పంజాబ్‌లో భారత్‌పాక్ సరిహద్దుల్లోప్రత్యర్థి డ్రోన్ల గుర్తింపు కూల్చివేతల కేసులు మూడునుంచి 55 శాతానికి పెరిగాయని అన్నారు. భవిష్యత్తులో ఈ డ్రోన్ల ముప్పు మరింతపెరుగుతుందని, ఈసమస్య పరిష్కారంకోసం డిఆర్‌డిఓ రక్షణరంగ పరి శోధన సంస్థలు పనిచేస్తున్నాయని, త్వరలోనే సమగ్ర యాంటీడ్రోన్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తామని, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌ల సరిహద్దులను శత్రు దుర్భేధ్యం చేసేందుకు కొనసాగుతున్న సమగ్ర సమీకృత సరిహద్దు నిర్వహణ వ్యవస్థ పురోగతిలో ఉందని, ఉత్తరాది సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ఉద్దేశించిన వైబ్రంట్ విలేజ్‌ప్రోగ్రామ్‌ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు అమలుచేస్తున్నామన్నారు.

## సంతానోత్పత్తి రేటు మరింత పెరగాలి

### సిఎం చంద్రబాబు ఆందోళన

**విజయవాడ.డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు గణనీయం పెరగాల్సిన అవసరం ఉందని,ఆ దిశలో ప్రభుత్వం చర్యలు చేసుకుంటుందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. "ఎక్స్" వేదికగా ఆయన ప్రజలతో సంతానోత్పత్తిపై తన ఆలోచనలను వెల్లడించారు. అత్యల్పంగా ఉండటం, రోజు రోజుకీ వృద్ధుల సంఖ్య పెరుగుతూ, యువత సంఖ్య తగ్గిపోవడం, ఆధారపడి జీవించేవారు ఎక్కువగా ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా వృద్ధి రేటు దేశంలో 9 శాతం ఉంటే, రాష్ట్రంలో 3.5 శాతం మాత్రమే ఉందన్నారు. ప్రతి కుటుంబం ప్రొఫైల్‌కు తగ్గట్టుగా ప్రభుత్వ పథకాలు అందేలా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలనకు సంపన్నుల సాయం తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జనాభా పెంచేందుకు జపాన్, చైనా, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. 2021 లెక్కల ప్రకారం రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు అత్యల్ప స్థాయికి పడిపోవడం, జాతీయ సగటులో మూడోవంతు మాత్రమే నమోదవ్వడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. >>2





## ఎంపి పిఎ రాఘవ రెడ్డికి 41ఎ నోటీసులు

### నేడు విచారణకు రావాలని ఆదేశం

**పులివెందుల, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సోషియల్ మీడియాలో అసభ్యకర పోస్టింగ్‌ల కేసులో ఎంపి పిఎ బండి రాఘవ రెడ్డి ఇంటికి పోలీ సులు వెళ్లి ఈనెల తొమ్మిదవ తేదిన విచారణకు రావాలి అని ఆదివారం సాయంత్రం 41 ఏ నోటీసులు అందించారు. దీనితో >>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### -కోస్తాంధ్రలో భారీ వర్షాలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతం, హిందూ మహాసముద్రాన్ని ఆనుకొని ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కోస్తాంధ్ర, తమిళనాడు, పుదుచ్చేరి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తీరంవెంబడి 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని తెలిపింది. శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు తీరప్రాంతాల్లో అలలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఈనెల 14 లేదా 15వ తేదీల్లో అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడవచ్చని ఐరోపాకు చెందిన >>2

## అమరావతి టెండర్ల ఖరారు

### ఐఎఎస్ క్వార్టర్లు, మంత్రులు, జడ్జిల నివాసాల నిర్మాణం షురూ

### మిషన్ మోడ్‌లో రాజధాని పునర్నిర్మాణం

**విజయవాడ, డిసెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి మిషన్ మోడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 15వ తేదీ నుంచే రాజదానిలో నిర్మాణ పనులు చేపట్టాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికి ఈ ప్రాంతంలో భవన నిర్మాణాలకు బడా కన్‌స్ట్రక్షన్ సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనుల్ని తిరిగి ప్రారంభించేందుకు ఎక్కువ ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తోంది. పాత ఒప్పందాలను రద్దు చేసి కొత్తగా టెండర్లను పిలిచి మళ్లీ పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది.

గతంలో అమరావతి పనులు చేపట్టిన సంస్థలు నాగార్జున కనస్ట్రక్షన్స్, కెఎంవి ప్రాజెక్ట్స్, బీఎస్ఆర్ ఇన్‌ఫ్రాలకు కొత్తగా ఒప్పందాలు కేటాయించారు. అమరావతిప్రాంతంలో మధ్యతరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజల నివాసానికి అనుగుణంగా చేపట్టిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టు నాగార్జున కనస్ట్రక్షన్స్ కంపెనీ దక్కించుకుంది. అలాగే సీనియర్ ఐఎస్ అధికారుల బంగ్లాలను పూర్తిచేసే బాధ్యతను కేఎంవీ సంస్థకు, ఇతర అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల అపార్టమెంట్లను, గెజిటెడ్ అధికారుల నివాసాలను పూర్తిచేసే టెండర్ ఎన్‌సిసి దక్కించుకుంది. ఇక నాన్ గెజిటెడ్ అధికారుల ఆవాసాలను పూర్తి చేసే పనుల టెండర్ >>2

## ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు మృతి, నలుగురికి తీవ్రగాయాలు

### పల్నాడుజిల్లాలో ఘటన



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**కావలి రూరల్ (నెల్లూరు), డిసెంబరు 8, ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ తుళ్లూరు సురేష్, తుళ్లూరు వనిత, ఉప్పాల ఏబులు, తాతా తిరుపతి, ఉప్పాల శ్రీను, ఉప్పాల ప్రణయ్, ఉప్పాల ఆదిలక్ష్మి, >>2



ఎఐసిసి నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్‌గాంధీ రాజస్థాన్ పర్యటన సందర్భంగా జైపూర్ ఎయిర్‌పోర్టులో స్వాగతం చెబుతున్న పిసిసి చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రా

# అమరావతి టెండర్ల ఖరారు

>> ఎల్ అండ్ టీకి వచ్చింది. మరోవైపు జడ్జిలు, మంత్రుల బంగ్లాల ప్రాజెక్టు నిర్మాణాల టెండర్ బీఎస్ఆర్ ఇన్ ఫ్రాకు వచ్చింది. ఈ భవనాల నిర్మాణానికి అయ్యే వ్యయం 1872 కోట్లుగా సిఆర్‌డిఎ తేల్చింది. దశలవారీగా భవన నిర్మాణాల పనుల్ని ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబరు 15వ తేదీ నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిలభారత సర్వీసు అధికారులు, ఎన్జీఓ హౌసింగ్, మంత్రులు, జడ్జిల నివాస బంగ్లాల నిర్మాణ పనులు పునః ప్రారంభం కానున్నాయి. శాసన సభ్యులు, అఖిలభారత సర్వీసు అధికారుల క్వార్టర్లను పూర్తి చేసేందుకు 6 నెలలు గడువు విధించారు. అలాగే గెజిటెడ్ అధికారులు, న్యాయమూర్తులు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు పూర్తికి 9 నెలల సమయంలోగా పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అయ్యే వ్యయం 2019తో పోలిస్తే 80.3 శాతం మేర పెరిగినట్టు ప్రభుత్వం అంచనా వేస్తోంది. దాదాపుగా రూ.1132 కోట్ల రూపాయల మేర అదనపు వ్యయం అవుతుందని సిఆర్‌డిఎ స్పష్టం చేస్తోంది. అఖిలభారత సర్వీసు అధికారుల బంగళాల నిర్మాణం కోసం చదరపు అడుగుకు అయ్యే వ్యయం కూడా దాదాపు 86.5 శాతం మేర పెరిగింది. ఒక్కో చదరపు అడుగుకు గతంలో రూ.6307 రూపాయలుగా నిర్ధారిస్తే ప్రస్తుతం అది రూ.10,829 లకు పెరిగింది. అటు ఎన్జీఓ హౌసింగ్ ప్రాజెక్టు వ్యయంలోనూ 79 శాతం మేర పెరుగుదల ఉన్నట్టు సిఆర్‌డిఎ స్పష్టం చేస్తోంది. దీంతో ఆ ప్రాజెక్టులో చదరపు అడుగు వ్యయం రూ.3061 నుంచి రూ.4410 కి పెరిగింది. గెజిటెడ్ ఆఫీసర్లకు చెందిన నివాసాల ప్రాజెక్టులో చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ.3,255 నుంచి రూ.4,556కి పెరిగింది. ఇక్కడ నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతను మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ తీసుకున్నారు.అంతేకాకుండా ఎప్పటికప్పుడు నిర్మాణాల పురోగతిపై తనకు సమాచారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఇదే సందర్భంలో తన నివాసగృహాన్ని(సొంతిల్లు) నిర్మించుకునేందుకు సిఎం చంద్రబాబు ఇప్పటికే స్థలం కొనుగోలు చేసినట్లు సమాచారం.

# సిఆర్డీఎ భవనం డిజైన్లలో 4వ ఆప్షన్‌కు అత్యధిక ఓట్లు



సిఆర్‌డిఎ భవన నమునా

**విజయవాడ, డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలోని సిఆర్‌డిఎ భవనం ఎలా ఉండాలనే దానిపై నిర్వహించిన ఎపి ప్రభుత్వ ఆన్‌లైన్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది.ఈ అభిప్రాయ సేకరణకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఆన్‌లైన్ విధానంలో సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా వారం రోజుల గడువులో 9,756మంది పాల్గొన్నారు. ప్రతిపాదిత డిజైన్లలో ఆప్షన్ 4కు అత్యధికంగా 3,354 మంది ఓటు వేసి మద్దతు తెలిపారు. 3,279 ఓట్లతో ఆప్షన్ 10 రెండో స్థానంలో నిల్చింది. డిజైన్లను,ఫలితాలను అధికారులు సిఆర్డీఎ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# పది లక్షల కోట్ల పెట్టుబడులు

>> అధికారులు అందుకున్నారు. ఇంధనాన్ని ఆదాచేసే పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదాచేసే ఇండక్షన్ కుక్ సెట్‌లను ఇవ్వడం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో చాలా సులభంగా తక్కువ సమయంలో వంటచేసే అవకాశముంటుందన్నారు. దేశంలో మొదటిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏపీని నెం.1గా చేసే బాధ్యత ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. సమర్థవంతంగా విద్యుత్‌ను ఉపయోగించుకుంటే వాతావరణాన్ని కాలుష్యంబారిన పడకుండా చూడొచ్చు. 12 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని.. ఆన్‌లైన్లో శిక్షణ తీసుకున్నారని, కొందరు ఊర్జావీరులైతే కార్యకలాపాలు కూడా ప్రారంభించారని పేర్కొన్నారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వినూత్న కార్యక్రమాల ద్వారా ఇంటివద్దే ఉండి డబ్బులు సంపాదించేమార్గం చూపిస్తానని చెప్పానని.. అంగన్వాడీలకు అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లు సురక్షితమైనవని.. తేలిగ్గా శుభ్రంచేసుకోవచ్చని తెలిపారు. 26జిల్లాలో 55 వేల 607 అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు ఇస్తున్నామని, రెండు నెలల్లో అన్ని అంగన్వాడీలకు వీటిని అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వీటివల్ల 20 శాతం నుంచి 30 శాతం వరకు విద్యుత్ ఆదా అవుతుందన్నారు. సూర్యఘర్ కార్యక్రమం ద్వారా ఇంటిపైనే సోలార్ ప్యానెల్ ఇన్‌స్టాల్ చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇలాంటి వాటివల్ల విద్యుత్ ఛార్జీల భారం తప్పుతుందన్నారు. రాయితీతో సోలార్ పంపుసెట్టు వల్ల కూడా ఇదేవిధమైన ప్రయోజనం ఉంటుందన్నారు. అదనపు కరెంట్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకిస్తే డబ్బులు కూడా వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ ఇళ్లవద్ద, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తిచేసే పరిస్థితి రావాలని.. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలు గ్రిడ్‌ను మేనేజ్ చేసే పరిస్థితి ఉండాలన్నారు. పాత గవర్నమెంటు చేసిన పనులను చక్కదిద్దేందుకు రెవెన్యూ సదస్సులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒకరోజులోనే 12వేల పిటిషన్లు వచ్చాయన్నారు. గడచిన అయిదేళ్లలో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతిందన్నారు. ఎక్కడెక్కడో అప్పులు చేశారు. అధిక ధరకు కరెంటును కొని విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేశారు. లక్షా 29 వేల 503 కోట్ల రూపాయలు డిపార్టుమెంటుకు నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు పెంచకుండా ఈ విభాగం సమర్థతను పెంచి న్యాయంచేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.పీఎం సూర్యఘర్‌తో ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం.. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి పీఎం కుసుమ్ పథకంద్వారాకూడా ముందుకెళ్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని.. ఎల్‌ఈడీ బల్బుల నిర్వహణకు ఇటీవల రూ.150కోట్లు మంజూరు చేశామని వివరించారు. లక్ష మంది ఉర్జావీర్‌లు కావాలని భావించాం. 15 రోజుల కితం పిలుపునిస్తే, వారంలో 12వేల మంది ఉర్జావీర్‌లుగా నమోదు చేసుకున్నారు. కొందరు ఆపరేషన్ కుడా ప్రారంభించారు.ఒక్కో ఉర్జా వీర్‌కు రూ.2,500ల నుంచి రూ.15వేల వరకు అదనంగా ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని.. ఇటీవలే గ్రీన్ ఎనర్జీ పాలసీని రిలీజ్ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 78.5 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు, 35గిగావాట్ల పవన్ విద్యుత్ దిశగా వెళుతున్నామని వివరించారు. ఎక్కడికక్కడ ఛార్జింగ్ స్టేషన్లు పెట్టాలని.. కనీసం 5 వేలు ఏర్పాటు చేయాలని.. అవసరమైతే ప్రతి 30 కి.మీ. ఒక ఛార్జింగ్ స్టేషన్ పెట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలనేది లక్ష్యంగా ఉందని.. అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలనేది లక్ష్యం. ఎనర్జీ యూనివర్సిటీ పెడతామని పేర్కొన్నారు. రాబోయే అయిదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని.. 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. ఇప్పటికే ఎన్‌టీపీసీ, జెన్‌కో రెండూ కలిసి దాదాపు రెండులక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. దీనివల్ల లక్షా 22 వేల 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. గ్రీన్ కో, రిలయెన్స్ వంటి కంపెనీలు ముందుకొచ్చాయన్నారు.

2047 నాటికి ఆదాయం 15రెట్లు పెరిగేలా కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని.. ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర ఇందన శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ ఊర్జావీర్ కార్యక్రమం పర్యావరణ సుస్థిరత,సామాజిక ఆర్థిక పురోభివృద్ధి రెండింటికి ఉద్దేశించిన విశిష్ట కార్యక్రమంఅన్నారు.పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్,వాతావరణంలో మార్పులు,గ్లోబల్ వార్మింగ్ ద్వారా సవాళ్ళను పరిష్కరించడంలో ఇంధన పరిరక్షణ ప్రాముఖ్యతను పెంపొందించడంలో ఊర్జావీర్ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. దేశంలో ఇంధన సామర్ధ్యం,సుస్థిరతను పెంపొందించే లక్ష్యంలో భాగంగా,ఆర్థికాభివృద్ధితో పాటు,ఇంధన పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఎనర్జీ సమర్ధవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఊర్జావీర్ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్(ఇఇఎస్‌ఎల్) సహకారంతో ప్రారంభించామన్నారు.ఆరురకాల ఇంధన సమర్ధవంతమైన ఉప కరణాలను ప్రోత్సహించడానికి శిక్షణ పొంది నమోదు చేసుకున్న ఉర్జా వీర్లను పెద్దసంఖ్యలో తయారు చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఊర్జావీర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎలక్ట్రీషియన్‌లకు శిక్షణ ఇచ్చి ఉర్జా వీర్లుగా మార్చనున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రులు కొలుసు పార్థసారథి, పి.నారాయణ, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ చీఫ్ విప్ పి.అనూరాధ, విప్ యార్లగడ్డ వెంకటరావు, ఆర్‌టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, శాసనసభ్యులు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదేవిధంగా ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తదితరులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు మహాయుతి నేతలతో కలిసి వస్తున్న సిఎం ఫడ్నవిస్

# పేర్లు మార్చి ప్రచార ప్రహసనం

>> గతంలో ఉన్న అమ్మ ఒడి పథకాన్నీ ఆపేశారు. బడ్జెట్లో రూ.12,450 కోట్లు పెట్టాల్సి ఉండగా పెట్టలేదు. మరి ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు? ఆ హామీని అమలు చేయకపోవడంతో తల్లిదండ్రులమీద పిల్లల ఖర్చులు, వారి భారం పడుతోంది కదా? నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎంగా పవన్‌కళ్యాణ్, విద్యా శాఖమంత్రి లోకేష్ అసలు దీని గురించి ఎందుకు మాట్లాడలేదు? ఇది దగాచేయడం కాదా? అధికారంలోకి రాగానే స్కూళ్ల బాగుకోసం వైయస్సార్సీ చేసిన మంచి పనులన్నింటినీ కూడా నిలిపేశారు. డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల పంపిణీని ఎందుకు రద్దుచేశారు? గతంలో రోజుకో మెనూతో, ఘనంగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం గోరుముద్ద కార్యక్రమం అత్యంత దారుణంగా తయారయ్యిందంటూ ఈ మీటింగ్స్‌లో పేరెంట్స్ గగ్గోలు పెట్టడం మీ చెవులకూ వినిపించిందా? డొక్కా సీతమ్మ అనే మహా తల్లి పేరుపెట్టి చివరకు స్కూళ్లలో, హాస్టళ్లలో విద్యార్థుల డొక్కమాడుస్తున్నారు. పిల్లలు వెళ్లే గవర్నమెంటు స్కూళ్లలో టాయిలెట్ల నిర్వహణకోసం ఇచ్చే టాయిలెట్ మెయింటినెన్స్ ఫండ్, స్కూళ్ల నిర్వహణకోసం ఇచ్చే స్కూల్ మెయింటినెన్స్ ఫండ్ ఈరోజు ఏమైంది? అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఇలా ప్రభుత్వ విద్యారంగాన్ని దిగజార్చి, కావాలనే సమస్యలు సృష్టించి ఉద్దేశ పూర్వకంగా ప్రైవేటు బడులకు వెళ్లేలా చేసి, తల్లిదండ్రులు చదువు కొనుక్కునేలా వారిపై ఆర్థికభారం మోపి, ఇప్పుడు అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రులకు ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా? విద్యాదీవెన, వసతి దీవెనల కింద గతంలో విద్యార్థులకు ఇచ్చే తోడ్పాటు ఇప్పుడు లభిస్తోందా? ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇచ్చే వసతి దీవెన, విద్యాదీవెన ఈ రెండింటికీ కలిపి ఏకంగా రూ.3,900 కోట్లు బకాయిలుగా పెట్టి, ఈరోజు పిల్లలను ఉద్ధరిస్తున్నట్టుగా మీరు చేస్తున్న డ్రామా మరో డీవియేషన్ రాజకీయం కాదా? అన్నారు.

# సంతానోత్పత్తి రేటు మరింత పెరగాలి

>> 2011లో రాష్ట్రంలో 7.10 శాతంగా ఉన్న జనాభా వృద్ధి రేటు దశాబ్దకాలంలో 3.5 శాతానికి పడిపోయిందని సిఎం తెలిపారు. ఆధారపడి జీవిస్తున్నవారు దేశంలో 48 శాతం ఉండగా, రాష్ట్రంలో ఇంకాస్త ఎక్కువగా 49.10 శాతం ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు తదితర అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 014 ఏళ్ల చిన్నారులు 20.51 శాతం ఉంటే, 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్కులు 67.10 శాతం, 60 ఏళ్ల వయసు పైబడిన వారు 12.40 శాతం ఉన్నారు. వృద్ధుల సంఖ్య 2016తో పోలిస్తే 2021 నాటికి పెరుగుతూ వచ్చింది. ఒక్కో కుటుంబంలోని సగటు సభ్యుల సంఖ్య జాతీయ స్థాయిలో 4.1 ఉండగా, రాష్ట్రంలో 3.2 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోగా, జీవనకాలం పెరిగిందని తాజా గణాంకాల ద్వారా తెలుస్తోందని సిఎం అన్నారు. 2020 సంవత్సరానికి సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు 2.0 ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 1.5 మాత్రమే ఉందన్నారు. జీవితకాలం సగటు కూడా జాతీయ సగటు కన్నా రాష్ట్రంలో ఎక్కువగా ఉందని చెప్పారు. జాతీయ స్థాయిలో సగటు ఆయుర్దాయం 69 ఏళ్లు ఉంటే, రాష్ట్రంలో ఇది 70 ఏళ్లకు చేరిందన్నారు. రాష్ట్రంలో శిశుమరణాల రేటు కూడా తగ్గిందని, ప్రతి వెయ్యి మంది శిశువుల్లో మరణాల రేటు దేశంలో 28 ఉంటే, రాష్ట్రంలో 24గా నమోదైందని అధికారిక సమాచారం అన్నారు.జనభా వృద్ధి రేటు పెంపు సిఎం చంద్రబాబు కీలకంగా వ్యాఖ్యానిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కన్నా పిల్లలు అధికంగా ఉంటే అనర్హత వేటు నిబంధనను ప్రభుత్వం రద్దు చేయడం ఈ సందర్భంగా గమనార్హం.మానవ వనరులు సమృద్ధిగా ఉండాలని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 08/12/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 533592
2nd Prize Rs.7000/- 44180
3rd Prize Rs.3500/-
11245 29576 29958 37265 50225
57706 64916 70802 82992 85809
4th Prize Rs.200/-
0768 0845 2383 2861 4323
4337 4621 7699 7777 8400
5th Prize Rs.100/-
0424 1105 4605 4965 5331
7424 7938 8093 8215 9664
6th Prize Rs.50/-
0281 1619 2866 4709 6143 8125
0300 1711 2975 4874 6227 8323
0330 2044 3050 4906 6246 8532
0390 2115 3181 4910 6262 8563
0398 2251 3264 5074 6451 8643
0704 2355 3275 5208 6473 8936
0708 2382 3282 5275 6627 8941
0792 2408 3440 5354 6647 8984
0823 2417 3539 5397 6780 9103
0982 2499 3631 5439 6816 9212
1072 2545 3645 5728 7060 9297
1286 2635 3845 5768 7334 9427
1316 2645 4051 5899 7430 9465
1416 2681 4130 5913 7560 9613
1421 2728 4236 6031 7917 9885
1522 2792 4342 6105 7922
1572 2805 4691 6132 8031

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 695231
2nd Prize Rs.7000/- 87471
3rd Prize Rs.3500/-
06477 09588 22011 24143 32568
33716 40078 63413 69309 77972
4th Prize Rs.200/-
0189 1924 2160 2590 4222
4578 6730 7376 8004 8971
5th Prize Rs.100/-
1178 4057 4956 5055 5558
5852 6754 8451 9368 9680
6th Prize Rs.50/-
0109 1965 3370 5442 6831 8663
0207 2098 3421 5450 6833 8664
0256 2228 3543 5693 6862 8717
0416 2329 3676 5846 7089 8750
0491 2343 3739 5940 7332 9102
0779 2344 3936 6074 7339 9115
0799 2506 4042 6113 7404 9153
0837 2516 4274 6270 7424 9297
0843 2577 4339 6324 7708 9388
0907 2618 4611 6362 7735 9476
0926 2640 4663 6388 7752 9618
1012 3001 4893 6447 7820 9652
1336 3123 4952 6605 8073 9837
1344 3163 5104 6652 8075 9848
1580 3220 5122 6665 8103 9859
1790 3277 5152 6681 8283
1872 3312 5337 6744 8471

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 736632
2nd Prize Rs.7000/- 93966
3rd Prize Rs.3500/-
01934 06548 15898 16281 26643
37193 38301 50887 51139 88181
4th Prize Rs.200/-
0530 0856 1775 3153 5725
5808 5940 6421 9629 9748
5th Prize Rs.100/-
0891 3030 3431 4636 4708
5120 6125 7221 8710 9456
6th Prize Rs.50/-
0105 1591 3528 5462 7683 8829
0213 1616 3544 5464 7825 8870
0216 1680 3706 5731 7845 8979
0270 1741 3981 5754 7988 9027
0355 1915 4010 5995 8020 9034
0442 1945 4200 6192 8073 9218
0619 1991 4370 6462 8225 9222
0642 2107 4390 6734 8244 9304
0692 2119 4610 6765 8415 9386
0977 2196 4802 6826 8475 9395
1017 2329 4813 6935 8581 9439
1064 2468 4914 6988 8595 9510
1281 2568 4968 7025 8643 9634
1342 2573 5184 7079 8682 9783
1478 2753 5292 7137 8743 9973
1515 3073 5314 7616 8754
1536 3300 5427 7655 8758

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 901421
2nd Prize Rs.7000/- 09105
3rd Prize Rs.3500/-
01489 10983 22847 31257 41434
41920 50723 67266 86961 92604
4th Prize Rs.200/-
0701 0877 1043 1905 2323
5045 5143 6655 8618 9583
5th Prize Rs.100/-
0548 2502 2667 3954 4782
5403 6155 6422 7711 7716
6th Prize Rs.50/-
0180 1903 3592 4995 6678 8989
0358 1936 3718 5190 6810 9009
0424 2015 3919 5214 6892 9052
0477 2059 3974 5333 7149 9174
0529 2220 3980 5571 7171 9225
0833 2249 4101 5861 7268 9358
0834 2274 4162 6077 7652 9379
0945 2296 4183 6117 8035 9390
1114 2340 4559 6351 8084 9412
1148 2429 4591 6353 8102 9417
1403 2464 4750 6394 8121 9424
1426 2702 4820 6495 8368 9536
1429 2712 4859 6560 8379 9628
1568 2772 4870 6564 8431 9810
1769 2979 4940 6583 8557 9932
1880 3039 4973 6592 8573
1890 3232 4994 6670 8610

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 368751
2nd Prize Rs.7000/- 49813
3rd Prize Rs.3500/-
10880 16565 34389 47686 53343
59873 77055 77293 81288 90810
4th Prize Rs.200/-
0443 3292 4321 4845 5481
5929 6737 6794 7608 9215
5th Prize Rs.100/-
1039 1591 1746 2844 5214
5567 6572 7830 9100 9284
6th Prize Rs.50/-
0069 1532 2886 5051 6509 7882
0352 1614 2902 5059 6676 8243
0357 1701 2934 5098 6898 8253
0367 1709 2951 5142 7008 8305
0568 1738 3082 5209 7028 8346
0651 1741 3340 5285 7092 8356
0652 1762 3407 5371 7103 8383
0694 1782 3653 5604 7145 8439
0730 1800 3879 5618 7221 8567
0825 1944 3979 5676 7238 8572
1082 2101 4254 5685 7333 8909
1135 2276 4335 6111 7511 9066
1172 2539 4550 6112 7585 9260
1212 2597 4731 6327 7671 9424
1225 2643 4740 6414 7722 9712
1370 2685 4870 6435 7795
1404 2702 4916 6468 7859

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 925675
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
05601 38364 44074 45316 55643
56579 62721 70003 81002 87279
4th Prize Rs.200/-
0215 0339 0369 0678 0887
1017 2364 4574 6888 9525
5th Prize Rs.100/-
1822 2574 2726 3109 4718
5546 6014 6898 7418 8196
6th Prize Rs.50/-
0077 1698 2520 4773 6574 8077
0109 1702 2599 4895 6583 8147
0147 1757 2643 4902 6862 8167
0184 1767 2848 4935 6931 8199
0304 1851 3018 4983 6944 8604
0468 1949 3095 5021 6966 8675
0536 1962 3334 5323 6996 8718
0559 1979 3418 5533 7013 8980
0768 2145 3553 5672 7177 9180
0828 2149 3694 5716 7275 9304
0998 2213 3714 5845 7663 9386
1009 2355 4087 5896 7666 9730
1035 2386 4106 5930 7790 9774
1081 2392 4205 5977 7829 9779
1214 2462 4321 6139 7944 9898
1231 2474 4418 6361 7961
1265 2493 4547 6431 8059

THE GOVERNMENT OF BODOLAND

Results of 08/12/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 842409
2nd Prize Rs.7000/- 97020
3rd Prize Rs.3500/-
13301 13998 18903 26602 36923
72310 74027 75433 81702 88807
4th Prize Rs.200/-
0700 0806 3713 4321 5123
5815 6691 6901 8143 8752
5th Prize Rs.100/-
0946 4316 4515 4855 5921
6807 7812 8111 8135 8396
6th Prize Rs.50/-
0110 2543 3792 5465 7373 8756
0263 2682 4330 5503 7456 8839
0453 2745 4556 5677 7465 8863
0471 2754 4627 6111 7620 8895
0619 2759 4769 6224 7737 9051
0640 2796 4787 6244 7748 9071
0892 2811 4819 6382 7759 9136
1136 3013 4870 6466 7816 9221
1618 3230 4897 6535 7829 9360
2103 3382 5021 6717 7856 9614
2104 3388 5025 6776 8077 9630
2253 3497 5081 6788 8201 9694
2289 3647 5122 6827 8425 9738
2291 3686 5240 6853 8490 9914
2440 3695 5317 6914 8496 9929
2463 3716 5318 7132 8536
2482 3763 5425 7256 8699

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 744411
2nd Prize Rs.7000/- 23228
3rd Prize Rs.3500/-
11011 19364 21992 27516 47947
66653 74649 79100 89564 94703
4th Prize Rs.200/-
0003 0231 1911 2040 3121
3574 4271 5240 6786 9173
5th Prize Rs.100/-
0002 0150 1094 1778 3341
4305 6268 8140 8407 8678
6th Prize Rs.50/-
0111 2091 4180 5543 7328 9116
0212 2314 4244 5598 7362 9120
0262 2531 4428 5636 7450 9133
0406 2620 4435 5644 7609 9163
0655 2650 4592 5797 7614 9213
0671 2772 4692 5812 7667 9396
0693 2831 4747 6032 7818 9440
0697 2920 4905 6159 7963 9539
0734 2993 4959 6339 8314 9566
0848 3266 4983 6691 8359 9655
0878 3328 5015 6708 8477 9706
0935 3433 5060 6738 8629 9790
1057 3443 5069 6798 8679 9792
1361 3452 5173 7108 8685 9865
1797 3497 5175 7145 8810 9929
1990 3658 5347 7275 8907
1995 3747 5486 7296 9096

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 153333
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
18518 29362 31217 42250 53523
64276 75757 86970 97224 97592
4th Prize Rs.200/-
2331 2819 3024 3026 5639
6959 8151 8722 8912 9341
5th Prize Rs.100/-
0449 0478 3375 3605 4149
4759 7103 7959 8933 9537
6th Prize Rs.50/-
0059 1586 4007 5233 6600 8313
0130 1796 4119 5345 6606 8395
0153 1912 4336 5392 6658 8396
0260 1951 4351 5591 6828 8484
0329 2168 4491 5609 6943 8666
0350 2177 4517 5740 7061 8797
0385 2560 4541 5742 7073 8939
0428 3031 4608 5809 7105 8968
0483 3036 4671 5872 7190 9128
0507 3075 4708 6043 7502 9132
0803 3158 4833 6191 7588 9419
1059 3217 4846 6247 7595 9541
1103 3222 4859 6281 7609 9789
1240 3304 5024 6285 7787 9906
1450 3364 5171 6451 7968 9976
1481 3384 5194 6507 8134
1580 3782 5199 6551 8202

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 672739
2nd Prize Rs.7000/- 73160
3rd Prize Rs.3500/-
00461 17951 28716 44925 53614
64274 79428 83566 93091 98985
4th Prize Rs.200/-
0531 1944 3210 3880 4046
4490 4979 6235 9431 9506
5th Prize Rs.100/-
0264 0949 1780 1913 2681
4415 4904 5096 8656 9043
6th Prize Rs.50/-
0057 1239 3353 5870 7645 9042
0138 1692 3365 5896 7886 9182
0199 1744 3426 5952 7943 9271
0200 1827 3509 5978 7982 9283
0204 1857 3829 6490 8036 9286
0214 1915 3911 6666 8070 9349
0282 1963 3932 6707 8157 9449
0434 2161 3998 6863 8324 9550
0480 2431 4278 6940 8355 9573
0592 2434 4350 6942 8454 9592
0781 2496 4744 7287 8518 9598
0833 2610 4861 7397 8577 9672
0907 2625 4867 7398 8590 9914
0908 2871 5230 7401 8600 9967
1003 2961 5262 7449 8728 9997
1122 3074 5347 7451 8904
1123 3286 5736 7642 9031

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 435167
2nd Prize Rs.7000/- 65741
3rd Prize Rs.3500/-
05278 07167 18112 26475 35743
44248 65372 70890 73469 73852
4th Prize Rs.200/-
0868 1638 3954 4032 4391
5024 6543 7366 8629 8925
5th Prize Rs.100/-
0230 0265 0609 0904 6609
7187 7941 8589 8779 9055
6th Prize Rs.50/-
0010 1366 3659 6274 7285 8826
0219 1478 3788 6315 7429 8929
0236 1699 3846 6391 7561 8954
0426 1887 4283 6561 7577 9008
0436 2064 4537 6577 7653 9054
0592 2193 4594 6589 7924 9084
0658 2347 4727 6802 8023 9148
0684 2472 4972 6821 8080 9231
0690 2517 5003 6924 8268 9304
0698 2649 5023 6983 8272 9320
0722 2687 5120 7021 8307 9624
0846 2698 5226 7070 8321 9732
0854 2780 5446 7081 8438 9773
0884 2840 5740 7124 8448 9812
1100 2874 5796 7152 8458 9930
1254 3330 6031 7176 8504
1342 3427 6197 7252 8641

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 574858
2nd Prize Rs.7000/- 41744
3rd Prize Rs.3500/-
17559 28504 39867 41513 52488
63570 74445 85105 85803 96606
4th Prize Rs.200/-
0357 0497 0647 2392 2784
5127 6323 7855 8468 9743
5th Prize Rs.100/-
1328 1712 2837 2979 3525
3643 5045 7725 8334 8784
6th Prize Rs.50/-
0003 1193 2856 5173 6631 8479
0019 1228 3125 5215 6637 8485
0348 1278 3219 5349 6779 8490
0429 1423 3274 5484 6863 8540
0437 1706 3374 5496 6886 8556
0512 1859 3511 5534 6903 8760
0544 1860 3516 5644 7031 8778
0554 1940 3580 5928 7174 8915
0585 2046 3589 5948 7206 8961
0608 2194 3594 5968 7578 9010
0768 2290 3621 6097 7590 9024
0924 2373 3827 6110 7763 9704
1014 2388 4013 6182 7885 9825
1051 2598 4255 6207 8054 9856
1111 2617 4457 6293 8190 9961
1124 2665 4593 6451 8227
1174 2828 4984 6461 8369

# బంగాళాఖాతంలో అల్పపీడనం

>> వాతా వరణ మోడల్ సూచిస్తోంది. ఇది 16, 17వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వైపు పయనిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఏపీలో కొద్దిరోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కొనసాగుతూ 11వ తేదీ నాటికి శ్రీలంక-తమిళనాడు తీరంలోని నైరుతి బంగాళాఖాతం సమీపానికి చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణాజిల్లాల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే దీని ప్రభావంతో డిసెంబరు 11, 12 తేదీల్లో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. డిసెంబర్ 12వ తేదీన ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా పరిణామం చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆదివారం అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో అల్పపీడనం ప్రభావంతో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# రాఘవ రెడ్డికి 41ఎ నోటీసులు

>> నేడు రాఘవ రెడ్డి డిఎస్పీ మురళి నాయక్ వద్ద విచారణకు హాజరు కానున్నారు.

**ఉదయం నుంచి కొనసాగిన హైడ్రామా..**

ఉదయం నుంచి రాఘవ రెడ్డి వర్సెస్ పోలీస్‌లు అన్న రీతిలో హైడ్రామా కొనసాగింది.బండి రాఘవ రెడ్డి ఇంటిలో వున్నారు అన్న సమాచారంతో ఆదివారం ఉదయం పోలీస్‌లు విచారణకు హాజరు కావాలి అని కోరగా నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతాను అని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి పోలీస్‌లతో అన్నారు. ఆదివారం ఎంపి పిఎ రాఘవ రెడ్డి ఇంటికి వచ్చాడు అని సమాచారం రావడంతో పులివెందుల అర్బన్ ఎస్ఐ విష్ణు నారాయణ ఐడి పార్టీ పోలీస్‌లతో కలిసి పట్టణంలోని రాఘవ రెడ్డి ఇంటికి వెళ్లి విచారణకు హాజరు కావాలని కోరగా 41ఏ నోటీసులు ఇస్తేనే విచారణకు హాజరు అవుతానని లేకుంటే రాను అని అన్నారు.వైఎస్ఆర్ విభాగపు న్యాయవాది ఓబుల రెడ్డితో కలిసి రాఘవ రెడ్డి పోలీస్‌లతో మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఈ నెల 13 వ తేది వరకు పోలీస్ శాఖ అరెస్ట్ చేయకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది అని కావున విచారణకు హాజరు కావాలి అంటే నోటీసులు ఇస్తేనే హాజరు అవుతాను అని తెలిపారు. దీనితో పోలీస్‌లు చేసేదేమీ ఏమి లేక వెనుదిరిగి వెళ్లిపోయారు. విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపారు.

**అజ్ఞాతం వీడిన రాఘవరెడ్డి..**

సామాజిక మాధ్యమాలలో అసభ్యకర పోస్టులకు సంబంధించి నవంబరు 8వ తేదిన పులివెందుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవ్వగా కేసులో ముద్దాయి అయిన వర్రా రవీంద్ర రెడ్డినీ అరెస్ట్ చేయగా పోలీస్ విచారణలో వర్రా ఇచ్చిన వాంగ్మూలంలో ఎంపీ డైరెక్షన్‌లో పిఎ రాఘవరెడ్డి సూచనలతోనే పోస్ట్ పెట్టేవాడిని అని చెప్పడంతో రాఘవ రెడ్డి పేరును కేసులో నమోదు చేయడం జరిగింది. పోలీసులు రాఘవరెడ్డిని అరెస్టు చేస్తారని ముందుగా సమాచారం అందటంతో గత నెల పదవ తేదీ నుంచి రాఘవ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లారు. పోలీస్ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి జల్లెడ పట్టి వెతికినా పోలీస్‌లు అదుపులోకి తీసుకోలేక పోయారు. అయితే రాఘవ రెడ్డి ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కడప కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించడంతో హై కోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు ఈనెల 13వ తేదీ వరకు పోలీసులు రాఘవరెడ్డిపై ఏటువంటి చర్యలు తీసుకోకూడదు అని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అజ్ఞాతంలో వున్న రాఘవ రెడ్డి మొదటిసారి ఆదివారం పులివెందులలోని తన ఇంటికి వచ్చారు. దీంతో ఆదివారం రాఘవరెడ్డి పులివెందులలోని తన నివాసానికి రావడం జరిగింది.ఇంటికి వచ్చిన రాఘవ రెడ్డిని కలిసేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి కలిశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

>> తాతా కౌసల్యలు కొత్తకారుకు పూజలు చేయించుకోవడం కోసం, వీరిలో కొందరు ఆంజనేయస్వామి మాలధారణ విరమణ చేయుటకు మొత్తం 8మంది కొత్తకారులో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామివద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన సిరిపురంకు వస్తున్న క్రమంలో ఆదివారం తెల్లవారుజామున పల్నాడుజిల్లా పిడుగురాళ్ల బ్రాహ్మణపల్లి సమీపాన ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. కారు అతివేగంగా వెళ్లి చెట్టుకు ఢీ కొనడంతో తుళ్లూరు సురేష్(35), తుళ్లూరు వనిత(32), ఉప్పాల ఏబులు(60), తాతా తిరుపతి(55) ఈ నలుగురు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. మిగిలిన నలుగురికి తీవ్రగాయాలవడంవలన మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు తరలించడం జరిగింది. వీరి స్వగ్రామమైన సిరిపురం గ్రామంలో తీవ్రవిషాదఛాయలు నెలకొన్నాయి. వీరంతా ఒకే గ్రామానికి చెందినవారైనందున ఆ గ్రామంలో వారి కుటుంబసభ్యులు ఈ విధంగా జరగడం చాలా బాధాకరమని ఆవేదన చెందుతున్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 09-12-2024, సోమవారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**మార్గశిరమాసం, దక్షిణాయనం,**
**హేమంత ఋతువు, శుక్లపక్షం,**
అష్టమి ఉ.8.03, నవమి ఉ.6.01
పూర్వాభాద్ర మ.2.55
వర్జ్యం : రా.11.57-1.27
దు.మ.12.30-1.14, 2) మ.2.43-3.27
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసి ముందుకు సాగుతారు. విందు, వినోదాలు.

**వృషభం :** అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు. అలాగని చేతులు కట్టుకుని ఊరికని కూర్చోండరు.

**మిథునం:** ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలంగా ఉంటుంది. ఆహ్వానాలు ఆనందం కలుగజేస్తాయి.

**కర్కాటకం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలు చోటు చేసుకుంటారు. ఆకస్మికంగా ధనలాభం.

**సింహం:** ఆహ్వానాలు ఇరకాటంలో వేసే విధంగా ఉంటాయి. సహోద్యోగులతో మెలకువగా మెలగండి.

**కన్య :** స్వయంకృషి ప్రయోజనాల పరిరక్షణకు ఉపక్రమిస్తారు. బంధువులను కలుస్తారు.

**తుల :** మానవతా విలువలు, దేశభక్తి, దేశరాజకీయాల వంటివాటిపైన చర్చలను, సంభాషణలను సాగిస్తారు.

**వృశ్చికం:** ఆత్మీయులలో ఏర్పడిన అంతర్గత విభేదాలు తలనొప్పిగా పరిణమిస్తాయి. వస్తులాభం.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు.

**మకరం:** గృహం, స్థలాలు, వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




# 11,12 తేదీల్లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

## తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానంలోనూ, సామాజిక కార్యక్ర మాల్లోనూ, విద్యార్థులకు జీవిత మార్గాలను ఉపదేశించటంలో తిరుపతి ఐఐటి చొరవ చూపుతుంది. ఈ నేపధ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఈనెల 11,12 తేదుల్లో నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ప్రతిష్టాత్మక గ్రాండ్ పినాలేకు సిద్ధమౌతున్నట్లు డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారా యణ వివరించారు. ఈ ప్రతిష్టాత్మక పినాలేకు తిరుపతి ఐఐటికి కూడ అవకాశం వచ్చిందని ఇది గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ఆవిష్కరణలు,సాంకేతిక పురోగతికి నాయకత్వం వహించటానికి విద్యామంత్రిత్వ శాఖ గుర్తించిన 51నోడల్ కేంద్రాలలో తిరుపతి ఐఐటికూడా ఒకటిగా గుర్తింపబడినట్లు వివరించారు. తిరుపతికి అవకాశం లభించటం గమనిస్తే ఇదో మైలు రాయి అని ఆయన అభివర్ణించారు. హ్యాకథాన్ 2024 ఎలైట్ టీంల కలయికకు సాక్షమివ్వనున్నదని సత్యనారాయణ అభిప్రాయ పడ్డారు. వీటిలో ప్రతి ఒక్కటి దేశ వ్యాప్తంగా ఉన్న ఆరుగురు ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులను కల్గి ఉంటుందన్నారు. వీరు అయుష్ మంత్రిత్వ శాఖ గుర్తించిన నాలుగు క్లిష్టమైన సమ్యల ప్రకటనలకు పరిష్కారం రూపొందించటానికి కఠిన మైన పోటీ ఉంటుందన్నారు.

**కీలక సమావేశంలో తిరుపతి ఐఐటి:** భారత దేశంలోని ప్రముఖ కళాశాలలతో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనేందుకు తిరుపతి ఐఐటికి అవకాశం రావటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమస్య ప్రకటనలు సంప్ర దాయ వైద్యం,సంపూర్ణఆరోగ్యం యొక్క డొమైన్‌లోని ఒత్తిడి అవసరాలను ప్రతిబింబిస్తాయని వివరించారు. ఈ రంగాలలో ఆవిష్కరణలను పెంపొందించడంలో ప్రభుత్వం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే టీంలు వారి ఆసాధారణమైన సమస్య-పరిష్కారం నైపుణ్యాలను విన్నూత్న ఆలోచనల కోసం నిశితంగా ఎంపిక చేయబడ్డాయన్నారు. దేశంలోని కొన్ని ప్రకాశంతమైన మనస్సుల ప్రదర్శనకు వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయటం హర్షణీయం అన్నారు. ప్రతి సమస్య ప్రకటనపై విజేతలకు భారత ప్రభుత్వం నగదు బహుమతులను అందించి సత్కరిస్తుందన్నారు. యువతలో పరిశోధన మరియు అభివృద్ధి,సంస్కృతిని ప్రోత్స హించటంలో ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. ఈ గ్రాండ్‌పినాలె భారత దేశ విద్యార్థుల చాతుర్యాన్ని ప్రదర్శించటానికి వేదికగా మాత్రమే కాకుండా దేశ పురోగతిపై అర్థవంతమై ప్రభావాన్ని చూపటానికి సిద్దంగా ఉందన్నారు.

కొత్తతరం ఇంజనీర్లు, వ్యవస్థాపకులు పెంపొందించటంలో తిరుపతి ఐఐటి ముందంజలో ఉందని డైరెక్టర్ సత్యనా రాయణ అభిప్రాయపడ్డారు.స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ఆవిష్కరణల శక్తి ద్వారా స్వాలంబన భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుందని డైరెక్టర్ సత్యనారాయణ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.



శివయ్యను దర్శించుకునేందుకు వేచి ఉన్న భక్తులు

# తుఫాన్ హెచ్చరికలను లెక్క చేయని శివభక్తులు

## రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఓ వైపు వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలను జారి చేస్తున్నా శివభక్తులు లెక్క చేయక తండోపతండాలుగా కదలి వస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 30వేల మంది భక్తులు హాజరయ్యారు. నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా 120 అభిషేకాలు జరిగినట్లు ఆలయాధికారులు రికార్డుప్రకారం ప్రకటించారు. భక్తుల రాకతో సన్నిధివీధిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. ప్రవేశ నాలుగవ గేటు పక్కనే ఆటోలు, కార్లు అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసినా పట్టించుకునే దిక్కులేదు. ఇక ఇక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్న సెక్యూరిటి సిబ్బంది కానీ హోంగార్డులు కానీ ఆటోలను నియంత్రించలేకపోయారు.దాంతో ట్రాపిక్ గంటల కొద్ది నిలబడిపోయింది.

**శివనామస్మరణతో పునీతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.ఓ ఇటీవల ఫెంగలాన్ తుఫానుతో రాష్ట్రంలోనూ, తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురిసాయి.మరో వైపు ఈ నెల 11నుంచి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు అయితే దానిని కూడా లెక్కచేయక భక్తులు తండోతండాలుగా కదలి వచ్చారు.ఆలయంలో ఎటుచూసినా జనమే జనం అన్నట్లు మారింది పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి శని, ఆది,సోమవారాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. చెన్నై నుంచి తండోపతండాలుగా భక్తులు కదలివచ్చారు. పలువురు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడంతో ఆలయం భక్తుల సందడితో నిండిపోయింది. శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం రాహుకాల సమయంలో అధికసంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కోరిన భక్తులందరికి అభిషేకాల సేవలందించటానికి అధికారులు చొరవ చూపారు.

**కిక్కిరిసిన జనసందోహం:** ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం,, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,హర హర మహాదేవ శంభోశంకరా అంటూ దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీని గమనించిన ఇఓ వి.కె సాగర్‌బాబు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకున్నారు. ఇక వచ్చిన భక్తులవాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేశారు.

కాంట్రాక్టర్లు సొమ్ములు వసూలు చేసుకుంటున్నారు కానీ వవాహనాలకు కనీసం నీడ కల్పించటం లేదు. వీధులే వారికి పార్కింగ్ మారుతుంది. సన్నిధివీధి, జలవినాయక బ్రిడ్జిపై వచ్చిన భక్తులు వాహనాల పార్కింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దేవస్థానం అధికారులు ఏడాదికి కోట్లు పార్కింగ్‌ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. కానీ వాహనాల పార్కింగ్‌కు సరైన స్థలం లేదు.

# మంచు ఫ్యామిలీలో అంతుబట్టని అంతర్గత కలహాలు

## పరసర్పం దాడులంటూ పెద్దఎత్తున ప్రచారం

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కుటుంబంలో విభేదాలు అంటూ ఆదివారం ఉదయం నుండి సోషల్ మీడి యాలో విపరీతంగా ప్రచారం జరిగింది. ఈ విషయం గురించి వార్తలు వైరల్ కావడంతో మంచు మోహన్‌బాబు వైపు నుండి మధ్యాహ్నం ఒక నోట్ విడుదల చేశారు. ఎలాంటి గొడవలు జరగలేదని, కేవలం అపోహలు మాత్ర మేనని, నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలు ప్రసారం చేయవద్దన్నారు. అయితే మోహన్‌బాబు కుమారుడు తనపై దాడి చేశారని 100కు కాల్ చేశా రని పోలీసులు అంతర్గతంగా నిర్ధారించారు. దీనికి బలం చేకూరుస్తూ మంచు మనోజ్ దంపతులు జూబ్లీహిల్స్‌లోని ఓ ఆసుపత్రికి కట్లతో తన భార్యతో కలసి వచ్చిన దృశ్యాలు బయటకువచ్చాయి. ఈ విషయం గురించి పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్నా మోహన్‌బాబు కుటుంబం నుంచి కానీ, మనోజ్‌వైపు నుండి కానీ ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. ఇటు పోలీ సులు కూడా ఈ విషయంలో మౌనం వహించారు. కాగా గత కొంతకాలంగా తండ్రీకొడుకుల మధ్య ఆస్తుల విషయంలో గొడవలు తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు ఫిలింనగర్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వారిరువురు నోరు తెరిచి మాట్లాడితే కానీ నిజానిజాలు బయటపడవు. అప్పటివరకు ఈ ఊహాగానాలు రకరకాలుగా జరుగుతూనే ఉంటాయి.

# వీనులవిందుగా సాగిన కృష్ణవేణి సంగీత నీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కేంద్ర పర్యాటక శాఖ సంయుక్తంగా నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం ఆదివారం దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాత్రసంగీత కళాకారులు పాల్గొన్నారు. విజయవాడ కళాకారుల త్యాగజార పంచరత్న కీర్తనల ఆలాపన, కర్నాటక సంగీత గానామృతం ఈ ఉత్సవంలో భక్తులను ఆద్యంతం అలరించింది. అలనాటి మేటి ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలను ఉద్దండులైన సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోవూరి గౌరీనాథ్, పోవూరి గాయత్రి, విష్ణుబొట్ల కృష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బృందం కీర్తనల ఆలాపనలతో భక్తులకు కర్ణామృతాన్ని పంచారు. ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ఈ కార్యక్రమం ద్వారా మరోమారు భక్తులకు అందిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులను ఘనంగా సన్మానించి దుర్గమ్మవారి చిత్రపటం,







గానామృత ఝరితో మైమరపిస్తున్న సంగీత విద్వాంసులు, విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

ప్రసాదాలు అందించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మఆలయంలో జరిగే నిత్యాన్నదానపథకానికి ఏలూరుకు చెందిన అముజూరి సత్యవాణి రు.1లక్షను విరాళంగా ఆదివారం అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మకు ఆదివారం విజయవాడకు చెందిన రాజేశ్వరి నృత్యనికేతన్ నాట్యాచార్యులు ఆర్‌ఎస్‌వై రాజేశ్వరి నేతృత్వంలో తిలోత్తమబాయి, లక్ష్మిచైత్ర, తనుశ్రీ, రిషిత, ఉషారాణి, పియూష, హస్విక, హర్షప్రియ, భవానీ తదితర 15 మంది కళాకారులు అల రింపు, వినాయకకౌతం, దశావతారములు, థిల్లా నా, సంధ్యసమయం, వేణుగానరవంబు, ముద్దు గారే యశోధ, జయజగధ్ జననీ తదితర అంశాలకు నృత్యప్రతిభను ప్రదర్శించి ఆహుతుల మన్నన లందుకున్నారు.

కళాకారులకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.



# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాకుంటే చరిత్రహీనుడు కానున్న కెసిఆర్

### పదేళ్లలో ఏంచేశారని మాపై బిఆర్ఎస్ చార్జీషీటు

### మోడీని, బిజెపి హామీలపై కేంద్రమంత్రులను నిలదీయాలి

### రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ విగ్రహావిష్కరణకు బిఆర్ఎసే అధినేత కెసిఆర్ రాకుంటే చరిత్రహీనుడిగా మిగిలిపోతా రంటూ రాష్ట్ర ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చ రించారు. ఆదివారం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో ఏర్పాట్లను ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. సభప్రాంగణం మొత్తం కలియతిరిగి పరిశీలించి అధికా రులకు పలు సూచనలు కొమటిరెడ్డి చేశారు. వేదికపై ప్రజాప్రతినిధులు అందరు కూర్చునేలా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు.సభకు వచ్చేవారికి ముఖ్యంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం వుండకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.సచివాలయం భద్రతా సిబ్బంది పోలీసులు సమన్వయంతో పని చేయాలని సందర్శకుల రాకపోకలను ఏలాంటి ఇబ్బందులు లేకుండా నియంత్రణ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బం దులు వారికి కలుగకుండా చూడాలని ఆయన పోలీ సులను కోరారు. అనంతరం ఆయన చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రావాలని అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించామని మంత్రి కొమటిరెడ్డి వివరించారు. తెలంగాణపై, తెలంగాణతల్లిపై ప్రేమ ఉన్నవారు ప్రతిఒక్కరు వస్తారని ఆయన తెలిపారు. నిజమైన తెలంగాణ వాదులు ఎవరో తెలిసే వేదిక ఇది అని ఆయన అన్నారు. తెలంగాణ విగ్రహావిష్కరణకు రానివారంత తెలంగాణ ద్రోహులే అని ఆయన సిద్దాంతీకరించారు.త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం అని కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీకాంతచారి చావునోట్లో తలపెట్టిచని పోతే కెసిఆర్ మాత్రం ఎట్ల బయటపడ్డారో ప్రజలందరికి తెలుసని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు, కెటిఆర్‌లది రాజకీయ ఉనికి కోసం చేసే పోరాటం అని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షపాత్ర పోషించడంలో వారు విఫలమైనారని ఆయన విమర్శించారు.

హరీశ్‌రావు కెటిఆర్ గురించి మాట్లాడడం అనవసరం అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించా ఇక నేను కూడా మాట్లాడను అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి కాంరగెస్ పాలనపై చార్జిషీట్ వేసేంద నైతికత లేదని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని అలా చేయకపోతే తలనర్కుకుంటానని ఒక్కటికాదు వందలసార్లు చెప్పికూడా ఆయన ఏవీ ఆచరించలేదని అటువంటి అప్పడు ఎందుకు చార్జీషీటు వేస్తున్నట్లు అని మంత్రి వెంకటరెడ్డి ప్రశినంచారు. బిజెపి పార్టీకి కూడా కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే స్థాయి ఉందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌కుమార్‌లు ముందుగా గత సంవత్సరకాలంలో ప్రతికూల పరిస్థితిలో కూడా మేం చేసిన అభివృద్ధి,ప్రభుత్వశాఖలలో ఉద్యోగకల్పనను చూడాలని ఆయన సూచించారు. బిజెపి 2014లో అధికారంలోకి రాగానే నల్లధనం తీసుకొచ్చి ప్రతి వ్యక్తి అకౌంట్లో 15లక్షల రూపాయలు జమచేస్తామని చెప్పి 11ఏళ్ళగా ఎందుకు చేయలేదో వివరణ ఇచ్చుకొని మాపై విమర్శలు చేయాలని ఆయన సూచించారు. బిజెపి ఇచ్చిన పలు హమీలు, రాష్ట్రపునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం తెలంగాణకు ఇవ్వాల్సిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల గురించి మోడీని కేంద్ర మంత్రులు బండిసంజయ్, కిషన్‌రెడ్డిలు ప్రశ్నించాలని కొమటిరెడ్డివెంకటరెడ్డి హితవు చెప్పారు.

# సిరియా అధ్యక్షుడు

>> వ్యతిరేక దిశలోకి తిరిగిప్రయాణించడం మొదలై తర్వాత ఫ్లైట్‌రాడార్‌మ్యాప్‌నుంచి కనిపించకుండాపోయినట్లు తేలింది. అయితే సిరియా అధికారులు మాత్రం ధృవీకరించడంలేదు. జామింగ్, ట్రాకింగ్, ఎర్ర్, లేదా కూల్చివేసినా ప్రమాదానికి గురైనా ఇలా జరగుతుందని చెపుతున్నారు. ఇదిలా ఉంటే సిరియా ఆర్మీ కమాండ్ ఇప్పటికే అధ్యక్షుడు అసద్ శకం ముగిసిందని తమ ఆఫీసర్లకు సమాచారం అందించారు. సిరియా ప్రధాన ప్రతిపక్షం హది అల్ బహ్ర కూడా దేశరాజధాని అసద్‌నుంచి విముక్తిపొందిందని తెలిపింది. 50 ఏళ్ల అణిచివేత, 13 ఏళ్ల నేరాలు దౌర్జన్యాలు సుదీర్ఘకాలం పాటు అవస్థలు యుద్ధం ఆక్రమిత సేనల నియంత్రణ నేటితో ముగిసాయని ప్రకటించారు. ఇక సిరియాలో కొత్తశకం మొదలయిందన్న సోషల్‌మీడియా పోస్టులు పెరిగిపోయాయి. 2000వ సంవత్సరంనుంచి దేశాన్ని పాలించిన ఆయన దేశాన్ని వదిలిపారిపోయాడు. 1971లో ఆయన తండ్రి హాఫెజ్ అల్‌అసద్‌పాలనతోకలిపి సుమారు ఆరుదశాబ్దాలు ఉక్కుపిడికిలితో పాలించిన అసద్‌ల కుటుంబ పాలనకు తెరపడింది. అరబ్ వసంతం ప్రభావంతో 2011లో తిరుగుబాటు వచ్చింది. సిరియాలో అంతర్యుద్ధం జరిగింది. తుర్కియే, ఇరాన్,అమెరికా, సౌదీ అరేబియా,ఖతార్, హెజ్‌బొల్లాలు రంగప్రవేశంచేసాయి. దీనితో ఘర్షణలు మరింత ముదిరాయి. 2015లో అసద్ పదవీచ్యుతివరకూ వచ్చాడు. ఆయన షియావర్గం అల్లవీట్‌కు చెందిన వ్యక్తిఇ. 12శాతం జనాభా ఉంది. బషర్ షియా వర్గం కావడంతో ఇరాన్‌రంగంలోకి దిగి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాను దించింది. రష్యన్‌వాయుసేన రంగంలోకి దిగి తిరుగుబాటుదారుల కేంద్రాలపై దాడులుచేయడంతో వెనక్కుతగ్గారు. అసద్‌పెద్దన్న బషీర్ రాజకీయ వారసుడని భావించారు. అయితే 1994లో బషీర్‌రోడ్డుప్రమాదంలో చనిపోయాడు. లండన్‌లో డాక్టర్ అయిన బషర్ దేశానికి వచ్చి అధ్యక్షుడుగా ఉన్న తండ్రి మరణించడంతో బషర్‌ను తదుపరి అధ్యక్షుడుగా ప్రకటించారు. బషర్‌కు 34 ఏళ్లేకావడంతో ఆయన కోసం ప్రత్యేకించి చట్టాన్ని కూడా సడలించారు. బషర్‌ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలు దేశానికి నష్టంగా మారాయి. ద్రవ్యోల్బణంపెరిగింది. 2011లో పెద్ద ఎత్తున ఉద్యమయాలులేచినా ఉక్కుపాదంతో అణిచివేసారు. దీనితో పౌరయుద్ధం అంతర్యుద్ధం పెచ్చుమీరింది. పదిలక్షలకుపైగా ప్రజలు బలైయిపోయారు. లక్షలమంది వలసలు వెళ్లారు. ఇప్పటికిప్పుడు సిరియా పునర్నిర్మాణం కష్టమే. నగరాలు పట్టణాలు గ్రామాలు దాదాపు 70శాతం ఘర్షణలతో స్మశానంగా మారాయి. కొత్తగా అధికారం చేపట్టేవారు జాతుల ఘర్షణలు నివారించాలి. అతివాదులు అధికారంలోకి వస్తే పశ్చిమదేశాలు సహకారం ఉండదు. అంతేకాకుండా దేశ పునర్నిర్మాణానికి లక్షలకోట్ల డాలర్లు కావాలి. అరబ్‌దేశాలు అందించేస హకారంతోపాటు అభివృద్ధిచెందిన దేశాలు చేయూతనివ్వాలి. ఏంజరుగుతుందో కాలమే సమాధానం చెపుతుందన్న అంచనాలున్నాయి.

# ప్రభుత్వ అసమర్థతకు ఆర్‌ఒబి నిదర్శనం

### అధికారులతో చర్చించి వంతెన పూర్తి చేయిస్తాం

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**ఘట్‌కేసర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు అసంపూర్తిగా ఉండటం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శ నమని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఘట్ కేసర్‌లో రైల్వే వంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరా హారదీక్షలు 8వ రోజుకు చేరుకుంది. జెఎసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు కూర్చొని నిరసన తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేరుకొని దీక్ష శిభిరాని న్ని సందర్శించి దీక్ష చేస్తున్న నాయ కులతో చర్చించిన అనంతరం వారికి నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, నాయకులు సోమసాని రమేశ్, చుక్కల రవిశంకర్, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, మెడబొయిన నరేశ్, ఉదయ్ కుమార్, నాని, సుమిత్, ప్రతాప్‌లు దీక్షలో కూర్చుకున్నారు. ఈసందర్భంగా ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇక్కడ ఆర్ఓబీ పనులు పూర్తి కాకపోవడం ఎక్కడ చూడలేదనా న్నరు. వంతెన మంజూరు చేయాలని నిరాహారదీక్షలు చేస్తారు గాని పూర్తి చేయాలని దీక్షలు చేయడం ఎక్కడ చూడలేదని అన్నారు. పాలకుల తప్పుడు విధానాల కారణంగా దాదాపు రూ.2 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్‌కు అందకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శిం చారు. జమ్మికుంటలో రైల్వే వంతెన మంజూరు చేసినప్పుడు ఘట్‌కేసర్ ఆర్‌ఓబీ కూడాకి నిధులు కేటాయించారని జమ్మికుంటలో కొన్ని సంవత్స రాల క్రితమే వంతెన పూర్తి చేశారని ఇక్కడ మాత్రం ప్రభుత్వాలు మారినా వంతెన పూర్తి కాకపోవడంతో రైల్వేగేటుతో ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రైల్వేట్రాక్‌పై కేంద్ర రైల్వేశాఖ కొన్ని సంవత్సరాల క్రితమే వంతెన పూర్తి చేసిందని ఇరువైపులా వంతెన పనులు చేయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, బాధితులకు నష్టపరిహారం చెల్లించడంలో, న్యాయపరమైన అడ్డంకులు తొలగించే ప్రక్రియల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. ఆర్‌అండ్‌బి, రెవెన్యూశాఖల





నిరాహారదీక్ష శిభిరంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి రాజేందర్

అధికారులతో చర్ చ్చించి వంతెన పనులు త్వరగా పూర్తి అయ్యేలా తనవంతు కృషి చేస్తామని ఈటల హామీ ఇచ్చారు.

అంతకుమందు మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, రిటైర్డ్ హెచ్ఎం బచ్చు మారయ్యగుప్త, నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వమే రచయితల లక్ష్యం కావాలి





సభలో ప్రసంగిస్తున్న డా. నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, వేణుగోపాలస్వామి తదితరులు

### ఘనంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, వర్తమాన సందర్భం ప్రధానాంశంగా తెరసం పదేళ్ల సాహిత్య సభలో వక్తలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రచ యితల సంఘం తెరసం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు తెలంగాణ అస్తిత్వ సాహిత్యం-వర్తమాన సందర్భం ప్రధానాంశంగా పదేండ్ల సాహిత్య సభలు అర్ధవంతంగా ఘనంగా జరిగాయి. తెరసం అధ్యక్షుడు డా. నాళేశ్వరం శంకరం సభాధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ప్రధాన కార్యదర్శి డా. వి.శంకర్ సంఘ పదేళ్ల నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశానికి ఘనపురం దేవేందర్ స్వాగతం పలు కగా ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయుడు పరాంకుశం వేణుగోపాల స్వామి ప్రారంభోప న్యాసంలో ఉద్యమంకాలం నాటి తెలంగాణ సోయి రచయితలకు ఎల్లప్పుడూ ఉండాలని, పాలకులు తెలంగాణ అస్తిత్వ చిహ్నా లకు దూర మవుతు న్నప్పుడు తప్పక ప్రశ్నిం చాలని అన్నారు. విశిష్ట అతిథి ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కాకతీయ తోరణం, బతుకమ్మ, చార్మినార్ మొదలైనవి తొలగించడాన్ని రచయి తలుగా ఖండించాలని అభిప్రాయపడ్డారు. విద్వేష సంస్కృతిని వ్యతి రేకించాలన్నారు. తెలంగాణలోని బహుళ, సామ రస్య సంస్కృతి పెంపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ భాష, జీవితం, సంస్కృతిని మార్కెట్ సరుకుగా మారుస్తున్న ధోరణి నశించాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథి ప్రసిద్ధకవి నికిలేశ్వర్ తెలంగాణ రచయితలకు ప్రగతిశీల దృక్పథం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం తెలంగాణ అస్తిత్వ సాహి త్యం-వర్తమాన సందర్భం అనే అంశంతో మధ్యాహ్నం జరిగిన సాహిత్య సదస్సులో ఆచార్య సి.కాశీం సాహిత్యం; కొల్లాపురం విమల సంస్కృతి, ఆచార్య బాణాల భుజంగరెడ్డి భాష గురించి ప్రసంగించారు. తెలంగాణ అస్తిత్వమనేది నిరంతర ప్రక్రియని, తెలంగాణ ఉన్నన్ని రోజులు తెలంగాణ జీవితం, సాహిత్యం ఉంటుంది.. ప్రజాస్వామిక, మానవీయ విలువలు కోసం తెలంగాణ రచయితలు కృషియాలని వారు అన్నారు.

తదుపరి తెలంగాణ రచయితల సంఘం తరఫున ప్రచురించిన ఇల్లు కవితా సంకలనం; నిశిత సాహిత్య వ్యాసాలు; పచ్చబొట్టు కవితా సంపుటి, కాలవదారుల్లో పుస్తకాలను ఆవిష్కరించారు. చివరిగా రాత్రి జరిగిన కవిసమ్మేళనంలో ప్రముఖ కవులు చమన్, ఆశారాజు, దాశరాజు రామారావు, కందుకూరి శ్రీరాములు, మోత్కూరు అశోక్‌కుమార్, ధూళిపాల అరుణ, సామిడి జగన్‌రెడ్డి, నెల్లుట్ల రమాదేవి, జి.నరసింహస్వామి, ఎం.కవిత, కొండపల్లి నీహారిక, సిహెచ్.ప్రకాష్, నల్లగొండ రమేష్, దాసరి మోహన్, యరకల యాదయ్య తదితరులు పాల్గొని తమ తమ కవితాగానంతో ఆహుతులను తన్మయుల్ని చేశారు.

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు.

-గోథే

# అత్యయిక స్థితికి మూల్యం పదవీగండం!

ఆసియా ఖండంలోని రెండు దేశాలమధ్య ఇప్పుడు పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. దీనికి తోడు అంతర్గత సంక్షోభం కూడా ఒక దేశాన్ని చుట్టుముడుతోంది. ఉత్తర,దక్షిణ కొరియాల సంగతి మనం ప్రత్యేకించి వివరించుకోనవసరంలేదు. దక్షిణకొరియాలో ఇప్పుడు ప్రత్యేకించి అంతర్గత సంక్షోభం పెను దుమారం రేపింది. అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ విధించిన తాత్కాలిక సైనిక పాలన ఆదేశ ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. అంతే కాకుండా ప్రతిపక్ష ఆధీనంలో ఉన్న పార్లమెంటును తన నియంత్రణలోనికి తెచ్చుకోవాలంటే ఇంతకుమించిన దారి మరోటిలేదని భావించిన యూన్‌సుక్ అప్పటికప్పుడుసైనిక అత్యవసర పరిస్థితిని విధించారు. దీనితో అటు ప్రతిపక్షం తోపాటు ఇటు ప్రజల్లో కూడా భారీఎత్తున నిరసనలు పెల్లుబికాయి. ఇదే అదనుగా భావించిన ప్రతిపక్ష డెమొక్రటిక్‌పార్టీ వెంటనే అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం తీసుకొచ్చింది. 300మంది సభ్యులున్న పార్లమెంటులోప్రధాన విపక్షానికి చిన్నాచితక పార్టీలతోకలిపి 192వరకూ బలం ఉంది. పదవీచ్యుతి తీర్మానం నెగ్గాలంటే ఓటింగ్‌లో మూడింట రెండొంతుల మెజార్టీరావాలి. అంటే 150కిపైగా ఓట్లు రావాలి. అయితే మొత్తంగా 192మద్దతివ్వడంతో ఇక అధ్యక్షుడి పదవవీచ్యుతి ఖాయం అయిపోయింది. ఆయనకు సైనికపాలనకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానం నెగ్గడంతో ఇప్పుడు రాజకీయ సంక్షోభం మరింత పెరిగింది. వాస్తవానికి అధికారంలో ఉన్న పీపుల్స్ పవర్ పార్టీ అధ్యక్షస్థానం దక్కించుకున్నప్పటికీ పార్లమెంటులో మాత్రం విపక్ష పార్టీలదే పెద్దపట్టుగా ఉంది. పదవిలోకి వచ్చినప్పటినుంచి యూన్‌సుక్ పార్లమెంటును తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దీనికితోడు పొరుగుననే ఉన్న ఉత్తరకొరియానుంచి అనుక్షణం ముప్పు ఎదురవుతూనే ఉంది. చెత్త బెలూన్లు పంపించడం, రెండుదేశాల సరిహద్దుల్లో ఉన్న రోడ్లను పేల్చివేసి దక్షిణకొరియాను తన శత్రుదేశంగా ప్రకటించి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తన పొరుగుదేశాన్ని ఆగర్భ శత్రువుగానే పరిగణిస్తూ వస్తున్నారు. వీటన్నింటి కంటే ముందు అమెరికా మిత్రదేశంగా ఉన్న దక్షిణకొరియాలో ప్రతిపక్ష పార్టీలకు పార్లమెంటుపై పట్టు ఎక్కువ ఉంది. అందువల్ల అధ్యక్షుడు ఏ బిల్లు తీసుకురావాలన్నా కూడా పార్లమెంటులో ఆమోదం పొందడం అనేదిసంక్లిష్ట సమస్యగా మారుతోంది. అమెరికా సంకీర్ణ సేనలు తమ సరిహద్దు జలాల్లో తిష్టవేయడం, ఉత్తరకొరియా తరచూ బాలిస్టిక్ క్షిపణులు, అణుక్షిపణుల పరీక్షలతో బెంబేలెత్తించడం వంటివి చూస్తుంటే దక్షిణకొరియాకు అంతర్గత సంక్షోభం రానురాను ముదిరిపోతున్నదనిపిస్తోంది. అధ్యక్షుడు ప్రకటించిన అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నిర్వహించిన తీర్మానం కూడా విపక్షాలే నెగ్గాయి. మొత్తం 300 మందది సభ్యులున్న కొరియా పార్లమెంటులో190 మంది ఓటువేయడంతో ఆతీర్మానం నెగ్గింది. అందువల్లనే హడావిడిగా యూన్‌సుక్ అర్ధరాత్రివేళ జాతినుద్దేశించి ప్రసంగించి తాను చేసిన పొరపాటుకు క్షమించాలని, తన రాజకీయ జీవితంలో ఇలాంటి తొందరపాటు చర్యలు మరెప్పుడూ చేయబోనంటూ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పుకున్నారు. అంతేకాకుండా ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే సైనిక పాలన అత్యవసర స్థితిని ఎత్తివేసారు. ఈ తాజా పరిణామాలు ఆయనకు దేశవ్యాప్తంగా వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. అధ్యక్షుడు పదవి నుంచి దిగిపోవాలని పట్టుబట్టిన విపక్షాలు ఇదే అదనుగా ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానంపై ఓటింగ్ జరిగితే ఇప్పుడు డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలోని విపక్ష కూటమికే నెగ్గే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కనీసం 150కిపైగా రావాల్సిన ఓట్లు 190వరకూ వచ్చే అవకాశం ఉండటంతో ఇప్పుడు యూన్‌సుక్‌యోల్ రాజకీయ భవిష్యత్తుకు గండం ఏర్పడింది.అంతేకాకుండా ఆయన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సైతం మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధపడ్డారంటే ఆయనకు ఏస్థాయిలోవ్యతిరేకత ఎదురవుతున్నదో అర్థం అవుతోంది. పొరుగుననే ఉన్న ఉత్తరకొరియా హెచ్చరికలు, బెదిరింపులను కట్టడి చేయడం దౌత్యపరంగా సంప్రదింపులు జరిపి ఆదేశం మిత్రదేశాలతో చర్చలు జరపాల్సిందిపోయి అధ్యక్షుడు యూన్‌సుక్ ఏకపక్షంగా పోతున్నారని, ఫలితంగా దేశ ప్రజల భద్రతకు ముప్పు కలుగుతోందని విపక్షాలు వాదిస్తున్నాయి. అంతేకాకుండా అమెరికా సైతం ఈ విషయంలో మౌనం పాటించడంపై మరింతగాసహనం చచ్చిఅధ్యక్షుడిని గద్దెదించడమే తరువాయి అన్నట్లుగా తయారైంది. గతంలో 1979లో ఒకసారి మాత్రమే ప్రకటించిన అత్యవసరపరిస్థితి మళ్లీ అమలుకు ప్రకటించడం ఇదే తొలిసారి. యూన్‌సుక్‌యోల్ వాదన కూడా ఇందుకు భిన్నంగాఉంది. దేశంలోని ప్రతిపక్షాలన్నీ కూడా మన శత్రుదేశానికి మద్దతునిస్తున్నాయి, ఆదేశ కవ్వింపులను కట్టడి చేసేందుకు పిపిపి కృషి చేస్తుంటే కిమ్ వైపు విపక్షాలు దృష్టిపెడుతుండటం దేశాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నట్లు కనిపిస్తున్నదని అందువల్లనే గత్యంతరంలేని పరిస్థితుల్లో అత్యవసర సైనికపాలన విధించాల్సివచ్చిందని తొలుత చెప్పినయూన్‌సుక్ ప్రజాగ్రహంతో వెనక్కి తగ్గక తప్పలేదు. మొత్తంగా చూస్తే ప్రపంచంలో మొదటిసారి దేశ ప్రజలకు క్షమాపణలుచెప్పి సైనికపాలనను ఉపసంహరించుకున్న దేశాధినేతగా యూన్‌సుక్ చరిత్రలో నిలిచిపోయారని చెప్పక తప్పదు. ప్రపంచానికి పెద్దన్నగా చెప్పుకునే అమెరికా ఈదేశ పరిస్థితిపై జోక్యం చేసుకుంటుందా లేక ప్రేక్షక పాత్రలోనే ఉంటుందా అన్నది కాలమే సమాధానం చెప్పాలి.

రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

విద్య వల్ల వినయం, వినయం వల్ల వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వల్ల ధనం, ధనం వల్ల ధర్మం, ధర్మం వల్ల సుఖం వరుసగా లభిస్తాయి.



మహాత్మాగాంధీ

# అవినీతి సంపద అభివృద్ధికి విఘాతం

**ఆర్థికంగా ఎదగడానికి చేసే అనైతిక చర్యలన్నింటినీ వినియో గించుకునే మార్గాలను సుగమం చేసుకోవడానికి చేసే అరా చకాలకు నడుస్తున్న ప్రపంచ చరిత్ర నిలువుటద్దం పడుతు న్నది. ఆర్థిక అవినీతి అత్యంత పాపకార్యంగా మారిపోయి, అంతర్జాతీయ సమాజాన్ని శాసిస్తున్నది. ధనార్జన కోసం సాగేవేటలో సామాన్యులు సమిధలుగా మారిపోతున్నారు. అవినీతి విష వృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్యుల బ్రతుకు ముఖచిత్రాలను తలక్రిందులు చేస్తున్నది. ఇకనైనా ప్రపంచ ఆర్థికనీతి మారాలి. అభివృద్ధి అంటే అందరికీ కనీస అవసరాలుఅందుబాటులోకి రావాలి. అపారమైన సంపద కేవలం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదు. అవినీతి వరదలా ప్రవహిస్తే ప్రజల బ్రతుకులు చిందరవందర కాక తప్పవు. ఈ విషయాన్ని గ్రహించి అవినీతిపై అంతర్జాతీయ స్థాయిలో పోరాడాలని ఐక్యరాజ్య సమితి ప్రతీ ఏటా డిసెంబర్ 9 వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది.**



సుంకవల్లి సత్తిరాజు

అవినీతి అభివృద్ధికి ఆటంకంగా మారిన వర్తమాన పరిస్థితుల్లో ప్రపంచ దేశాలన్నీ అవినీతికి వ్యతిరేకంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అవినీతి జాఢ్యానికి అడ్డుకట్ట వేయాలి. స్వార్థం,సంకుచితత్వంవంటి భావాలను నిర్మూలించడానికి విద్యార్థి దశ నుండే బీజాలు పడాలి. విలువలను బోధించాలి. ఎక్కడైతే విలువలు నశించి, స్వార్థం జడలు విప్పి నర్తిస్తుందో,ఎక్కడైతే మానవత్వ ఛాయలు మటుమాయమై,ఆర్థిక దోపిడీ జరుగుతుందో,ఎక్కడైతే ఆయాచితంగా వచ్చే సంపదకోసం అర్రులు చాస్తారో, ఎక్కడైతే శ్రమకు విలువ నశించి, ఆర్థికంగా ఎదగడానికి మార్గం సులభతరమవుతుందో,ఎక్కడైతే ఇతరులను దోచుకుని ఎదగాలనే ఆలోచన వికృత రూపం ధరించి వికట్టాటహాసం చేస్తుందో, అక్కడ అవినీతి విశృంఖల విహారం చేస్తుంది. కోట్లమంది సంపదను కొంతమందే గుటకాయ స్వాహాచేసి, ఆకాశ హర్మ్యాలనంటే భవంతుల్లో రాజభోగాలను అనుభవించాలనే దురాలోచన వలన పలురకాల అరాచకాలు జరుగుతున్నాయి. అక్రమ ధనార్జనకోసం సాగే అవినీతి క్రీడలో జరిగే మహాపరాధాలకు ఎంతోమంది బ్రతుకు చిత్రాలు తారుమారైపోతున్నాయి.ఎన్నో జీవితాలు ఆర్థిక లేమితో చితికిపోయి, అల్లాడిపోతున్నాయి.అవినీతి లేని చోటంటూ ఎక్కడా లేదు. నీతికి గుక్కెడు గంజి దొరకదు.గజం జాగా కరువు.అవినీతికి ఆద్యంతాలు కనిపెట్టడం కష్టతరం. పేద,ధనిక, వర్ధమాన దేశాలన్నింటిలో అన్ని రంగాల్లో అవినీతి తాండవిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అవినీతిని నిర్మూలించడానికి, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను వక్రమార్గాలతో కొల్ల గొట్టకుండా పారదర్శకత,జవాబుదారీతనంతో కూడిన ప్రణాళిక అవసరం.అవినీతి నిర్మూలన కోసం అంతర్జాతీయ సహకారం అవసరం.సాంకేతిక సహాయంతో, అభివృద్ధి దిశగా ప్రపంచాన్ని నడపాలని ఐ రా.స సంవత్సరాల తరబడి కృషి చేస్తున్నది. అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వాలతో పాటు పౌరసమాజం పాత్రఎంతైనా ఉంది. విద్యావంతులు, న్యాయవాదులు, పాత్రికేయులు సమిష్టి బాధ్యత వహించి అవినీతి నిర్మూలనకు పాటుపడాలని అంతర్జాతీయ సమాజం ఆకాంక్షిస్తున్నది. ఎలాన్ మస్క్,జూకర్ బర్గ్,జెఫ్ బెజోస్,బెర్నాడ్ ఆర్నాల్ట్ లూయిస్,బిల్ గేట్స్,స్టీవ్ బామర్ లాంటి వారు ప్రపంచంలోనే అత్యంత ధనికులుగా అగ్రస్థానాల్లో కొనసాగుతుండగా, భారత్‌లో అంబానీ, గౌతమ్ అదానీ వంటి వారు ప్రపంచ ధనికుల జాబితాలో చేరి, భారత్‌లో అపర కుబేరులుగా స్థానం గడించారు. భారత్‌లో కుబేరుల సంపద ట్రిలియన్ డాలర్లకు చేరింది. కుబేరుల సంపదంతా దేశానికి చెందిన సంపదగా భావించాలా? వీరి సంపద ప్రజల ఆస్తిగా భావించి సంతోషించాలా అనే మీమాంస కలగడం సహజం. ప్రపంచంలో బిలియనీర్ల సంపదంతా వారి వారి వ్యక్తిగత సంపద అయినప్పుడు అది ప్రపంచ ప్రజల ఆస్తిగా ఎలా భావించగలం? వివిధ వ్యాపారాల ద్వారా, సంస్థల ద్వారా ప్రపంచ కుబేరులు కొంతమేరకు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ, పూర్తి స్థాయిలో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థలకు ఊతమిస్తున్నట్టుగా చెప్పలేం. అపర కుబేరుల సంపదంతా న్యాయబద్ధమైన సంపదగా కూడా ప్రజలు భావించడం లేదు. అవినీతివలన సంపాదించిన ధనమంతా ప్రపంచ ఆర్థికవ్యవస్థలను బలోపేతం చేయగలవా? ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యంతో అతలాకుతలమైపోతున్నాయి. పాకిస్థాన్ లాంటి





దేశాలు ప్రజల అవసరాలు తీర్చలేక ఇతర దేశాల అప్పులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. ప్రపంచ సంపద కేవలం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం ప్రపంచ ప్రగతికి సూచిక కాదని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు.ప్రపంచసంపద పెరుగుతున్నది. పెరిగిన సంపద కొద్దిమంది భోషాణాల్లో మూలుగుతుండడం పెరుగుతున్న ఆర్థిక అంతరాలకు ప్రత్యక్ష నిదర్శనంగా ఫోర్బ్స్ నివేదికను విశ్లేషిస్తే అవగతం కాగలదు.ప్రపంచంలో గత సంవత్సరం కంటే 2024లో బిలియనీర్లు పెరిగారు. వీరిసంపద కూడా సంపద 14.2 ట్రిలియన్ యు.ఎస్ డాలర్లకు చేరింది. భారత దేశంలో కూడా బిలియనీర్ల సంఖ్య 334కు చేరింది. వీరి మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది శుభపరిణామమే కాని దేశానికి ఈ సంపద పూర్తిగా ఉపయోగపడాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. ఇదే సందర్భంలో అందని ద్రాక్షపండులా, ఎవరికీ ఉపకరించక, విదేశీ బ్యాంకుల్లో మూలిగే ట్రిలియన్ల సంపద వలన ఒరిగే ప్రయోజనం శూన్యం. భారత దేశంలో సిక్కిం అధిక తలసరి ఆదాయం కలిగి ఉండగా, బీహార్ అత్యల్ప తలసరి ఆదాయం గల రాష్ట్రంగా కొనసాగుతున్నది. రాజకీయాల్లో ఎక్కువ అవినీతి జరుగుతున్నదని కొన్ని అంచనాలు సూచిస్తున్నాయి. తక్కువ అవినీతిగల దేశంగా డెన్మార్క్ తన గౌరవాన్ని నిలబెట్టుకుంటున్నది. ఫిన్లాండ్, న్యూజిలాండ్, నార్వే, సింగపూర్, స్వీడన్ లాంటి దేశాలు తక్కువ అవినీతిగల దేశాలుగా చెలామణీ అవుతున్నాయి. సోమాలియా ప్రపంచంలో అత్యధిక అవినీతిగల దేశంగా పేరొందింది. వెనిజులా, సిరియా సూడాన్, యెమన్‌లు అవినీతిలో ముందుకు దూసుకుపోతున్నాయి. నిజాయితీ నశించి, న్యాయబద్ధత లోపించి, ఏదో విధంగా లబ్ధి పొందడానికి అనుసరించే అక్రమ మార్గాన్ని స్థూలంగా "అవినీతి" అని నిర్వచించవచ్చు.నీతి లోపించిన ఏచర్యనైనా అవినీతి అని పేర్కొనవచ్చు. అవినీతిలో అనేక రకాలున్నాయి.వాటిని ప్రస్తావించడం అసందర్భం.అవినీతికి, నిష్పాక్షికతకు, పదునైన చట్టాలకు ప్రతిరూపంగా ఢంకా భజాయిం చుకుంటూ, కఠినచట్టాలతో అవినీతిని అణచివేసే దేశాలుగా పేరుగాంచిన అమెరికా, చైనాల్లో కూడా అత్యధిక సంపద కేవలం పదిమంది సంపన్న కుటుంబాలకేపరిమితం కావడం ఆయా దేశాల ఆర్థికడొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. పైగా ఈ దేశాల ఆదాయం స్థిరాస్తుల పెరుగుదల వలన సాధ్యమయింది.ఆస్తుల విలువ పడిపోతే వీటి ఆర్థిక పతనం తథ్యం.ప్రస్తుత ప్రపంచ ఆదాయంలో అధికభాగం రియల్ ఎస్టేట్, తయారీ రంగం, సాఫ్ట్‌వేర్ రంగాల నుంచి లభిస్తున్నది. లక్సెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండు దేశాలు జి.డి.పి తలసరి ఆదాయంలో ముందంజలో ఉన్నాయి. ఎక్కడైతే సంపద సమానంగా పంచబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రపంచ జనాభా పెరుగుతున్నది. పెరుగుతున్న జనాభాకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగాలి. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడుతుంది. ఆర్థికంగా ఎదగడానికి చేసే అనైతిక చర్యలన్నింటినీ వినియోగించుకునే మార్గాలను సుగమం చేసుకోవడానికి చేసే అరాచకాలకు నడుస్తున్న ప్రపంచ చరిత్ర నిలువుటద్దం పడుతున్నది. ఆర్థిక అవినీతి అత్యంత పాపకార్యంగా మారిపోయి, అంతర్జాతీయ సమాజాన్ని శాసిస్తున్నది. ధనార్జన కోసం సాగేవేటలో సామాన్యులు సమిధలుగా మారిపోతున్నారు. అవినీతి విషవృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్యుల బ్రతుకు ముఖచిత్రాలను తలక్రిందులు చేస్తున్నది. ఇకనైనా ప్రపంచ ఆర్థికనీతి మారాలి. అభివృద్ధి అంటే అందరికీ కనీస అవసరాలు అందుబాటులోకి రావాలి. అపారమైన సంపద కేవలం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదు. అవినీతి వరదలా ప్రవహిస్తే ప్రజల బ్రతుకులు చిందరవందర కాక తప్పవు. ఈ విషయాన్ని గ్రహించి అవినీతిపై అంతర్జాతీయ స్థాయిలో పోరాడాలని ఐక్యరాజ్య సమితి ప్రతీ ఏటా డిసెంబర్ 9 వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. అవినీతి భూతాన్ని తరిమికొట్టడం ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పని కాదు. ఇందుకోసం బాధ్యత,చిత్తశుద్ధితో కూడిన దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం. అవినీతిని కనీస స్థాయికి తగ్గించి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మనవంతు సహకారం అందించాలి.అవినీతి అంతమైతే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఎన్నికల ఖర్చు తగ్గితే అవినీతి తగ్గుతుంది. అవినీతి తగ్గితే ప్రజల కష్టాలు తీరిపోతాయి. ఈ సూక్ష్మాన్ని గుర్తెరిగి ప్రవర్తించడమే దేశానికి అత్యంత శ్రేయస్కరం. అవినీతి నిర్మూలన విషయంలో ప్రపంచ దేశాలు సమిష్టిగా పోరాడాలి. •

# పసిడి, వెండి ధరలు సామాన్యులపై భారం

గుర్రం రాంమోహన్‌రెడ్డి

పసిడి ధరలు అందనంత దూరంలో ఉన్నాయి. రోజు, రోజుకు పసిడి, వెండి ధరలు పైపైకి వెళ్తున్నాయి తప్ప దిగివచ్చే పరిస్థితి కనిపించడంలేదు. సామాన్యులు, పేద వర్గాలు పెళ్ళిల్లు చేయాలంటే ఆర్థిక పరిస్థితి గుదిబండగా మారింది. అప్పులు చేసి భూములు అమ్మి పిల్లలు వివాహాలు చేయాల్సిన దుస్థితినెలకొంది. 1965లో తులంబంగారం రూ.83కాగా ప్రస్తుతం77వేల రూపాయలకు తులం బంగారం ధర పలుకుతుంటే సామాన్యులు గుండెల్లో బరువేసిన బాధతో విలవిలాడుతున్నారు. అప్పులు చేసి కొంత మంది సామాన్యులు మధ్య తరగతి వర్గాలు వివాహాలు చేస్తూ ఆర్థికంగా చితికిపోతున్నారు. సామాన్యులు, సంపన్నులు అన్న తేడా లేకుండా వివాహాలకు, శుభకార్యాలకు బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంపన్న వర్గాల మాట ఎలావున్న సామాన్యులకు పసిడి కొనుగోలు చేయాలంటే ఆర్థిక భారంగా మారింది. 1965 నుంచి 2024 వరకు బంగదారు ధరలు చూస్తే నివ్వెరపోవల్సిందే. బంగారం ధరలకు షేర్ మార్కెట్కు ఉన్న మతలాబు ఏమిటో అందుబట్టని రహస్యం. అత్తంటి వారి నిబంధనలకు వేగలేక ఆడపడచుల కుటుంబాలు ఆస్తులు అమ్మి అప్పుచేసి పసిడి కొనుట చేసి ఆడంభరంగా వివాహాలు చేస్తున్నారు. 1965లో రూ.83, 1970లో రూ.184, 1975లో రూ. 540 , 1985లో రూ.2,130, 1990లో రూ.3,200, 1995లో రూ.4880, 2000లో రూ.4,400, 2005లో రూ.7000, 2010లో రూ.18500, 2015లో రూ.26,343, 2020లో రూ.48,651 రూ.2024లో 78000వేలు తులం బంగారు ధర పలుకుతుంది. బంగారం ధరలు నిలకడగా లేకుండా రోజురోజుకు పెరుగుతుంది. నేడు ఉన్న ధర రేపు ఉండటం లేదు. 22 క్యారెట్ తులం బంగారం ధర ఒక రకంగా, 24కెడి తులం బంగారు మరో రకంగా ధర పలుకుతోంది. 22 క్యారెట్ బంగారంలోకాపర్ మిక్స్ చేయడంవల్ల ధర తక్కువగా, 24 క్యారెట్ బంగారం మేలిమి బంగారం కావడంతో రెండింటి తులం బంగారు మధ్య 6 నుంచి 7 వేల తేడా ఉంటుంది. ఒక వైపు పసిడి ధరలు రోజురోజుకు మరింత పైకి పోతుంటే వెండి ధర సైతం పైపైకు వెళ్తుంది. ఇంత ధర అంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలు 5 తులాల నుంచి 15 తులాల వరకు వివాహం కోసం బంగారం కొనుగోలు చేసి ఆభరణాలు చేయిస్తుండటంతో ఆర్థిక పరిస్థితులు దయనీయంగా మారాయి. బరువెక్కిన బాధను గుండెల్లో దాచుకొని పిల్లలకు కన్పించకుండా చిరునవ్వులతో పిల్లలకు వివాహాలు చేస్తున్నారు. భారత దేశంలో బంగారు ఖనిజ సంపదలేకపోవడం వల్ల విదేశాల నుంచి బంగారం దిగుమతులు చేసుకోవడంతో ధరలు పెరుగుతున్నాయన్నా ప్రశ్నకు సమాధానం లేదు. విచ్చల విడిగా వ్యాపార వర్గాలు బంగారు నిలువలు దాచి పెట్టి కృత్రిమ కొరత సృష్టించి అదుపు లేకుండా ధరలు పెంచి బంగారం విక్రయాలు చేస్తున్నారని బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.చైనా, దక్షిణ ఆఫ్రికా, అమెరికా, దుబాయ్, ఇండోనేషియా, రష్యా, చిలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, డోమినికన్ రిపబ్లిక్ పపువా వంటి దేశాల్లో బంగారం నిలువలు ఉన్నాయి. •

# ఆందోళన రేకెత్తిస్తున్న డిజిటల్ అరెస్ట్

యేచన్ చంద్ర శేఖర్

ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్తరకం ఆన్‌లైన్ మోసాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. వినూత్నమైన విధానాలతో పేట్రోగిపోతున్న సైబర్ నేరగాళ్లు యథేచ్ఛగా ప్రజలను అమాయకులను చేసి అధిక మొత్తంలో డబ్బులు కొల్లగొడుతున్నారు. 2024 ప్రథమార్థంలోనే తెలంగాణలో సైబర్ నేరగాళ్ళు రూ.898.01 కోట్లు దోచుకోగా 58,654 కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరగాళ్ల బారినపడి తెలంగాణలో ప్రతిరోజు పౌరులు రూ.4 నుండి 5కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు. 96శాతం సైబర్ నేరాలు మోసపూరిత లింక్‌లపై క్లిక్ చేయడం లేదా సున్నితమైన సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవడం వంటి మానవ తప్పిదాల వల్ల సంభవిస్తుంటాయి. తెలంగాణలో మే 1, 2023 నుండి ఆగస్టు 7, 2024 వరకు 1,37,253 ఫిర్యాదులు నమోదు కాగా కేవలం 1,369మంది నిందితులను మాత్రమే పోలీసులు అరెస్టు చేయగలిగారు. ప్రభుత్వ సమాచారం ప్రకారం, 2024 మొదటి త్రైమాసికంలో భారతీయులు డిజిటల్ అరెస్ట్" మోసాల కారణంగా దాదాపు రూ.120.3 కోట్లు కోల్పోయారు. ఈ అంశాన్ని ఉటంకిస్తూ, అప్రమత్తంగా ఉండాలంటూ అక్టోబర్ 27న ప్రసారమైనతన నెలవారీ రేడియో ప్రసంగం మన్ కీ బాత్"లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను హెచ్చరించారు. 'డిజిటల్ అరెస్ట్' మోసాలలో సాధారణంగా సైబర్ నేరగాళ్లు ఫోన్‌కాల్స్ లేదా ఈ మెయిల్స్ ద్వారా తమను తాము ప్రభుత్వ చట్టాలను అమలుపరిచే పోలీసు, ఆదాయపు పన్ను, సిబిఐ, కస్టమ్స్ లేదాఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులుగా తాము ముందుగానే ఎంచుకున్న వ్యక్తులకు ఫోన్‌చేసి నేరాలకు పాల్పడుతుంటారు. తాము నిజమైన అధికారులమని నమ్మించడానికి వారు నకిలీ ఐడికార్డులు, యూనిఫారం ధరించడమే కాకుండా కృత్రిమ కార్యాలయ వాతావరణం కూడా సృష్టించికల్పిత పత్రాలను ప్రదర్శించడం ద్వారా భ్రమింపచేస్తారు. ఈ తరహా నేరాలలో ముందుగా సంబంధిత వ్యక్తికి సాధారణ ఎస్ఎంఎస్, ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా వారి పేరు లేదా ఫోన్ నెంబర్ అశ్లీలత, మాదకద్రవ్యాల అక్రమరవాణా లేదా మనీలాండరింగ్ వంటి నేరకార్యకలాపాలతో అనుసంధానించబడిందని సందేశం అందుతుంది.తరువాత వాయిస్ లేదా వీడియోకాల్స్ ద్వారా బాధితులను సంప్రదించి ఈ నేరానికి పాల్పడినందుకు గాను మీపై కేసు బుక్ చేశాం అని చెప్తారు. కొన్ని సందర్భాల్లో, సదరు వ్యక్తి నేరంలో పాల్గొన్నట్లు తమ వద్ద పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నాయని వారి బంధువులు లేదా స్నేహితులకు తెలిపి ఇంట్లోనే ఒక దగ్గర కూర్చోండి, ఎటూ కదలొద్దు, ఎవరికీ ఫోన్ చేయొద్దు అంటూ ఆదేశిస్తారు. కేసు నుండి తప్పించడానికి అత్యవసరంగా నిర్దేశిత నంబర్‌కు కాల్ చేయమని సూచిస్తారు. ఈ



వ్యవహారం అంతాకూడా బాధితులను తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు భయపడేలా మానసికంగా భయభ్రాంతులకు గురిచేసి వారు తక్షణం నేరగాళ్ల సూచనలు తూ.చ తప్పకుండా పాటించేలా చేస్తుంది. మానసికంగా వారి ఆధీనంలోకి రాగానే తాము ఆదేశించిన విధంగా డబ్బు చెల్లించమని నేరగాళ్ల ఒత్తిడి చేయడంతో అరెస్టు, పరువు నష్టం భయంతో బాధితులు వారిసూచనల ప్రకారం డబ్బు చెల్లించి మోసపోతారు. అయితే ఇలాంటి అనుమానాస్పద ఎస్ఎంఎస్, ఈమెయిల్ లేదా వాట్సాప్ సందేశాలు వచ్చిన సందర్భాలలో ప్రజలు అనవసరంగా మానసిక ఒత్తిడికి గురికాకుండా కాస్త నిదానంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ముఖ్యంగా భారతదేశంలో అమలులో ఉన్న ఏచట్టాలలో కూడా డిజిటల్ అరెస్ట్ అన్నది లేదా అని అలాగే మన దేశంలోని ఏ చట్టబద్ధ దర్యాప్తు సంస్థ కూడా నిందితులను ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ చేపట్టదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలాంటి సందర్భాలలో వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్‌లో లేదా సైబర్ పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించడం లేదా వారి అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అంతేకాకుండా ప్రత్యేకించి ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌లో రిపోర్ట్ సస్పెక్టెడ్ ఫ్రాడ్ కమ్యూనికేషన్ లింక్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.ఆధార్ కార్డు, పాన్‌కార్డు లేదా బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితులలోను ఆగంతకులకు అందించకూడదు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండాలంటే, బ్యాంక్ ఖాతాల పాస్‌వర్డ్‌లను తరచూ మారుస్తూఉండడం శ్రేయస్కరమని ఆర్థికరంగ నిపుణుల సూచన. ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ల యూపీఐ స్కామ్, క్రెడిట్ కార్డ్ స్కామ్, ఓటీపి స్కామ్, జాబ్ స్కామ్, కొరియర్ డెలివరీ స్కామ్‌లతో జనాలను బురిడీకొట్టిస్తుండగా ఇటీవల డిజిటల్ అరెస్ట్'కు తెరలేపారు.రిజర్వ్ బ్యాంక్ఆఫ్ ఇండియా విడుదలచేసిన ఒక నివేదికలో 202223 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.30వేల కోట్ల డిజిటల్ మోసాలు జరిగినట్లు జూన్ 1,2014 నుండి మార్చి 31,2023 వరకుభారతీయ బ్యాంకులు దాదాపు 65,017డిజిటల్ మోసాలను గుర్తించాయని పేర్కొంది. గతదశాబ్ద కాలంలో భారతదేశంలో ముఖ్యంగా ఆన్‌లైన్ లావాదేవీల పెరుగుదలతో డిజిటల్ మోసాలు గణనీయంగా పెరుగుతున్న విషయాన్ని ఈ సమాచారం ధృవపరుస్తోంది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) ద్వారా కేంద్రస్థాయిలో సైబర్ నేరాలను పర్యవేక్షిస్తున్న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలలో సింహభాగం డిజిటల్ అరెస్టులు" ఉంటున్నాయి. ఆగ్నేయాసియాలోని మయన్మార్, లావోస్ కంబోడియా దేశాలకు చెందిన నేరగాళ్లు ఈ మోసాలకు అధికంగా పాల్పడుతున్నారు. ఈసంస్థ విశ్లేషణప్రకారం ఈసంవత్సరం జనవరి నుండి ఏప్రిల్‌వరకు జరిగిన మొత్తం మోసాలలో 46శాతం కేసులలో ఈమూడు దేశాలకు చెందిన నేరగాళ్లు బాధితుల నుండి రూ. 1,776కోట్లు కొల్లగొట్టారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి) సమాచారం ప్రకారం 2024 జనవరి 1 నుంచి ఏప్రిల్ 30మధ్యకాలంలో 7.4లక్షల ఫిర్యాదులు అందగా,2023లో మొత్తం 15.56 లక్షలు, 2022లో మొత్తం 9.66 లక్షలు 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. •

# ప్రజావాక్కు



## ఆడవారి సమస్యలను అర్థం చేసుకోవాలి

ఎంత చదివినా, ఎంత పెద్ద ఉద్యోగాలు వెలగబెడుతున్నా మహిళల మనోభావాలను అర్థం చేసుకోలేని వారు మగవరేనన్నదిమరొకసారి ఋజువయింది.తాను గర్భస్రావం సమస్యతో సతమతమవుతున్నానని, విధులకు హాజరు కాలేనని మధ్యప్రదేశ్ సివిల్ కోర్టు మహిళా న్యాయమూర్తి అభ్యర్థించినా విధినిర్వహణలోపభూయిష్టంగా ఉన్నదని, ఆరాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఆ మహిళను విధుల నుండి తొలగించడం జరిగింది. దీనిని సుమోటో కేసుగా సుప్రీంకోర్టు స్వీకరించి న్యాయమూర్తి బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తిని మందలించడం జరిగింది. ఆడవారు బహిరంగంగా చెప్పుకోలేని సమస్యలను మగవారు అర్థం చేసుకోవాలని, పురుషులకు కూడా నెలసరి వస్తే ఎంత బాధాకరమో తెలుస్తుందని అన్నారు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## ఆర్గానిక్ వ్యవసాయమే మేలు

నిజమే ఆర్గానిక్ వ్యవసాయం కోసం కేంద్ర ప్రభుత్వ మంత్రి మండలి ఆమోదం తెలపడం ప్రజాబాహుళ్యంలో కూడా ఆమోదించదగిందే ఆహ్వానించదగిందే అయితే ఒక్కసారి కాకుండా పాయిలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టడం రైతులకు అవగాహన కార్యక్రమాలుచేపట్టడం ప్రాణావసరం.అంత మాత్రమే కాదు దానికి సాంకేతికత అద్దడం ముఖ్యమే అంతమాత్రమే కాదు సుభాష్ పాలేకర్ , వందన శివ లాంటి వారి మేధావితనాన్ని అద్దడంముఖ్యం కేంద్రమే తెచ్చిన బ్లాక్ కార్యక్రమం ద్వారామండలం యూనిట్‌గా రైతు సంఘాల ఎంపిక చేయదంద్వారాఈకార్యక్రమం పైలెట్ ప్రాజెక్ట్‌గాఅమలు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## పేదలకు వరం

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది.ఇది ఎంతోగొప్ప నిర్ణయం. ముఖ్యంగా పేద బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల ఎంతో మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్య సంరక్షణకు, అన్ని విధాల ప్రభుత్వ పథకాలకు కూడా ఈ డిజిటల్ కార్డు ఉపకరించడం హర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలా చూడాలి.

- పి.సురేష్‌కుమార్, వరంగల్ జిల్లా

## పవన్ కళ్యాణ్ చొరవ చూపాలి!

గత వైకాపా ప్రభుత్వం సెకి సంస్థ తో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం,లోపభూయిష్టంగానూ,రాష్ట్రానికి నష్టదాయకంగానూ ఉంది.ఆ ఒప్పందంలో భారీఅవినీతి చోటు చేసుకున్నట్లు కచ్చితమైన ఆధారాలతోఅమెరికా న్యాయస్థానంలో ఇప్పటికే కేసు దాఖలైంది.అసలు ఒప్పందమే మోసపూరితమైనప్పుడు రద్దుచేసుకుంటే షరతుల ప్రకారం భారీ పరిహారం చెల్లించాలన్న నిబంధన కూడా మోసపూరితమే!ఈ నేపథ్యంలో,రాష్ట్ర పాలకులు మరింత ఆలస్యంచేయకుండా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒప్పందాన్ని రద్దు చేయాలి.ఇందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,రాష్ట్ర బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్రంపై అనవసర భారం పడకుండా చూడాలి.కేంద్ర పెద్దల ఒత్తిడికి తల ఒగ్గి కాలయాపన చేస్తే ప్రజావిశ్వాసం కోల్పోవడంఖాయం! ఈఅంశం నేతల విశ్వసనీయతకు అగ్నిపరీక్ష అనడంలో అతిశయోక్తి లేదు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## అభిమానం సినిమా వరకే..

ఇటీవల సినిమాల విరాభిమానం ఎక్కువైంది. ఇది ఒక్కోసారి ప్రాణాల మీదకు కూడా తెస్తుంది. తమ అభిమాన నటుడి కొత్త సినిమా చూడాలనే తపనతో హైదరాబాదు సినీమా హాల్‌లో తీవ్ర తొక్కిసలాట జరిగింది. అందులో ఒకరు అక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఎందుకు ఇంత అతిచేయడం. దీనివల్ల ప్రజలకు అభిమానులకు ఎమ్మనా లాభమా? భారీ టిక్కెట్ ధర పెట్టీ సినిమాకు పోకపోతే ఏం. మొదటి ఆటకు సినిమా చూడాలని తపనతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇప్పుడు దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు. పోయిన ప్రాణాలను తిరిగి రావు. కావునా అభిమానులు కూడా కాస్త ఆలోచించాలి.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## డబుల్ బెడ్‌రూమ్‌లను పంపిణీ చేయాలి

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా గతప్రభుత్వం కట్టిన డబ్బుల్ బెడ్ రూమ్స్ ఇంతవరకు పంపిణీ చేయలేదు. వాటిలో వేరేవారు అక్రమంగా ఆక్రమించి ఉంటున్నారు,ఆరెపల్లి, కమాన్‌పూర్,చింతకుంట, ఎలాగందుల, బహుపేట,ఖాజీపూర్,వెంటనే లబ్ధిదారులు పంపిణీ చెయ్యాలి. అట్లనే గ్రామాలలో స్ట్రీట్ లైట్స్ వేలగటం లేదు. ఎక్కడి చెత్త అక్కడనే ఉన్నది, దోమలు, కోతుల బెడదా పెరిగింది.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉక్రెయిన్‌కు యుఎస్ తాజాగా బిలియన్ డాలర్ల సాయం

## సాయాన్ని వేగవంతం చేసిన బైడెన్ సర్కార్



**న్యూయార్క్, డిసెంబరు 8:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసేరోజు దగ్గర పడే కొద్దీ బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తోంది. తాజాగా ఉక్రె యిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4 వేల కోట్లు) సాయం చేస్తామని అమె రికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిక్ ప్రకటించారు. ఇప్ప టికే దేశ కాంగ్రెస్ ఆమోదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టక ముందే కీవ్‌కు అందజేసేందుకు తొందర పడు తోంది. 'త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభు త్వం చేతికి వెళుతుంది. వారే ఈ యుద్ధం ఏ మార్గం లో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నే ళ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముం దుకెళ తారని ఆశిస్తున్నాను' అని లాయిడ్ ఆస్టిన్ పేర్కొన్నారు.

ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు.

భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలి యన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటివరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందిం చారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచింది. దీనికితోడు ఉత్తరకొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి.

అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందిం చింది. వీటి సాయంతో తాము రష్యా క్షిప ణులను కూలుస్తున్నట్లు జెలెన్‌స్కీ కూడా ధ్రువీ కరించారు. రెండేళ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడు లకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.

# సిరియా అధ్యక్షుడు అసద్‌పై రష్యా, ఇరాన్‌కు ఆసక్తి లేదు

## అతడి పని ముగిసింది : డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 8:** పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌ను రష్యా, ఇరాన్‌ను కాపాడలేదని అమె రికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన తాజాగా సిరియా లో ప్రభుత్వ పతనంపై సోషల్ మీడియా ట్రూత్ లో స్పందించారు. 'అసద్ వెళ్లిపోయారు. ఆయన దేశం నుంచి పారిపోయారు. ఇన్నాళ్లు రక్షించిన పుతిన్ నేతృత్వంలోని రష్యా కూడా ఆయనపై ఏమాత్రం ఆసక్తి చూపలేదు. సిరియా యుద్ధానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు మాస్కోకు ఎలాంటి కారణం కనిపించలేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం అసలు జరగాల్సింది కాదు.. ఇప్పుడు ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. దీనిలో దాదాపు ఆరు లక్షల మంది సైనికులు గాయపడటమో.. మరణించడమో జరగడమే అసద్‌ను పట్టించుకోక పో వడా నికి కారణం. రష్యా, ఇరాన్ బలహీనంగా ఉన్నాయి. యుద్ధం, చెత్త ఆర్థిక స్థితి, ఇజ్రా యెల్ వరుస విజయాలు దీనికి కా రణం. మరో వైపు జెలె న్‌స్కీ కూడా ఈ పిచ్చి పని ఆపేం దుకు వెంటనే ఓ ఒప్పందం చేసుకోవాలి. ఇప్పటికే నాలుగు లక్షల మంది ఉక్రెయిన్ సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పో యారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి.. చర్చలు మొదలుపెట్టాలి. చాలామంది జీవితాలు వృథా అయ్యాయి..చాలా కుటుంబాలు నాశనమ య్యాయి. ఇదే కొన సాగితే పరిస్థితి మరింత దారుణంగా తరయారవుతుంది నాకు పుతిన్ సంగతి బాగా తెలుసు. తగిన చర్యలు చేపట్టా ల్సిన సమయం ఆసన్నమైంది. చైనా సాయం చేయొచ్చు. ప్రపంచం ఎదురు చూస్తోంది' అనిట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ధర్మమార్గంలో యుద్ధం ముగించాలన్నదే మా అభిమతం

## ట్రంప్,మేక్రాన్‌లతో జరిగిన త్రైపాక్షిక చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు



**వాషింగ్టన్, డిసెంబరు 8:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్‌నేత డొనాల్డ్‌ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మ్యాక్రాన్‌లతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. రష్యా ఉక్రెయిన్‌యుద్ధాన్ని న్యా యమైన మార్గంలో ముగించాలని తామంతా కోరుకుంటున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. భవిష్యత్తులో మూడుదేశాలమధ్య సంబంధాలు సహకారంపై చర్చించినట్లు వెల్లడించారు.ఎలిసీ ప్యాలెస్‌లో డొనాల్డ్‌ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మేక్రాన్‌లతో త్రైపాక్షిక సమా వేశంలో పాల్గొన్నాను. రష్యాతోకొనసాగుతున్న యు ద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. యుద్ధం ముగింపు విషయంలో ట్రంప్ ఎప్పటిలాగే దృఢ నిశ్చ యంతో ఉన్నారని, ఉక్రెయిన్‌లో తిరిగి శాంతిని నెల కొల్పడం ప్రజలభద్రత తదితర అంశాలపై రెండు దేశాల అధినేతలతో చర్చించినట్లు జెలెన్‌స్కీ తెలి పారు. ఉక్రెయిన్‌కు వారి మద్దతు ఉంటుందని, యుద్ధ నివారణకు కృషిచేస్తామని హామీ ఇచ్చా రన్నారు. ఈ సమావేశం నిర్వహించిన మేక్రాన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్‌యుద్ధం త్వరలోనే ముగిసిపోవాలని కోరుకుంటున్నట్లు ట్రంప్ మేక్రాన్‌లు పేర్కొన్నారు. అయితే ఇందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న అంశంపై స్పష్టత రాలేదు. తాను అధికారంలోకి వస్తే రష్యా ఉక్రెయిన్‌యుద్ధాన్ని ముగిసానతనని, మూడో ప్రపంచ యుద్ధం రాకుండాచర్యలు తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. 2019లో అగ్నిప్రమాదానికి గురైన ఫ్రాన్స్‌లోని నోట్రేడామ్ కేథడ్రల్‌ను పునఃప్రారంబించిన నేపథ్యంలో ట్రంప్ ఆకార్యక్రమానికి హాజర య్యారు. ఆదేశధ్యక్షుడు ఇతర నేతలతో సమా వేశం అయ్యారు. అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తొలిపర్యటన ఫ్రాన్స్‌సందర్శించిన ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మేక్రాన్ ఇరుద ేశాల అధ్యక్షులతో చర్చల్లో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నమీబియా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలిగా నెటుంబో



**విండ్‌హాక్(నమీబియా), డిసెంబరు 8:** నమీబియా యొక్క శాసనసమితి సభ్యులుగా శ్వాపో పార్టీకి చెందిన నేత నెటుంబో నాండినైత్వా నమీబియా కొత్త రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆమె ఈ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచే యనున్నారు. 72 ఏళ్ల నాండినైత్వా ప్రస్తుతం ఉపాధ్యక్షురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్ని కల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రమంత్రి ఎన్నికల్లో ఆమె 57 మంది ఓట్లను సాధించి, అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ విధంగా 50 కన్నా ఎక్కువ ఓట్లు గెలవడం ద్వారా ఆమె విజయాన్ని సాధించారు.ఆమె ఎన్నిక అనంతరం నమీబియాలో ప్రజలు శాంతి మరియు స్థిరత్వాన్ని ఎన్నుకున్నారు" అని ప్రక టించారు. ఆమె ఈ దేశాన్ని శాంతియుతంగా, ప్రజల సంక్షేమానికి అనుగుణంగా నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నమీబియా, దక్షిణ పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న దేశంగా ప్రసిద్ధి. గత కొన్ని దశాబ్దాలుగా ఈ దేశం స్వతంత్రత కోసం పెద్ద పోరాటాలను కొనసాగించింది. నమీబియా ఇటీవల కాలంలో మరింతగా శాంతియుతదేశంగా అభివృద్ధి చెందుతున్నట్లు గుర్తింపు పొందింది. నాండినైత్వా అధ్యక్ష పదవిలో ఉన్నంతకాలం ఈ దేశం మరింత ప్రగతిశీల మార్గంలో కొనసాగాలని చూస్తోంది. శాంతి మరియు స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం, ప్రజల ఆరోగ్యం, ఆర్థిక సంక్షేమానికి కృషి చేయడం ఆమె ముఖ్య లక్ష్యాలని చెపుతున్నారు. ఈ ఎన్నికలతో నమీబియాలోఅనేకమంది మహిళలకు పోటీ చేసే అవకాశాలు మరియు నాయకత్వ స్థాయిలలో ఉన్న అవకాశాలను మరింత పెంచేలా ఉన్నాయి. నమీబియా మహిళా నాయకత్వంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం పెరుగుతుందన్న విశ్వాసం ఆ దేశ ప్రజల్లో ఇపుడిపుడే పెరుగుతోంది. నమీబియా అధనయక్షపదవికి జరిగిన ఎన్నికల్లో ఈసారి నాండి ఎన్‌డైత్వాకు భారీ పోలింగ్ లభించింది. విపక్ష స్వతంత్ర అభ్యర్థి పేట్రియట్స్ ఫర్ ఛేంజ్ పార్టీనుంచి పోటీచేసిన వ్యక్తికి 25.5శాతం మాత్రమే పోల్ అయ్యాయి. ఈ ఎన్నికలను తాము గుర్తించడం లేదని అనేక అవకతవకలు జరిగాయని ఐపిసి ప్రకటించింది. ఖనిజవనరులు పుష్కలంగా ఉన్న దేశం కావడంతో నైరుతి ఆఫ్రికా పీపుల్స్ ఆర్గనైజేషన్(స్వాపో) పార్టీ ఆధ్వర్యంలోఉన్న ఎన్‌డైత్వా మొట్టమొదటి మహిళా అధ్యక్షురా లుగా రికార్డుసాధించారు. 1990లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన తర్వాత మొట్టమొద టిసారి మహిళ అధ్యక్షపదవికిఎనికయ్యారు. గర్భస్రావాలపై ఆమె కఠిన కార్యాచరణ అవలంభిస్తామన్నారు. సుమారు 1.5 మిలియన్ల రిజిస్టరు అయిన ఓటర్లు ఓటుహక్కు వినియో గించుకున్నారు. 77శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలోని ఉత్తర ప్రాంతాలయిన ఓహాంగ్వేనా, ఓముసాటి వంటి ప్రాంతాలు స్వాపోకు మంచి పట్టున్న ప్రాంతాలు. అత్యధిక జనసాంద్రత ఉన్న ఖోమా స్ప్రాంతంలో 67శాతం పోలింగ్ నమోదయింది.

# ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై టియర్‌గ్యాస్

## చలో ఢిల్లీని నిలిపివేసిన రైతు నేతలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** రాజధాని సరిహద్దుల్లోని శంభువద్ద సుమారు 101 మందికిపైగా రైతులు నిరసనలు చేపట్టడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. రోడ్లను మొత్తం స్తంభింపచేసే ప్రయత్నాలను చెదరగొట్టారు. ఒకదశలో వారిపై భాష్పవాయు గోళాలు వదిలారు. కనీసమద్ద తుధరకు చట్టబద్ధత కల్పించాలన్న ఏకైక డిమాండ్‌తో హర్యానా సరిహద్దుల్లోని శంభువద్ద వీరు నిరసన ప్రదర్శనలు హోరెత్తిం చారు. అయితే పోలీసులకు రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో తొమ్మిది మంది రైతులకు తీవ్ర గాయాలు కావడంతోప్రస్తుతం నిరసనను వాయిదా వేసారు. అలాగే ఛలో ఢిల్లీని కూడా ఒకరోజువాయిదావేసినట్లుప్రకటించారు. అంతర్గతంగా సమావేశాలునిర్వహించుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడిం చారు. ఆదివారం మా నిరసనను నిలిపివేయాల నుకున్నామని, అయితే ఆందోళన మాత్రం కొనసాగుతుందని తెలిపారు. తమలో ఒకరైతు పిజిఐఆసుపత్రిలోచేరారని, విషమపరిస్థితుల్లో ఉన్నాడని, మరో తొమ్మిదిమందికి తీవ్ర గాయాల య్యాయన్నారు. అందువల్లనే తాత్కాలికంగా నిలిపివేసామన్నాడు. సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తామని రైతు నేత సర్వన్‌సింగ్ పాంథర్ చెప్పారు.

# స్పీకర్ పదవికి నర్వేకర్ నామినేషన్

**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బిజెపినేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలుచేసారు. ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్‌ఫవార్, బిజెపిరాష్ట్రచీఫ్ చంద్ర శేఖర్ భవాంకులే చంద్రకాంత్‌పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూలు ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏక్‌నాథ్‌షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవిస్ సీఎంగా షిండే,అజిత్‌ఫవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు.

# ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్న కానిస్టేబుళ్లు



**శ్రీనగర్,డిసెంబరు 8:** జమ్ముకాశ్మీర్‌లోని ఉదం పూర్‌లో ఇద్దరు పోలీసులు ఒకరినొకరు కాల్చు కున్నారు. ఈ ఘటనలో మరో పోలీస్ గాయ పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకుని మృతదేహాలను స్వాధీనంచేసుకున్నారు. కేసునమోదు చేసి దర్యా ప్తుప్రారంభించారు.

ఆదివారం ఉదంపూర్‌జిల్లా కేంద్రంలోని కాళీమాత ఆలయం వెలుపల పోలీస్ వ్యాన్‌లో బుల్లెట్ గాయాలతో మృతి చెందిన పోలీసులు మృతదేహాలు కనిపించాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసు బృందం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతోనే ఇద్దరు మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇద్దరిమధ్య కలహాలే కారణమని అనుమా నిస్తున్నారు.

గ్రహంబల్ ప్రాంతంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని ఆతర్వాత ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతో ఇద్దరు మృతిచెందారని మరొకరు గాయపడ్డారని ఎస్సెస్పీ అమోద్ నాగ్‌పురే అన్నారు. డిపార్టు మెంట్ వాహనంలో సోపోర్‌లోని ఎస్టీసీ తల్వా రాకు వెళుతుండగా ఈ ఘటన జరిగిందని ఈ ఘటన వెనుకక నిజానిజాలను తెలుసుకు నేందుకు విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రాథమిక విచా రణలో ఎకె47 రైఫిల్ ఉపయో గించినట్లు తేలింది.

గాయపడ్డ వ్యక్తి సురక్షితంగా ఉన్నాడని, పోస్టుమార్టం కోసం మృతదేహాలు ఉదంపూర్ జీఎంసికి తరలిం చినట్లు చెప్పారు.



## సమిస్తిపూర్ రైల్వే ప్లాట్‌ఫారమ్‌పై కోతుల కొట్లాట

# ఆగిపోయిన పలు రైళ్లు

**పాట్నా, డిసెంబరు 8:** రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారమ్‌పై రెండు కోతుల మధ్య ఫైట్ జరిగింది. రబ్బరు వంటి వస్తువును ఒక కోతి విసిరేసింది. అది కాస్తా విద్యుత్ ఓవర్‌హెడ్ వైర్‌ను తాకింది. ఆ కారణంగా షార్ట్ సర్క్యూట్ కావడంతో పలు రైళ్లు ఆగిపోయాయి. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం సమస్తిపూర్ జంక్షన్ రైల్వే ప్లాట్‌ఫారమ్ నంబరు 4 సమీ పంలో అరటిపండు కోసం రెండు కోతులు కొట్లా డుకున్నాయి. వాటిలో ఒక కోతి రబ్బరు వంటి వస్తువును మరో కోతిపైకి విసిరింది. అయితే ఆ వస్తువు ఓవర్‌హెడ్ వైర్‌ను తాకడంతో షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో విద్యుత్ వైరు తెగి రైలుబోగిపై పడింది. ఈనేపథ్యంలో రైల్వే సిబ్బం ది మరమ్మతులు చేశారు. కాగా, ఈ సం ఘటన వల్ల ప్లాట్‌ఫారమ్ నంబరు 4పై నిలిచి ఉన్న సంపర్క్ క్రాంతిఎక్స్‌ప్రెస్ సుమారు 15 నిమి షాలు ఆలస్యంగా బయలుదేరింది. అలాగే పలు రైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

# విపక్ష కూటమి నేతృత్వానికి మమతాబెనర్జీ సమర్థురాలే

## 'ఇండియా' బ్లాక్ నేతగా శరద్‌పవార్ మద్దతు



**ముంబై, డిసెంబరు 8:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణ మూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్‌పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నా యని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయకురాలు, కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమె ఉంది. ఆమె పార్లమెంట్‌కు పంపిన ఎం పిలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నారు' అని అన్నారు. కాగా, హర్యానా, జమ్ము కాశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేప థ్యంలో మమతాబెనర్జీ దీనిపై ఇటీవల స్పందిం చారు.'ఇండియా' కూటమికి నాయకత్వం వహిం చడానికి సుముఖత వ్యక్తం చేశారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా తనపాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్షఫ్రంట్‌ను నడిపే బాధ్య తను కూడా తాను నిర్వహించగలనని మీడియా తో అన్నారు.

# పెట్రోల్ బంకు ఆఫీస్‌లో దొంగతనం

## చోరికి ముందు దేవుడిని ప్రార్థించిన దొంగ!



**భోపాల్, డిసెంబరు 8:** పెట్రోల్ బంఉ ఆఫీస్‌లోకి ఓ దొంగ చొరబడ్డాడు. అక్కడి పూజా ప్రదేశాన్ని చూసిన అతడు దేవుడిని ప్రార్థించాడు. ఆ తర్వాత లక్షల్లో నగదు దొంగిలించి పారిపోయాడు. ఆ ఆఫీసులోని సిసిటివిలో రికార్డు అయిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మధ్యప్రదేశ్‌లోని మచల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి సుజల్‌పూర్ హైవేపై సోయత్ కలాన్ వద్దపెట్రోల్ బంకు ఆఫీస్‌లోకి ఒక వ్యక్తి చొరపడ్డాడు. లోపలున్న పూజా స్థలాన్ని చూసిన అతడు దేవుళ్ల ముందు ఒంగి ప్రార్థన చేశాడు. ఆ తర్వాత సిసిటివి కెమెరాను గమనించి దానిని ఆఫ్ చేసేందుకు ప్రయత్నించాడు. తర్వాత అక్కడ వెతికి రూ. 1.57 లక్షలు చోరీ చేశారు. కాగా, ఆ దొంగ పారిపోతుండగా పెట్రోల్ బంకు వద్ద నిద్రించిన సిబ్బంది మేల్కొన్నారు. ఆ వ్యక్తిని పట్టుకునేందుకు వెంబడించినా ఫలితం లేకపోయింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘ టనా స్థలంలో ఇనుపరాడ్, చీరను గుర్తించారు. పెట్రోల్ బంకులోని సిసిటివి ఫుటేజ్‌ను పోలీ సులు పరిశీలించారు. దొంగను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# సిఎం ప్రమాణస్వీకార సభలో దొంగల చేతివాటం



**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్రలో మహా యుతి కూటమి నాయకత్వంలోప్రభుత్వం కొలు వుదీరే సమయంలో దొంగలు తమ చేతివాటం చూపించారు. వేల సంఖ్యలో వచ్చిన ప్రజల నుంచి బంగారం, విలువైన వస్తువులు కాజే సారు. ఈ ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. దక్షిణముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో మహారాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులతోకలిపి దాదాపు ఐదువేలమందికిపైగా హాజరయ్యారు. ఈ క్రమం లోనే కొందరు కేటుగాళ్లు దొంగ తనానికి పాల్ప డ్డారు. 13 బంగారు గొలుసులను కాజేసినట్లు తేలింది. కొందరినుంచి సుమారు రూ.12 లక్షలకుపైగా విలువైన వస్తువులు చోరీ చేసారు. మరో మహిళ 20 గ్రాముల నగపోయిందని తెలిపింది. ఈవిధంగా మొత్తం 13 మంది ఫిర్యా దుచేసారు. కేసులునమోదుచేసిన ఆజాద్‌మైదాన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు సిసిటివి ఫుటేజిని పరిశీలి స్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల వెలువడిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతికూటమి 230 స్థానాలతో అఖండ విజయం సాధించింది. అయితే ఈ కార్యక్రమానికి సుమారు నాలుగు వేలమం దికిపైగా పోలీసులను నియమించారు. అయినాకూడా దొంగలు హల్‌చల్‌చేసారంటే పరి స్థితిని అర్థంచేసుకోవచ్చు. బంగారు గొలుసులు, ఫోన్లు, పర్సులు మొత్తం అందినకాడికి దోచేసు కున్నారని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. సిసిటివి ఫుటే జిలను కూడా తనిఖీచేస్తున్నారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు జరగలేదని క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు తెలిపారు.

# ఇవిఎంలపై విపక్షాల ఆరోపణలు అర్థరహితం

## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, డిసెంబరు 8:** మహారాష్ట్రలోని ప్రతిపక్షాలపై డిప్యూటి సీఎం ఏక్‌నాథ్‌షిండే ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈవీఎంలపై చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించకూడదని విమర్శించారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. ఈ వీఎంలపై తప్పుడు సమాచారాన్ని ప్రచారంచేసి ప్రజలకు అవాస్తవాలు చెపుతు న్నారని ముందుగా ఎన్నికల ఫలితాలను అంగీకరించాలని ఒకవేళ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఈవీఎంలపై ఇలాంటి ఆరోపణలుచేస్తారా అని ఓడిపోయారు కాబట్టేప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేస్తున్నారన్నారు. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఓడిపోయామని ప్రతిపక్షాలు అంగీకరించకపతప్పదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మహాయుతి కూట మికి 43.55 శాతం ఓట్లురాగా ఎంవిఎకు 43.71శాతం ఓట్లువచ్చాయి. ప్రతిపక్ష కూటమికి 31సీట్లురాగా అధికార కూటమికి 17 సీట్లు వచ్చాయి. అక్కడ స్కామ్ జరిగినట్లు చెప్పే ధైర్యం ఉందా అన్నారు. కాగా 288 స్థానాలున్న మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమికి 230 సీట్లతో మహాయుతి భారీ విజ యం సాధించింది. ఈ ఫలితాలపై ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగిందని ఎంవిఎ పార్టీలు ఆరో పిస్తున్నాయి. ఫలితాలపై ప్రజల్లో అనుమానాలు న్నాయని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసంలేదని అయినా ఓటువేసారన్నారు. ప్రపంచమంతా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తుంటే భారత్‌లోమాత్రమే ఈవీఎంలు ఎందుకని ప్రశ్నించారు. తాజాగా స్పందించిన షిండే ఈ వ్యాఖ్యలు చేసారు.




# 11,12 తేదీల్లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

## తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానంలోనూ, సామాజిక కార్యక్రమాల్లోనూ, విద్యార్థులకు జీవిత మార్గాలను ఉపదేశించటంలో తిరుపతి ఐఐటి చొరవ చూపుతుంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఈనెల 11,12 తేదుల్లో నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ప్రతిష్టాత్మక గ్రాండ్ పినాలేకు సిద్దమౌతున్నట్లు డైరెక్టర్ ప్రోఫెసర్ సత్యనారాయణ వివరించారు. ఈ ప్రతిష్టాత్మక పినాలేకు తిరుపతి ఐఐటికి కూడ అవకాశం వచ్చిందని ఇది గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ఆవిష్కరణలు,సాంకేతిక పురోగతికి నాయకత్వం వహించటానికి విద్యామంత్రిత్వ శాఖ గుర్తించిన 51నోడల్ కేంద్రాలలో తిరుపతి ఐఐటికూడా ఒకటిగా గుర్తింపబడినట్లు వివరించారు. తిరుపతికి అవకాశం లభించటం గమనిస్తే ఇదో మైలు రాయి అని ఆయన అభివర్ణించారు. హ్యాకథాన్ 2024 ఎలైట్ టీంల కలయికకు సాక్షమివ్వనున్నదని సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. వీటిలో ప్రతి ఒక్కటి దేశ వ్యాప్తంగా ఉన్న ఆరుగురు ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులను కల్గి ఉంటుందన్నారు. వీరు అయుష్ మంత్రిత్వ శాఖ గుర్తించిన నాలుగు క్లిష్టమైన సమ్యల ప్రకటనలకు పరిష్కారం రూపొందించటానికి కఠిన మైన పోటీ ఉంటుందన్నారు.

**కీలక సమావేశంలో తిరుపతి ఐఐటి:** భారత దేశంలోని ప్రముఖ కళాశాలలతో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనేందుకు తిరుపతి ఐఐటికి అవకాశం రావటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమస్య ప్రకటనలు సంప్రదాయ వైద్యం,సంపూర్ణఆరోగ్యం యొక్క డోమైన్‌లోని ఒత్తిడి అవసరాలను ప్రతిబింబిస్తాయని వివరించారు. ఈ రంగాలలో ఆవిష్కరణలను పెంపొందించడంలో ప్రభుత్వం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే టీంలు వారి ఆసాధారణమైన సమస్య-పరిష్కారం నైపుణ్యాలను విన్నూత్న ఆలోచనల కోసం నిశితంగా ఎంపిక చేయబడ్డాయన్నారు. దేశంలోని కొన్ని ప్రకాశంతమైన మనస్సుల ప్రదర్శనకు వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయటం హర్షణీయం అన్నారు. ప్రతి సమస్య ప్రకటనపై విజేతలకు భారత ప్రభుత్వం నగదు బహుమతులను అందించి సత్కరిస్తుందన్నారు. యువతలో పరిశోధన మరియు అభివృద్ధి,సంస్కృతిని ప్రోత్సహించటంలో ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. ఈ గ్రాండ్‌పినాలె భారత దేశ విద్యార్థుల చాతుర్యాన్ని ప్రదర్శించటానికి వేదికగా మాత్రమే కాకుండా దేశ పురోగతిపై అర్థవంతమై ప్రభావాన్ని చూపటానికి సిద్దంగా ఉందన్నారు.

కొత్తతరం ఇంజనీర్లు, వ్యవస్తాపకులు పెంపొందించటంలో తిరుపతి ఐఐటి ముందంజలో ఉందని డైరెక్టర్ సత్యనా రాయణ అభిప్రాయపడ్డారు.స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ఆవిష్కరణల శక్తి ద్వారా స్వాలంబన భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుందని డైరెక్టర్ సత్యనారాయణ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.



శివయ్యను దర్శించుకునేందుకు వేచి ఉన్న భక్తులు

# తుఫాన్ హెచ్చరికలను లెక్క చేయని శివభక్తులు

## రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఓ వైపు వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలను జారి చేస్తున్నా శివభక్తులు లెక్క చేయక తండోపతండాలుగా కదలి వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 30వేల మంది భక్తులు హాజరయ్యారు. నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా 120 అభిషేకాలు జరిగినట్లు ఆలయాధికారులు రికార్డుప్రకారం ప్రకటించారు. భక్తుల రాకతో సన్నిధివీధిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. ప్రవేశ నాలుగవ గేటు పక్కనే ఆటోలు, కార్లు అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసినా పట్టించుకునే దిక్కులేదు. ఇక ఇక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్న సెక్యూరిటి సిబ్బంది కానీ హోంగార్డులు కానీ ఆటోలను నియంత్రించలేకపోయారు.దాంతో ట్రాపిక్ గంటల కొద్ది నిలబడిపోయింది.

**శివనామస్మరణతో పునీతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.ఓ ఇటీవల ఫెంగలాన్ తుఫానుతో రాష్ట్రంలోనూ, తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురిసాయి.మరో వైపు ఈ నెల 11నుంచి మరో తుఫాను ముప్పు పొంచి ఉందని వాతావారణ శాఖ హెచ్చరికలు అయితే దానిని కూడా లెక్కచేయక భక్తులు తండోతండాలుగా కదలి వచ్చారు.ఆలయంలో ఎటుచూసినా జనమే జనం అన్నట్లు మారింది పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి శని, ఆది,సోమవారాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. చెన్నై నుంచి తండోపతండాలుగా భక్తులు కదలివచ్చారు. పలువురు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడంతో ఆలయం భక్తుల సందడితో నిండిపోయింది. శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం రాహుకాల సమయంలో అధికసంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కోరిన భక్తులందరికి అభిషేకాల సేవలందించటానికి అధికారులు చొరవ చూపారు.

**కిక్కిరిసిన జనసందోహం:** ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం,, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,హర హర మహాదేవ శంభోశంకరా అంటూ దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీని గమనించిన ఇఒ వి.కె సాగర్‌బాబు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకున్నారు. ఇక వచ్చిన భక్తులవాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేశారు.

కాంట్రాక్టర్లు సొమ్ములు వసూలు చేసుకుంటున్నారు కానీ వవాహనాలకు కనీసం నీడ కల్పించటం లేదు. వీధులే వారికి పార్కింగ్ మారుతుంది. సన్నిధివీధి, జలవినాయక బ్రిడ్జిపై వచ్చిన భక్తులు వాహనాల పార్కింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దేవస్థానం అధికారులు ఏడాదికి కోట్లు పార్కింగ్‌ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. కానీ వాహనాల పార్కింగ్‌కు సరైన స్థలం లేదు.

# మంచు ఫ్యామిలీలో అంతుబట్టని అంతర్గత కలహాలు

## పరసర్పం దాడులంటూ పెద్దఎత్తున ప్రచారం

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కుటుంబంలో విభేదాలు అంటూ ఆదివారం ఉదయం నుండి సోషల్ మీడి యాలో విపరీతంగా ప్రచారం జరిగింది. ఈ విషయం గురించి వార్తలు వైరల్ కావడంతో మంచు మోహన్‌బాబు వైపు నుండి మధ్యాహ్నాం ఒక నోట్ విడుదల చేశారు. ఎలాంటి గొడవలు జరగలేదని, కేవలం అపోహలు మాత్ర మేనని, నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలు ప్రసారం చేయవద్దన్నారు. అయితే మోహన్‌బాబు కుమారుడు తనపై దాడి చేశారని 100కు కాల్ చేశా రని పోలీసులు అంతర్గతంగా నిర్ధారించారు. దీనికి బలం చేకూరుస్తూ మంచు మనోజ్ దంపతులు జూబ్లీహిల్స్‌లోని ఓ ఆసుపత్రికి కట్లతో తన భార్యతో కలసి వచ్చిన దృశ్యాలు బయటకువచ్చాయి. ఈ విషయం గురించి పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్నా మోహన్‌బాబు కుటుంబం నుంచి కానీ, మనోజ్‌వైపు నుండి కానీ ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. ఇటు పోలీ సులు కూడా ఈ విషయంలో మౌనం వహించారు. కాగా గత కొంతకాలంగా తండ్రీకొడుకుల మధ్య ఆస్తుల విషయంలో గొడవలు తీవ్రస్థాయిలో జరుగుతున్నట్లు ఫిలింనగర్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వారిరువురు నోరు తెరిచి మాట్లాడితే కానీ నిజానిజాలు బయటపడవు. అప్పటివరకు ఈ ఊహాగానాలు రకరకాలుగా జరుగుతూనే ఉంటాయి.

# వీనులవిందుగా సాగిన కృష్ణవేణి సంగీత నీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కేంద్ర పర్యాటక శాఖ సంయుక్తంగా నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం ఆదివారం దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాత్రసంగీత కళాకారులు పాల్గొన్నారు. విజయవాడ కళాకారుల త్యాగజార పంచరత్న కీర్తనల ఆలాపన, కర్నాటక సంగీత గానామృతం ఈ ఉత్సవంలో భక్తులను ఆద్యంతం అలరించింది. అలనాటి మేటి ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలను ఉద్దండులైన సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోపూరి గౌరీనాథ్, పోపూరి గాయత్రి, విష్ణుబొట్ల కృష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బృందం కీర్తనల ఆలాపనలతో భక్తులకు కర్ణామృతాన్ని పంచారు. ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ఈ కార్యక్రమం ద్వారా మరోమారు భక్తులకు అందిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులను ఘనంగా సన్మానించి దుర్గమ్మవారి చిత్రపటం,






గానామృత ఝరితో మైమరపిస్తున్న సంగీత విద్వాంసులు, విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

ప్రసాదాలు అందించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మఆలయంలో జరిగే నిత్యాన్నదానపథకానికి ఏలూరుకు చెందిన అముజూరి సత్యవాణి రు.1లక్షను విరాళంగా ఆదివారం అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మకు ఆదివారం విజయవాడకు చెందిన రాజేశ్వరి నృత్యనికేతన్ నాట్యాచార్యులు ఆర్ఎస్‌వై రాజేశ్వరి నేతృత్వంలో తిలోత్తమబాయి, లక్ష్మిచైత్ర, తనుశ్రీ, రిషిత, ఉషారాణి, పియూష, హస్విక, హర్షప్రియ, భవానీ తదితర 15 మంది కళాకారులు అల రింపు, వినాయకకౌతం, దశావతారములు, థిల్లానా, సంధ్యసమయం, వేణుగానరవంబు, ముద్దు గారే యశోధ, జయజగధ్ జననీ తదితర అంశాలకు నృత్యప్రతిభను ప్రదర్శించి ఆహుతుల మన్నన లందుకున్నారు.

కళాకారులకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.



# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాకుంటే చరిత్రహీనుడు కానున్న కెసిఆర్

**పదేళ్లలో ఏంచేశారని మాపై బిఆర్ఎస్ చార్జ్‌షీటు**

**మోడీని, బిజెపి హామీలపై కేంద్రమంత్రులను నిలదీయాలి**

**రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ విగ్రహావిష్కరణకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రాకుంటే చరిత్రహీనుడిగా మిగిలిపోతా రంటూ రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చ రించారు. ఆదివారం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో ఏర్పాట్లను ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. సభప్రాంగణం మొత్తం కలియతిరిగి పరిశీలించి అధికా రులకు పలు సూచనలు కొమటిరెడ్డి చేశారు. వేదికపై ప్రజాప్రతినిధులు అందరు కూర్చునేలా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు.సభకు వచ్చేవారికి ముఖ్యంగా మహిళలకు ఎటువంటి అసౌకర్యం వుండకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.సచివాలయం భద్రతా సిబ్బంది పోలీసులు సమన్వయంతో పని చేయాలని సందర్శకుల రాకపోకలను ఏలాంటి ఇబ్బందులు లేకుండా నియంత్రణ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బం దులు వారికి కలుగకుండా చూడాలని ఆయన పోలీ సులను కోరారు. అనంతరం ఆయన చాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్‌చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు రావాలని అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించామని మంత్రి కొమటిరెడ్డి వివరించారు. తెలంగాణపై, తెలంగాణతల్లిపై ప్రేమ ఉన్నవారు ప్రతిఒక్కరు వస్తారని ఆయన తెలిపారు. నిజమైన తెలంగాణ వాదులు ఎవరో తెలిసే వేదిక ఇది అని ఆయన అన్నారు. తెలంగాణ విగ్రహావిష్కరణకు రానివారంత తెలంగాణ ద్రోహులే అని ఆయన సిద్దాంతీకరించారు.త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తాం అని కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీకాంతచారి చావునోట్లో తలపెట్టిచని పోతే కెసిఆర్ మాత్రం ఎట్ల బయటపడ్డారో ప్రజలందరికి తెలుసని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు, కెటిఆర్‌లది రాజకీయ ఉనికి కోసం చేసే పోరాటం అని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షపాత్ర పోషించడంలో వారు విఫలమైనారని ఆయన విమర్శించారు.

హరీశ్‌రావు కెటిఆర్ గురించి మాట్లాడడం అనవసరం అని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించా ఇక నేను కూడా మాట్లాడను అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి కాంరగెస్ పాలనపై చార్జ్‌షీట్ వేసేంద నైతికత లేదని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని అలా చేయకపోతే తలనర్కుకుంటానని ఒక్కటికాదు వందలసార్లు చెప్పికూడా ఆయన ఏవీ ఆచరించలేదని అటువంటి అప్పుడు ఎందుకు చార్జ్‌షీటు వేస్తున్నట్లు అని మంత్రి వెంకటరెడ్డి ప్రశినంచారు. బిజెపి పార్టీకి కూడా కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే స్థాయి ఉందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌కుమార్‌లు ముందుగా గత సంవత్సరకాలంలో ప్రతికూల పరిస్థితిలో కూడా మేం చేసిన అభివృద్ధి,ప్రభుత్వశాఖలలో ఉద్యోగకల్పనను చూడాలని ఆయన సూచించారు. బిజెపి 2014లో అధికారంలోకి రాగానే నల్లధనం తీసుకొచ్చి ప్రతి వ్యక్తి అకౌంట్లో 15లక్షల రూపాయలు జమచేస్తామని చెప్పి 11ఏళ్ళగా ఎందుకు చేయలేదో వివరణ ఇచ్చుకొని మాపై విమర్శలు చేయాలని ఆయన సూచించారు. బిజెపి ఇచ్చిన పలు హామీలు, రాష్ట్రపునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం తెలంగాణకు ఇవ్వాల్సిన అనేక అభివృద్ధి ప్రాజెక్టుల గురించి మోడీని కేంద్ర మంత్రులు బండిసంజయ్, కిషన్‌రెడ్డిలు ప్రశ్నించాలని కొమటిరెడ్డివెంకటరెడ్డి హితవు చెప్పారు.

# సిరియా అధ్యక్షుడు

>> వ్యతిరేక దిశలోకి తిరిగిప్రయాణించడం మొదలై తర్వాత ఫ్లైట్‌రాడార్‌మ్యాప్‌నుంచి కనిపించకుండాపోయినట్లు తేలింది. అయితే సిరియా అధికారులు మాత్రం ధృవీకరించడంలేదు. జామింగ్, ట్రాకింగ్, ఎర్ర, లేదా కూల్చివేసినా ప్రమాదానికి గురైనా ఇలా జరగుతుందని చెపుతున్నారు. ఇదిలా ఉంటే సిరియా ఆర్మీ కమాండ్ ఇప్పటికే అధ్యక్షుడు అసద్ శకం ముగిసిందని తమ ఆఫీసర్లకు సమాచారం అందించారు. సిరియా ప్రధాన ప్రతిపక్షం హది అల్ బహ్ర కూడా దేశరాజధాని అసద్‌నుంచి విముక్తిపొందిందని తెలిపింది. 50 ఏళ్ల అణిచివేత, 13 ఏళ్ల నేరాలు దౌర్జన్యాలు సుదీర్ఘకాలం పాటు అవస్థలు యుద్ధం ఆక్రమిత సేనల నియంత్రణ నేటితో ముగిసాయని ప్రకటించారు. ఇక సిరియాలో కొత్తశకం మొదలయిందన్న సోషల్‌మీడియా పోస్టులు పెరిగిపోయాయి. 2000వ సంవత్సరంనుంచి దేశాన్ని పాలించిన ఆయన దేశాన్ని వదిలిపారిపోయాడు. 1971లో ఆయన తండ్రి హాఫెజ్ అల్‌అసద్‌పాలనతోకలిపి సుమారు ఆరుదశాబ్దాలు ఉక్కుపిడికిలితో పాలించిన అసద్‌ల కుటుంబ పాలనకు తెరపడింది. అరబ్ వసంతం ప్రభావంతో 2011లో తిరుగుబాటు వచ్చింది. సిరియాలో అంతర్యుద్ధం జరిగింది. తుర్కియే, ఇరాన్,అమెరికా, సౌదీ అరేబియా,ఖతార్, హెజ్‌బొల్లాలు రంగప్రవేశంచేసాయి. దీనితో ఘర్షణలు మరింత ముదిరాయి. 2015లో అసద్ పదవీచ్యుతివరకూ వచ్చాడు. ఆయన షియావర్గం అల్లవీట్‌కు చెందిన వ్యక్తిఇ. 12శాతం జనాభా ఉంది. బషర్ షియా వర్గం కావడంతో ఇరాన్‌రంగంలోకి దిగి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాను దించింది. రష్యన్‌వాయుసేన రంగంలోకి దిగి తిరుగుబాటుదారుల కేంద్రాలపై దాడులుచేయడంతో వెనక్కుతగ్గారు. అసద్‌పెద్దన్న బషీర్ రాజకీయ వారసుడని భావించారు. అయితే 1994లో బషీర్‌రోడ్డుప్రమాదంలో చనిపోయాడు. లండన్‌లో డాక్టర్ అయిన బషర్ దేశానికి వచ్చి అధ్యక్షుడుగా ఉన్న తండ్రి మరణించడంతో బషర్‌ను తదుపరి అధ్యక్షుడుగా ప్రకటించారు. బషర్‌కు 34 ఏళ్లేకావడంతో ఆయన కోసం ప్రత్యేకించి చట్టాన్ని కూడా సడలించారు. బషర్‌ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలు దేశానికి నష్టంగా మారాయి. ద్రవ్యోల్బణంపెరిగింది. 2011లో పెద్ద ఎత్తున ఉద్యమయాలులేచినా ఉక్కుపాదంతో అణిచివేసారు. దీనితో పౌరయుద్ధం అంతర్యుద్ధం పెచ్చుమీరింది. పదిలక్షలకుపైగా ప్రజలు బలైయిపోయారు. లక్షలమంది వలసలు వెళ్లారు. ఇప్పటికిప్పుడు సిరియా పునర్నిర్మాణం కష్టమే. నగరాలు పట్టణాలు గ్రామాలు దాదాపు 70శాతం ఘర్షణలతో స్మశానంగా మారాయి. కొత్తగా అధికారం చేపట్టేవారు జాతుల ఘర్షణలు నివారించాలి. అతివాదులు అధికారంలోకి వస్తే పశ్చిమదేశాలు సహకారం ఉండదు. అంతేకాకుండా దేశ పునర్నిర్మాణానికి లక్షలకోట్ల డాలర్లు కావాలి. అరబ్‌దేశాలు అందించేస హకారంతోపాటు అభివృద్ధిచెందిన దేశాలు చేయూతనివ్వాలి. ఏంజరుగుతుందో కాలమే సమాధానం చెపుతుందన్న అంచనాలున్నాయి.

# ప్రభుత్వ అసమర్థతకు ఆర్ఒబి నిదర్శనం

**అధికారులతో చర్చించి వంతెన పూర్తి చేయిస్తాం**

**మల్కాజ్‌గిరి ఎంపి ఈటల**

**ఘట్‌కేసర్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు అసంపూర్తిగా ఉండటం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శ నమని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఘట్ కేసర్‌లో రైల్వే వంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరా హారదీక్షలు 8వ రోజుకు చేరుకుంది. జెఎసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు కూర్చొని నిరసన తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేరుకొని దీక్ష శిభిరాని సందర్శించి దీక్ష చేస్తున్న నాయ కులతో చర్చించిన అనంతరం వారికి నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, నాయకులు సోమసాని రమేశ్, చుక్కల రవిశంకర్, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, మెడబొయిన నరేశ్, ఉదయ్ కుమార్, నాని, సుమిత్, ప్రతాప్‌లు దీక్షలో కూర్చుకున్నారు. ఈసందర్భంగా ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇక్కడ ఆర్ఒబీ పనులు పూర్తి కాకపోవడం ఎక్కడ చూడలేదనా ్నరు. వంతెన మంజూరు చేయాలని నిరాహరదీక్షలు చేస్తారు గాని పూర్తి చేయాలని దీక్షలు చేయడం ఎక్కడ చూడలేదని అన్నారు. పాలకుల తప్పుడు విధానాల కారణంగా దాదాపు రూ.2 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్‌కు అందకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శిం చారు. జమ్మికుంటలో రైల్వే వంతెన మంజూరు చేసినప్పుడు ఘట్‌కేసర్ ఆర్ఓబీ కూడాకి నిధులు కేటాయించారని జమ్మికుంటలో కొన్ని సంవత్స రాల క్రితమే వంతెన పూర్తి చేశారని ఇక్కడ మాత్రం ప్రభుత్వాలు మారినా వంతెన పూర్తి కాకపోవడంతో రైల్వేగేటుతో ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

రైల్వేట్రాక్‌పై కేంద్ర రైల్వేశాఖ కొన్ని సంవత్సరాల క్రితమే వంతెన పూర్తి చేసిందని ఇరువైపులా వంతెన పనులు చేయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, బాధితులకు నష్టపరిహారం చెల్లించడంలో, న్యాయపరమైన అడ్డంకులు తొలగించే ప్రక్రియల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. ఆర్అండ్‌బి, రెవెన్యూశాఖల అధికారులతో చర్చించి వంతెన పనులు త్వరగా పూర్తి అయ్యేలా తనవంతు కృషి చేస్తామని ఈటల హామీ ఇచ్చారు.




నిరాహారదీక్ష శిభిరంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి రాజేందర్

అంతకుమందు మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సోసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, రిటైర్డ్ హెచ్ఎం బచ్చు మారయ్యగుప్త, నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్త, అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వమే రచయితల లక్ష్యం కావాలి




సభలో ప్రసంగిస్తున్న డా. నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, వేణుగోపాలస్వామి తదితరులు

**ఘనంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, వర్తమాన సందర్భం ప్రధానాంశంగా**

**తెరసం పదేళ్ల సాహిత్య సభలో వక్తలు**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రచ యితల సంఘం తెరసం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు తెలంగాణ అస్తిత్వ సాహిత్యం-వర్తమాన సందర్భం ప్రధానాంశంగా పదేండ్ల సాహిత్య సభలు అర్థవంతంగా ఘనంగా జరిగాయి. తెరసం అధ్యక్షుడు డా. నాళేశ్వరం శంకరం సభాధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ప్రధాన కార్యదర్శి డా. వి.శంకర్ సంఘ పదేళ్ల నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశానికి ఘనపురం దేవేందర్ స్వాగతం పలు కగా ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయుడు పరాంకుశం వేణుగోపాల స్వామి ప్రారంభోప న్యాసంలో ఉద్యమంకాలం నాటి తెలంగాణ సోయి రచయితలకు ఎల్లప్పుడూ ఉండాలని, పాలకులు తెలంగాణ అస్తిత్వ చిహ్నా లకు దూర మవుతున్నప్పుడు తప్పక ప్రశ్నించాలని అన్నారు. విశిష్ట అతిథి ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కాకతీయ తోరణం, బతుకమ్మ, చార్మినార్ మొదలైనవి తొలగించడాన్ని రచయి తలుగా ఖండించాలని అభిప్రాయపడ్డారు. విద్వేష సంస్కృతిని వ్యతి రేకించాలన్నారు. తెలంగాణలోని బహుళ, సామ రస్య సంస్కృతి పెంపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ భాష, జీవితం, సంస్కృతిని మార్కెట్ సరుకుగా మారుస్తున్న ధోరణి నశించాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథి ప్రసిద్ధకవి నికిలేశ్వర్ తెలంగాణ రచయితలకు ప్రగతిశీల దృక్పథం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం తెలంగాణ అస్తిత్వ సాహి త్యం-వర్తమాన సందర్భం అనే అంశంతో మధ్యాహ్నాం జరిగిన సాహిత్య సదస్సులో ఆచార్య సి.కాశీం సాహిత్యం; కొల్లాపురం విమల సంస్కృతి, ఆచార్య బాణాల భుజంగరెడ్డి భాష గురించి ప్రసంగించారు. తెలంగాణ అస్తిత్వమనేది నిరంతర ప్రక్రియని, తెలంగాణ ఉన్నన్ని రోజులు తెలంగాణ జీవితం, సాహిత్యం ఉంటుంది.. ప్రజాస్వామిక, మానవీయ విలువలు కోసం తెలంగాణ రచయితలు కృషియాలని వారు అన్నారు.

తదుపరి తెలంగాణ రచయితల సంఘం తరఫున ప్రచురించిన ఇల్లు కవితా సంకలనం; నిశిత సాహిత్య వ్యాసాలు; పచ్చబొట్టు కవితా సంపుటి, కాలవదారుల్లో పుస్తకాలను ఆవిష్కరించారు. చివరిగా రాత్రి జరిగిన కవిసమ్మేళనంలో ప్రముఖ కవులు చమన్, ఆశారాజు, దాశరాజు రామారావు, కందుకూరి శ్రీరాములు, మోత్కూరు అశోక్‌కుమార్, ధూళిపాల అరుణ, సామిడి జగన్‌రెడ్డి, నెల్లుట్ల రమాదేవి, జి.నరసింహస్వామి, ఎం.కవిత, కొండపల్లి నీహారిక, సిహెచ్.ప్రకాష్, నల్లగొండ రమేష్, దాసరి మోహన్, యరకల యాదయ్య తదితరులు పాల్గొని తమ తమ కవితాగానంతో ఆహుతులను తన్నయుల్ని చేశారు.

# యేడాదిలోనే తెలంగాణ ప్రతిష్టను దిగజార్చిన కాంగ్రెస్

## రేవంత్‌రెడ్డి అపరిపక్వత, అసమర్థత రాష్ట్రాన్ని దెబ్బతీశాయి

### యేడాది పాలనపై ఛార్జ్‌షీట్ విడుదల చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** పదేళ్లలో కేసీఆర్ పెంచిన తెలంగాణ ప్రతిష్టను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే దిగజార్చిందని, ఎడతెగని వేదనతో తిరోగమన రాష్ట్రంగా మార్చారని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతికూల విధానాలతో రాష్ట్రం నష్ట పోయిందని, మార్పు అంటూ ఏదో ఆశించిన ప్రజలు నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఏడాది పాలన ఎడతెగని వంచన పేరిట రూపొందించిన ఈ ఛార్జ్‌షీట్‌ను ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి హరీశ్‌రావుతో పలువురు నేతలు కలిసి విడుదల చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, రాష్ట్ర అభివృద్ధి మసకబారిందని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రజాస్వామ్య పాలన, భావ ప్రకటన స్వేచ్ఛ అన్నారని అందుకు విరుద్ధంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అపహాస్యం పాలైందని హరీశ్‌రావు ఆరోపించారు. పోలీసు కుటుంబాలను పోలీసులతో కొట్టించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని ఎద్దేవా చేశారు. రేవంత్ పాలనను తిట్లు, కొట్లు, ఒట్లు, నోట్లుగా అభివర్ణించారు. ప్రజాదర్బార్‌కు సీఎం ఒక్క రోజు ఐదు నిమిషాలు మాత్రమే వెళ్లారని, సచివాలయంలో సీఎం ఉండే ఆరో అంతస్తుకు ఎవరికీ అనుమతి లేదన్నారు. రేవంత్ రెడ్డి పాలన ప్రతికూల ఆలోచనలు, నిర్ణయాలతో ప్రారంభమైందని, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత లేదని ఆక్షేపించారు. రేవంత్ రెడ్డి అపరిపక్వత, అసమర్థత రాష్ట్రాన్ని దెబ్బతీశాయని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచి అయితే రేవంత్ చెప్పిన మార్పు దేశం ముందు నవ్వుల పాలైందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రోడ్డు ఎక్కని వర్గం అంటూ లేదన్న ఆయన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, రాష్ట్ర అభివృద్ధి మసకబారిందని విమర్శించారు. చిత్తశుద్ధి, స్థిరత్వం లేని పాలనగా పేర్కొన్నారు. ప్రశాంతతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో నేడు అశాంతి, అలజడి నెలకొన్నాయని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని, నేరాలు పెరిగిపోయాయని ఆరోపించారు. చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమై గాంధీభవన్ సూచనల ప్రకారం పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. శాంతి భద్రతల వైఫల్యంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనక్కు పోతున్నారని ఆవేదన చెందారు. రేవంత్ పాలనకు కేసీఆర్ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, కూల్చిన ఇళ్లు తప్ప ఏడాదిలో కట్టిన ఒక్క ఇల్లు కూడా లేదని ఆక్షేపించారు.

కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కానీ, బస్సులు తగ్గించారని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.5 లక్షల కోట్ల అప్పు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.లక్ష కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ఏం చేయకపోతేనే కోటి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందా. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కాలువ, ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా? ఆయన ఏడాదిలో ఆరున్నర లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అన్నారు. అందులో 6500 ఎకరాలకు అయినా నీరిచ్చారా? ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రారంభించిన మూడింటిలో ఒక్క పని అయినా కాంగ్రెస్‌ప్రభుత్వం చేసిందా? అని ప్రశ్నించారు. ఏడాదిలో పాలమూరు రంగారెడ్డిలో తట్టెడు మట్టి కూడా ఎత్తిని రేవంత్‌కు పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత లేదన్నారు. తాము సవాల్ చేస్తే ఆగస్టు 15 వరకు అందరికీ రుణమాఫీ అన్న సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశారని హరీశ్ రావు మండిపడ్డారు. దేవుళ్లను మోసం చేసినందుకే భూకంపం వచ్చిందని కొందరు అంటున్నారని వ్యాఖ్యానించారు. ఇవాళ్టికి కూడా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ చెప్పినట్లే రైతుబంధుకు రాంరాం అయిందని, బోనస్‌ను బోగస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగుల రెక్కల కష్టంతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి వారి రెక్కలు విరిచారని ఎద్దేవా చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అని 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 6000 మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో కాంగ్రెస్ వాళ్లకు మాత్రమే జాబులు కనిపిస్తున్నాయని, గురుకులాలకు రేవంత్ పాలనలో గ్రహణం పట్టిందని అన్నారు. ఏడాది అయినా ఉద్యోగులకు పీఆర్సీ దిక్కే లేదని, కూలిన ఇళ్లకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ పేరిట లంకె బిందెలు వెతుకుతున్నారని, అదో మూటలు వెనకేసుకునే పథకంగా అభివర్ణించారు. తన వైఫల్యాలను ప్రతిపక్షాల కుట్ర అని రేవంత్ రెడ్డి దృష్టి మరలుస్తున్నారని అజ్ఞానాన్ని బయటపెట్టుకొని ముఖ్యమంత్రి పదవిని నవ్వులపాలు చేస్తున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తిట్లు చూస్తుంటే దుర్భాషా దురంధరుడుగా నామకరణం చేయవచ్చని ఆరోపించారు. పురోగమన రాష్ట్రాన్ని తిరోగమన రాష్ట్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని, కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పెరిగితే, రేవంత్ పాలనలో ఇరిటేషన్ పెరిగిందని పేర్కొన్నారు.

## రెవెన్యూ శాఖ పునరుద్ధరణలో భాగమవుదాం

### తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సంతోషకరమని ఈ ప్రయత్నంలో రెవెన్యూ ఉద్యోగులంతా భాగస్వాములం అవుతామని తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను ఎత్తేయడం వల్ల మొత్తం రెవెన్యూ వ్యవస్థనే నిర్వీర్యమైందని వీఆర్ఏ, వీఆర్‌వోలను తీసేయడం వల్ల లగచర్ల వంటి ఘటలను జరిగే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించడానికి ప్రభు త్వం ప్రయత్నిస్తుండటం స్వాగతించాల్సిన విషయమని పేర్కొన్నారు. గ్రామానికో రెవెన్యూ అధికారిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రెవెన్యూ సమస్యలు పరిష్కారమయ్యే వ్యవస్థను, అప్పీల్ వ్యవస్థను తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించడం ఆహ్వానించాల్సిన అంశమని పేర్కొన్నారు. కొత్త ఆర్‌వోఆర్ చట్టం అమలు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామని అన్నారు. కాగా, ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిక్షం, కోశాధికారిగా మల్లేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సుజాత చౌహాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాణాల వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్తను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## గుల్బర్గా ఎంపి రాధాకృష్ణతో

### గౌడ సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా లోక్‌సభ సభ్యుడు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అల్లుడు రాధాకృష్ణను తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధులు కలుసుకున్నారు. ఆదివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో సమన్వయ కమిటి ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, నాగ భూషణను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కల్లుగీత వృత్తి, బిసి కులగణన, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి తదితర అంశాలపై ఆయనతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించినందుకు ఏఐసీసీ నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఎసిపి ఎల్.రమేష్‌కుమార్

## సంధ్య థియేటర్ ఘటనలో ముగ్గురు అరెస్ట్

### బాధ్యులందరిపైనా చర్యలు తీసుకుంటాం

### మెరుగుపడుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం: చిక్కడపల్లి ఎసిపి ఎల్.రమేష్‌కుమార్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఈనెల 4న పుష్ప-2 ప్రీమియం షో సందర్భంగా సంధ్య 70 ఎంఎం లో జరిగిన ఘటనలో ముగ్గురు నిందితులను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. ప్రీమియం షో సందర్భంగా ప్రేక్షకులు ఒక్కసారిగా హీరోను చూసేందుకు గుమిగూడటంతో ఊపిరి ఆడక రేవతి అనే మహిళ మృతి చెందటం, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడటం విచారకరమని అన్నారు. ప్రీమియం షోను, హీరోను చూసేందుకు వచ్చే ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించకుండా ఒక మహిళ మృతికి, ఒక బాబు తీవ్ర అస్వస్తతకు కారణమైన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా థియేటర్ యజమానుల్లో ఒకరైన ఎం. సందీప్ (37), మేనేజర్ ఎం.నాగరాజు(51), లోయర్ బాల్కని, అప్పర్ బాల్కనీ ఇన్‌చార్జి గంధకం విజయ్ చందర్(53)లను శనివారం అరెస్ట్ చేసి, కోర్టు ముందు హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించామని వివరించారు. థియేటర్ యజమానుల్లో మిగతా ఏడుగురిపై కూడా కేసు నమోదు చేశామని, చట్ట ప్రకారం ఈ ఘటనకు బాద్యులయిన వారందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

థియేటర్‌లో ఆరోజు తొక్కిసలాట జరగలేదని, కేవలం క్రౌడ్ ఎక్కువగా ఉన్నందువల్ల, ఊపిరి ఆడక ఆమె మృతి చెందిందని, బాబు కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని అన్నారు. మహిళ, బాబు పడిపోయారనే సమాచారం అందుకున్న మా పోలీసులు అప్రమత్తమై, బాబుతో పాటు మహిళను కూడా రక్షించేందుకు ఎంతో శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయిందని విచారం వ్యక్తంచేశారు. హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ కోలుకుంటున్నాడని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జి అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోనియమ్మ ఆశయాలకు అనుగుణంగా

## ముఖ్యమంత్రి రేవంత్ పాలన

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** అసాధ్యం అనుకున్న తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కేవలం సోనియా గాంధీ వల్లనే సాధ్యమైందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం రాసిన మదర్ ఆఫ్ ద సాయిల్ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆమె చూపిన సంకల్పం, పట్టుదల అనన్య సామాన్యమైనవని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు సోనియా గాంధీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఉద్యమ సమయంలో ఎదురైన సవాళ్లను, ఆటుపోట్లను పార్టీగా తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ తన అనుభవాలను పంచుకున్నారు. పుస్తక రచయిత పురుషోత్తం మాట్లాడుతూ తన పుస్తకం సోనియాగాంధీకి మాత్రమే కాకుండా కోట్లాది మంది ప్రజలకు అంకితమని పేర్కొన్నారు. ఈ పుస్తకానికి పరిశోధనతోపాటు సున్నితమైన రచనాశైలి ప్రధాన ఆకర్షణగా నిలిచిందని చెప్పారు.

## పేరుకే ప్రజాపాలన.. నడిచేదంతా కార్పొరేట్ పాలన

### 27న అమరవీరుల స్తూపం దగ్గర ఆమరణ దీక్ష : మాజీ సర్పంచ్‌ల జెఏసి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో పేరుకే ప్రజా పాలన, నడిచేదంతా కార్పొరేట్ పాలనగా ఉందని తెలంగాణ మాజీ సర్పంచ్‌ల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో పల్లె బాట కార్యక్రమం చేపట్టి ప్రజల మధ్యకు వెళుతామన్నారు.

9వ తేదీ నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాలలో సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లుల అంశంపై మాట్లాడాలని ప్రతిపక్ష నాయకులందరికీ వినతిపత్రాలు ఇచ్చామన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తలేనందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులను ఏకంచేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు కూడగట్టుకొని ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలలో సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పల్లెబాట కార్యక్రమం చేపట్టి సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై, ఆరు గ్యారెంటీ లపై ఎండ ఎండగడతామని హెచ్చరించారు. అయినా ఈ ప్రభుత్వంలో స్పందన రాకపోతే ఈ నెల 27న అమరవీరుల స్తూపం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని తెలియజేశామన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ, డిసెంబరు 8, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లతో కలసి అమృత్ పథకం నిదుల క్రింద అంచనా రూ.25.58కోట్లు మహిళా సాధికారిక ఇందిరమ్మ క్యాంటిన్ ప్రారంబోత్సవం, మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగాణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా రూ.5లక్షలు, అబ్బాయిపాలెంలో మోడల్ అంగన్వాడి కేంద్రం ప్రారంభం, ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతుబంధు పథకాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పండిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5లక్షల రుణ సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం ఆహర్నిశలు కృషిచేస్తుందన్నారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, మరియన్న, జయశ్రీ, గణేష్, ధనమ్మ, తహాశీల్దారు సైదులు, సిడిపిఓ ఎల్లమ్మ, ఎపివో రాములు, మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాల్లో వాయుసేన ప్రదర్శన అద్భుత ఘట్టం

### దేశభక్తి, ధైర్యసాహసాలు నిబద్ధతకు వైమానిక దళం ప్రతీక

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** అంకిత భావంతో దేశసరిహద్దులలో భారత వాయుసేన అందిస్తున్న సేవలు అనిర్వచనీయమైనవవ అని రాష్ట్ర నీటిపారుదలశాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ట్యాంక్‌బండ్‌పై ఎరోబాటిక్ బృందం వైమానిక ప్రదర్శన సందర్భంగా కెప్టెన్ అజయ్ సారథితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సవాళ్లు ప్రతిసవాళ్లు ఎదుర్కోవడంలో వారు పోషిస్తున్న పాత్ర వర్తమానానికి స్పూర్తిదాయంగా నిలుస్తాయన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం టాంక్ బండ్‌పై వాయుసేన సూర్యకిరణ్ ఎరోబాటిక్ బృందం ప్రదర్శన అద్భుతఘట్టం అని ఆయన అభివర్ణించారు. భారత వాయుసేన సూర్య కిరణ్ బృందం సేవలు వర్తమాననికి స్పూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. వాయుసేన చూపే దేశభక్తి ధైర్యం నిబ్దత అజరామరం అన్నారు. భారత వాయుసేన యుద్ధ విమానాల పైలెట్‌గా పనిచేసిన ఉద్విగ్నక్షణాలను ఆయన ఈసందర్భంగా పంచుకున్నారు. పాకిస్థాన్, చైనా సరి హద్దులలో మిగ్-21, మిగ్-23 నడుపుతూ దేశం కోసం పనిచేశామని అన్నారు. 2019-23వరకు పార్ల మెంటరీ కమిటీలో ఉంటూ రక్షణశాఖ సిబ్బంది సంక్షేమంకోసం పదవీ విరమణ పొందిన వారి సంక్షేమం కోసం కృషిచేసానని తెలిపారు. ధైర్యం ఖచితత్వంనిష్టతో కూడిన మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి భారత వాయుసేన ధృఢ సంకల్పా నికి ఐకాన్ అని అజయ్‌సారథి అభివర్ణించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పూర్తిదాయకం అని సూర్యకిరన్ ఎరోబాటిక్ బృందం కొనియాడారు.

# సింగరేణిలో భూకంప భయం

### బిక్కుబిక్కుమంటున్న కార్మికులు

### భయం వద్దు, సింగరేణి అధికారుల భరోసా

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** సింగరేణిలో భూకంప భయం పట్టుకుంది. ఎప్పుడు ఎక్కడ ప్రకంపలు వస్తాయోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన భూకంపంపై ఉత్తర తెలంగాణలోని కోల్ బెల్ట్ ప్రాంతంలో విస్తృత చర్చ జరుగుతోంది. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ములుగు ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు నిర్ధారణ కావడంతో కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు, ప్రధానంగా సింగరేణి కార్మిక కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురికావాల్సి వస్తోంది. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలో పనిచేసే కార్మికులకు భూకంపాల వల్ల ప్రమాదం పొంచి ఉందా అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఇక భూమి గర్భంలోని బొగ్గును వెలికి తీసిన ప్రాంతంలో ఇసుక గాని, బూడిద గాని నింపడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండబోదని అధికారులు అంటున్నారు. అయితే గతంలో ఖాళీ గులాయిల్లో స్టోయింగ్ చేయకపోవడం మూలంగా భూగర్భ గనుల్లో ప్రమాదాలు సంభవించి అనేక మంది కార్మికులు ప్రాణాలు విడిచిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్టోయింగ్ పట్ల యాజమాన్యం నిరక్ష ్యంగా వ్యవహరిస్తే భారీ ప్రమాదం తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భూకంపం కొన్ని సెకన్ల పాటు వచ్చిన కాళీ గులాయిలు కూలిపోతే భారీగా ప్రాణ నష్టం కూడా సంభవించే అవకాశాలున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఈ క్రమంలో బొగ్గును వెలికి తీసిన ప్రాంతంలో స్టోయింగ్ చేయడంపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా సింగరేణి సరైన జాగ్రత్త లు తీసుకోవడం లేదని కార్మిక సంఘ నేతలు చెబుతున్నారు. భూగర్భ గనుల్లో బొగ్గు తీసిన తరువాత ఫిల్లింగ్ చేయాల్సి ఉంది. అయితే అది లేదని అంటున్నారు. ఇప్పటికే బొగ్గు తీసిన సమయంలో సరిగా ఫిల్లింగ్ చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొద్దీ తీవ్రతతో భూ కంపం వచ్చినా కూడా ఇక్కడ అధిక ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. ఇదే సమయంలో సింగరేణి లో భూ ప్రకంప లు అధికంగా వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ భూమి గట్టిగా ఉండదని, దీంతో చిన్న ప్రకంపనాలకే ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని సింగరేణి కార్మికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

**కార్మికులకు సింగరేణి అధికారుల భరోసా**

భూకంపం ధాటికి సింగరేణి గనుల్లో పనిచేసే కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల వచ్చిన భూకంపం తీవ్రతపై అదే సమయంలో హైదరాబాద్ ఎన్జీఆర్ఐ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ములుగు కేంద్రంగా ఈ భూకంపం వచ్చినట్లు వారు వివరించారని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఎన్జీఆర్ఐ అధికారులు భూకంప ప్రభావంపై మరింత అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా ఓపెన్ మైన్స్, అండర్ గ్రౌండ్ మైన్స్‌లో సూపర్ వైజర్లు, అధికారులు తనిఖీల తరువాతే కార్మికులను గనుల లోనికి అనుమతిస్తామని జీఎం క్లారిటీ ఇచ్చారు.


## ప్రగతిభవన్ ముళ్ల కంచెలు తొలగించాం

### గతంలో ముఖ్యమంత్రి దర్శనభాగ్యమే కలిగేది కాదు

### ఇప్పుడు ఎవరైన సిఎంను కలవొచ్చు

### ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం జరిగిందని, ప్రగతి భవన్ ముళ్లకంచెలు తొలగించామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి జిల్లాలో రూ.136కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అమర వీరులు, ప్రజలు ఏ లక్ష్యం కోసం అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యం గత పదేండ్లలో నెరవేరలేదన్నారు. ముఖ్యమంత్రి దర్శన భాగ్యం కూడా ఎవరికి కలిగేది కాదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రగతి భవన్ ముళ్లకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు. వనపర్తి పట్టణానికి రాబోయే 25సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రా కుండా ఉం దేందుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పి.మహేష్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## కరీంనగర్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించిన సిపిఎస్ యూనియన్

### 28 యేళ్లు ఉపాధ్యాయుడిగా పనిచేసిన తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి ఖరారు

### సిపిఎస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ పోటీ చేస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ తెలిపారు. ఇప్పటికే వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిని ప్రకటించగా.. కరీంనగర్-మెదక్- నిజామాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక కోసం యూనియన్ రాష్ట్ర అత్యవసర సమావేశాన్ని ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. సమావేశంలో 28 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసిన తిరుమలరెడ్డి ఇన్నారెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్‌తోపాటు రాష్ట్ర కార్యవర్గం, 13 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఇప్పటికే వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కొలిపాక వెంకటస్వామిని ప్రకటించగా.. ఇప్పుడు ఉపాధ్యాయులకి 28 యేళ్లుగా సేవలు అందించిన సీని యర్ ఉపాధ్యాయులు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డిని సిపిఎస్ యూనియన్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దింపుతున్నట్లు కార్యవర్గ సమావేశం తీర్మానిం చిందని రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవైపు సీపీఎస్ అధ్యాపకుడిన్ని, మరోవైపు పాత పెన్షన్‌లో ఉన్న ఉపాధ్యాయున్ని అభ్యర్థులుగా పోటీలో నిలిపి.. ఇటు సీపీఎస్ అటు ఓపీఎస్ అనే తేడా లేకుండా ఉపాధ్యాయ వర్గం నుండి ఈ పెట్టుబడిదారి పెన్షన్ విధానాన్ని పారదోలడానికి.. ఎన్నికల్లో సీపీఎస్ విధానంపై రెఫరెండంగా బరిలో నిలిపినట్టు తెలిపారు. సమాజానికి మార్గనిర్దేశకులు ఐన ఉపాధ్యాయులకు ఉన్న గొప్ప అవకాశం ఓటుహక్కు. ఈ ఓటు హక్కుతో సీపీఎస్ సంఘ అభ్యర్థులను గెలి పించి.. రాష్ట్రంలోని 2.5 లక్షల కుటుంబాలకు పాత పెన్షన్ ఇవ్వాలని కోరారు.

# ఎపి డిప్యూటీ సిఎం పవన్ బాబాయ్‌కి థాంక్స్

## 'పుష్ప 2 : ది రూల్' బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా క్రియేటివ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'పుష్ప 2 : ది రూల్'. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రానికి యలమంచిలి రవి శంకర్, ఎర్నేని నవీన్ నిర్మాతలు.మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌పై భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ ప్రతిష్టాత్మక చిత్రం 6 భాషలలో ప్రపంచవ్యాప్తంగా 12000లకు పైగా స్క్రీన్స్‌లో విడుదల కావడం జరిగింది. ప్రపంచమంతటా పాజిటివ్ టాక్ తో ఈ చిత్రం దూసుకెళ్తున్న సందర్భంగా చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత నవీన్ మాట్లాడుతూ... "సినిమా రిలీజ్ అయిన తరువాత పని ఎక్కువ అయిపోయింది. అందరి దగ్గరా నుండి మెసేజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఇదే ఈ చిత్ర విజయానికి నిదర్శనం. ఈ సినిమా ఎంతగా ఆదరించిన తెలుగు ప్రజలందరికీ థాంక్స్. ఫాస్టెస్ట్ 500 కోట్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు సృష్టించింది. మరింత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత రవి మాట్లాడుతూ... "సినిమా ప్రీమియర్ షో చూడగానే ఇద్దరు సినిమా మాస్టర్స్ ఉన్నవాళ్ళు సినిమా తీస్తే ఎలా ఉంటుందో చూస్తారు. రెండు రోజులకు 500 కోట్లకు పైగా సినిమా కలెక్ట్ చేసినందుకు ఆనందంగా ఉంది జనపై థియేటర్లో టికెట్ రేట్ అందుబాటులో ఉంటుంది. అందరూ కచ్చితంగా చూడాల్సిందిగా కోరుకుంటున్నాము" అన్నారు. దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, "ఈ సినిమాకు ఇంత విజయం ఇచ్చినందుకు. ముందుగా నేను రాజమౌళి గారికి థాంక్స్ చెప్పాలి. ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ చేయాలని రాజమౌళి గారు అన్నారు. ఫాహద్ ఫజిల్ సినిమా కోసం చాల కష్టపడ్డారు. అటువంటి వ్యక్తితో పని చేయడం చాల అదృష్టం. అలాగే నాకు దొరికిన అసిస్టెంట్ డైరెక్టర్స్ ఎవరికీ దొరికి ఉండరు. తిరుపతి నుండి గంగమ్మ తల్లి జాతరకు సంబంధించిన వారిని తీసుకొచ్చారు నా డైరెక్షన్ టీం. 10 నిమిషాలలో సీన్ రాసే వాళ్లు ఉన్నారు దర్శకత్వం టీంలో. నా టీంలో ఉన్న వారు అంతా సుకుమార్‌లే. ఈ విజయానికి కారణం చిత్ర బృందం అందరిదీ. అలాగే చిత్రం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీడియాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు" అన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, "దేశ నలుమూలల నుండి మాకు సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారికి, భారతీయులకు, చిత్ర బృందానికి, నిర్మాతలకు, మీడియా వారికి ధన్యవాదాలు. ఒక సినిమా ఇలాంటి విజయం సాధించడానికి కారణం దర్శకుడు. కాబట్టి మా దర్శకుడు సుకుమార్‌కి ధన్యవాదాలు. సినిమా కలెక్షన్స్ చూస్తే నాకు సినిమాను ఎంత మంది ప్రేక్షకులు చూశారో అర్థం అవుతుంది. చిత్ర బృందం తరఫున, తెలుగు వారి అందరి తరుపున ప్రపంచ సినీ ప్రేక్షకుల అందరికీ నా థాంక్స్. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అదే విధంగా ఏపి సిఎం చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ బాబాయ్‌కి, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్‌కి ధన్యవాదాలు. నేను ఈ సినిమా తీయడానికి ముఖ్యకారణం ఈ సినిమా అందరిని గర్వంగా చెప్పుకునేలా చేస్తుంది అనే నమ్మకంతోనే. అనుకోకుండా సంధ్య థియేటర్లో జరిగిన సంఘటన మమ్మల్ని ఎంతగానో కలిచివేసింది. గత 20సంవత్సరాలుగా ఇలాగే వస్తున్నాము కానీ ఆరోజు కొంచం ఎక్కువ జనం ఉండటంతో ఇబ్బంది అవుతుంది అని థియేటర్ యాజమాన్యం చెప్పగానే వెళ్లిపోయాం. కానీ ఇంటికి వచ్చిన తరువాత రోజు జరిగిన సంఘటన తెలిసి చాల బాధ కలిగింది. మరోసారి చెప్పున్నాను ఆ కుటుంబం కోసం 25 లక్షలు కేవలం ఒక సాయంగా అనుకుని ఇస్తున్నాము. అయినా ఒక మనిషి లేనిలోటు ఎవరు తీర్చలేము. అందుకు ఎంతో విచారిస్తున్నాను. అంత కుదుటపడిన తరువాత వ్యక్తిగతంగా వెళ్లి ఆ కుటుంబాన్ని కలుస్తాను" అన్నారు.

## 'ఎర్రచీర ది బిగినింగ్' సినిమా ట్రైలర్ లాంచ్

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ నెల 27న "ఎర్రచీర ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. శనివారం ఉదయం సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా రిలీజ్ చేశారు. ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" సినిమా ట్రైలర్ బాగుంది. మా సుమన్ ఈ మూవీని పట్టుదలతో పూర్తి చేసి రిలీజ్ కు తీసుకొస్తున్నాడు. సెంటిమెంట్ ఉన్న హారర్ సినిమాలు తప్పకుండా సక్సెస్ అవుతాయి. అలాంటి మంచి కంటెంట్ "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాలో కనిపిస్తోంది. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా.అన్నారు. నటి సంజన శెట్టి మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ప్రొడ్యూసర్ హీరో సుమన్ బాబుకి థ్యాంక్స్. మా మూవీని తప్పకుండా మీరంతా ఇష్టపడతారు. ఈ నెల 27న థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయండి. అన్నారు.


హీరోయిన్ కారుణ్య చౌదరి మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్' ' సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. నేను ట్రైలర్‌లో మిమ్మల్ని భయపెట్టానని అనుకుంటున్నా. సుమన్ గారు ఎంతో ఎఫర్ట్స్ పెట్టి ఈ మూవీ చేశారు.ఈ నెల 27న థియేటర్స్ లోకి వస్తున్నాం. మీరంతాచూసి బ్లెస్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ,"ఎర్రచీర ది బిగినింగ్" థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా సినిమాకు చాలా మంది పెద్ద ఆర్టిస్టులు వర్క్ చేశారు. ఈ నెల 24న ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నాం. 27న మూవీని రిలీజ్ చేస్తాం. ప్రేక్షకులకు మా మూవీ కోసం ఒక కాంటెస్ట్ పెడుతున్నాం. ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ 45 నిమిషాల్లో తిన్న ప్రేక్షకు డికి పది వేల రూపాయలు బహుమతిఇస్తాం. అన్నారు. నిర్మాత తుమ్మలపల్లి రామ సత్య నారాయణ మాట్లాడుతూ, "ఎర్రచీర ది బిగినింగ్" ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. అన్నారు.నిర్మాత నటుడు ఎ గురురాజ్ మాట్లా డుతూ,"ఎర్రచీర ది బిగినింగ్" ట్రైలర్ చూస్తే అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చే కంటెంట్ తో సినిమా రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు ప్రేక్షకులకు ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. అన్నారు.

## 'విడుదల 2' తెలుగు ట్రైలర్ విడుదల



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల 1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు కాగా ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి చెన్నయ్‌లో విడుదల చేశారు. ఈ చిత్రంలో పెరుమాళ్ అనే పాత్రలో విజయ్ సేతుపతి అభినయం ఈచిత్రానికి హైలైట్‌గా ఉండబోతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. పెరుమాళ్ పోరాట వీరుడిగా ఎలా మారాడు అనేది ఎంతో ఆసక్తికరంగా ఈ చిత్రంలో వెట్రీమారన్ ప్రజెంట్ చేశాడు. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, విజయ్ సేతుపతి చేతుల మీదుగా ట్రైలర్ విడు దల చేయడం ఆనందంగా ఉంది. విజయ్ అభినయం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగునాట విజయ్ సేతుపతికి ఉన్న అభిమాన గణం ఎంతో బలంగా ఉంది. ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో బలంగా ఉంటుంది. సినిమాలో ఎమోషన్స్, యాక్షన్ అన్ని రియాలిటికి దగ్గరగా ఉంటాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఇళయరాజా సంగీతం ప్రధాన ఆకర్షణగా ఉంటుంది అన్నారు. ఇటీవల పుష్ప సీక్వెల్‌గా వచ్చిన పుష్ప2 ఎంతటి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుందో తెలిసిందే. ఆకోవలోనే ఇదే నెలలో విడుదలవుతున్న విడుదల2 కూడా అఖండ విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడుగా ఏడు సార్లు నేషనల్ అవార్డు పొందిన ఏకైక దర్శకుడు వెట్రీ మారన్, ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన ఆర్ ఎస్ ఇన్ఫోటైన్మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తో కలిసి ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రం తెలుగు హక్కులను మేము దక్కించుకున్నందుకు సంతోష పడుతున్నాం అన్నారు.

## రెగ్యులర్‌గా 'కిల్లర్' సెకండ్ షెడ్యూల్ షూటింగ్



'శుక్ర', 'మాటరాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శ కుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన వన్ ఆఫ్ ది హీరోగా నటిస్తుండటం విశేషం. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది."కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్, వికారాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీక రించారు. 10 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొన్నారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ ప్రారంభిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో మరో హీరో విశాల్ రాజ్ పాల్గొంటారు. రామోజీ ఫిలిం సిటీ, మొయినాబాద్ లొకేషన్స్‌లో జరిగే ఈ రెండో షెడ్యూల్‌లో గౌతమ్ అనే యాక్టర్‌తో పాటు జ్యోతి పూర్వజ్ కూడా జాయిన్ కాబోతున్నారు.

## సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'ఫియర్' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది - డైరెక్టర్ డా. హరిత గోగినేని

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70 కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "ఫియర్" మూవీ హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ డా. హరిత గోగినేని. నాకు సినిమాలంటే ఇష్టం. చిన్నప్పటి నుంచి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. బుక్స్ చదివే అలవాటు ఉంది. కొన్ని కథలు రాసుకున్నాను. క్రమంగా డైరెక్షన్ మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది. మూడేళ్ల క్రితం "ఫియర్" సినిమా ఆలోచన మొదలైంది. అయితే అప్పుడు లక్కీ లక్ష్మణ్ ప్రాజెక్ట్ కూడా చేస్తున్నాం. అది కంప్లీట్ అయ్యాక పూర్తిగా ఈ సినిమా మీదే దృష్టి పెట్టాం. వేదిక కంటే ముందు మరికొందరు హీరోయిన్స్‌ను అప్రోచ్ అయ్యాం. అయితే వాళ్ల డేట్స్ కోసం ఏడాది పాటు ఆగాలని చెప్పారు. అంత టైమ్ వెయిట్ చేయడం ఇష్టం లేక కొన్నిఆప్షన్స్ చూశాం. వేదిక ముని, కాంచన 3 వంటి మూవీస్‌లో బాగా నటించింది. మా సబ్జెక్ట్‌కు కూడా చాలా యాప్ట్ అనుకుని ఆమెను సంప్రదించాం. కథ విన్న తర్వాత వేదిక కూడా వెంటనే ఒకే చెప్పింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలు యూనివర్సల్ కంటెంట్. అందరికీ నచ్చుతాయి. ఫిలిం ఫెస్టివల్స్‌లోకూడా గుర్తింపు పొందడానికి టైటిల్ ఒక కారణమైంది. 'ఫియర్' సినిమాను మొదట్లో మల్టీపుల్ లాంగ్వేజెస్‌లో చేయాలని అనుకున్నాం. అందరి కంటే ముందే మేము రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినా ఆ వారం మరో రెండు చిత్రాలు కూడా రిలీజ్ డేట్ పెట్టుకున్నాయి. సో మాకు మిగతా భాషల్లో ప్రమోషన్ చేసి సెన్సార్ చేసే టైమ్ ఉండదు. కాబట్టి ఈ నెల 14న తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా మిగతా భాషల్లో విడుదల చేస్తాం. "ఫియర్" సినిమా కంప్లీట్ అయ్యాక మా సర్కిల్‌లో వాళ్లకు చూపించాం. వారిలో డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్, ఎడిటర్స్..ఇలా చాలా మంది ఉన్నారు. వారంతా మూవీ చూసి కొత్త డైరెక్టర్ చేసినట్లు లేదు. చాలా క్వాలిటీగా మూవీ చేశారు అన్నారు. ఆ మాటలు మాకు ఎంతో సంతోషాన్నిచ్చాయి. ఈ సినిమా మేకింగ్ పక్కా ప్లానింగ్‌తో చేశాను. ఏ సీన్ ఎంత ఉండాలి ఏ షాట్ ఎంత సేపు పిక్చరైజ్ చేయాలని పక్కాగా చేశాం. 2 గంటల ఫుటేజ్ వచ్చింది. ఒక 8 నిమిషాలు ఎడిటింగ్‌లో తీసేశాం. డైరెక్టర్ క్లారిటీగా ఉంటే మేకింగ్‌లో ఎలాంటి వేస్టేజ్ ఉండదు. నిర్మాత మీద భారం పడదు. ఆర్టిస్టుల డేట్స్ తీసుకునేప్పుడు కూడా ఎన్ని రోజులు షూటింగ్ చేస్తామో చెప్పి మరీ తీసుకున్నాం.రెగ్యులర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా "ఫియర్" ' ఒక సరికొత్త అనుభూతిని ఇస్తుంది. సాధారణంగా సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలను ఫ్యామిలీ ఆడియెన్స్ చూసేందుకు ఇష్టపడరు. కానీ మా సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది. వేదిక పర్ ఫార్మెన్స్ చూసిన తర్వాత ఎంతో సంతృప్తిగా అనిపించింది. నేను అనుకున్న పాత్రను తను పర్ఫెక్ట్ గా పర్ ఫార్మ్ చేసింది. అరవింద్ కృష్ణ మేము అడిగిన వెంటనే క్యారెక్టర్ చిన్నదైనా చేశాడు. కథలో నిడివి తక్కువైనా తన క్యారెక్టర్‌కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది.అనూప్ రూబెన్స్ గారితో పనిచేయడం చాలా సులువు. ఆయన స్టార్స్ సినిమాలకు పనిచేసినా కొత్త వాళ్లతో వర్క్ చేసేందుకు ఎలాంటి ఈగో చూపించరు. "ఫియర్" మూవీలో బీజీఎం అద్భుతంగా చేశారు. మంచి ప్రయత్నం నిజాయితీగా చేస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. పెద్ద సినిమాలంటే స్టార్స్ తోనే చేయాలి. చిన్న చిత్రాలకు కంటెంట్ బాగుంటే చాలు. నాకు ఈ మూవీ మేకింగ్ టైమ్‌లో థియేటర్‌కు ఇలా ఉండాలి ఓటీటీకి అలా ఉండాలి అని చాలా చెప్పారు. నేను కథను ఎంత జెన్యూన్‌గా రూపొందించాలో అంతే జెన్యూన్‌గా చేశా. ఎన్ని మెయిన్ సెంటర్స్‌లో మంచి థియేటర్స్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రిలీజ్ చేసే థియేటర్స్ సంఖ్య తక్కువ ఉన్నా..ప్రేక్షకులు బాగుందని టాక్ వస్తే థియేటర్స్ పెంచుకుంటూ వెళ్తాం. నవరసాల్లో అన్ని జానర్స్ కథల లైన్స్ నా దగ్గర సిద్ధంగా ఉన్నాయి. మంచి యాక్షన్ మూవీతో పాటు ఒక కామెడీ ఎంటర్ టైనర్ సినిమా నెక్స్ట్ ప్లాన్ చేస్తున్నాం అన్నారు.



## "జిన్" షూటింగ్ ప్రారంభం

అమిత్ రావ్ హీరోగా నటిస్తున్న సస్పెన్స్ హారర్ థ్రిల్లర్ మూవీ "జిన్". ఈ చిత్రాన్ని సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్స్ పై నిఖిల్ ఎమ్ గౌడ నిర్మిస్తున్నారు. వరదరాజ్ చిక్కబళ్లాపుర డైలాగ్స్ అందిస్తూ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. చిన్మయ్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు.ఈ రోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో జిన్ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇవ్వగా...ప్రముఖ గీత రచయిత రామజోగయ్య శాస్త్రి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ ఈ ఈ సినిమాను కన్నడ తెలుగు బైలింగ్వల్ మూవీగా రూపొందిస్తున్నారు. రెండు భాషల్లో సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. జిన్ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, జిన్ సినిమా టైటిల్ బాగుంది. మంచి కంటెంట్ ఉంటే ఈ సినిమాలతో సులువుగా ప్రేక్షకులకు రీచ్ కావొచ్చు. అలాంటి స్ట్రాంగ్ కంటెంట్ ఈ మూవీలో ఉందని నమ్ముతున్నా. డైరెక్టర్ చిన్మయ్ రామ్‌తో పాటు టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ చెబుతున్నా అన్నారు.

డైలాగ్ రైటర్, కో ప్రొడ్యూసర్ వరదరాజ్ చిక్కబళ్లాపుర మాట్లాడుతూ, సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ మూవీస్ ఎన్నో చూసి ఉంటాం. కానీ జిన్ కథ విన్నప్పుడు ఇది కొత్తగా ఉంది అనిపించింది. ఈ సినిమాకు డైలాగ్స్ రాయడంతో పాటు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాను. త్వరలోనే జిన్ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్తాం అన్నారు.నిర్మాత నిఖిల్ ఎమ్ గౌడ మాట్లాడుతూ, జిన్ సినిమాను తెలుగు, కన్నడ బైలింగ్వల్ ప్రాజెక్ట్ గా నిర్మిస్తున్నాం. వచ్చే వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం అన్నారు.హీరో అమిత్ రావ్ మాట్లాడుతూ, జిన్ సినిమా స్క్రీన్‌ప్లే కాంప్లికేటెడ్‌గా ఉంటుంది. మంచి విజువల్స్‌తో సినిమా చేయబోతున్నాం. డైరెక్టర్ చిన్మయ్ రామ్ మీద మాకు బాగా నమ్మకం ఉంది అన్నారు.






## 14న రానున్న 'సమిధ'

కన్నడ సుప్రీమ్ హీరో శశికుమార్ తనయుడు ఆదిత్య శశికుమార్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'సమిధ'. చాందిని తమిళరసన్, లావణ్య సాహుకార హీరోయిన్లుగా నటిస్తున్నారు. మర్మం, కనులుకలిసాయి వంటి ఐదు అవార్డు విన్నింగ్ షార్ట్ ఫిలిమ్స్‌ని రూపొందించిన సతీష్ మాలెంపాటి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం వహిస్తున్నారు. రాజస్థాన్‌లో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. ఈ మూవీ డిసెంబరు 14న తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా..చిత్ర దర్శకుడు సతీష్ మాలెంపాటి మాట్లాడుతూ, రాజస్థాన్‌లో జరిగిన ఒక యదార్థ కథని ఇన్స్‌పిరేషన్‌గా తీసుకుని మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్నిరూపొందించడం జరిగింది. రెండు గంటల క్రిస్పీ రన్‌టైమ్ కచ్చితంగా ఆడియన్స్‌కి ఒక ఫర్ఫెక్ట్ థ్రిల్లర్ చూసిన అనుభూతినిస్తుంది. తెలుగు, కన్నడ, తమిళ బాషల్లోని ప్రముఖ నటీనటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో అలరిస్తారు. డిసెంబరు 14న సమిధ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. అన్నారు. హీరో ఆదిత్య శశికుమార్ మాట్లాడుతూ, 'సమిధ' ఒక థ్రిల్లర్ కథాంశం అయినా ఇన్‌బిల్ట్ ఒక ఆహ్లాదకరమైన ప్రేమకథ ఉంటుంది. ఈ సినిమా తప్పకుండా హీరోగా నాకు, దర్శకుడిగా సతీష్ మాలెంపాటి గారికి మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.



## సమాన అవకాశాల కోసం..



విదేశాలకు వెళ్లి చదవాలి, మంచి ఉద్యోగం సాధించాలన్నది పూజ కల. తగ్గట్టుగానే కంప్యూటర్స్‌లో బ్యాచిలర్స్ పూర్తవగానే యూకేలో ఉద్యోగం చేస్తూ చదువుకునే అవకాశమొచ్చింది. ప్రోత్సహిస్తారనుకుంటే ఇంట్లోవాళ్లు అంత దూరం పంపమన్నారు. ఇక బంధువులైతే బాగా సంపాదిస్తే... నీకంటే ఎక్కువ డబ్బులొచ్చే వాడిని ఎక్కణ్నుంచి తేవాలి? అమ్మాయిలకు పెద్ద చదువులెందుకు అంటూ పోరు. ఈమెది పుణె, విదేశాలకు వెళ్లకపోయినా పట్టుపట్టి పీజీ చేసింది. ఆపై బహుళజాతి సంస్థలో ఉద్యోగాన్ని ప్రారంభించింది. అక్కడ మహిళా మేనేజర్ పనిలోనే కాదు పదోన్నతి విషయంలోనూ ఎన్నో ఇబ్బందులు పడటం గమనించింది **పూజ.** కారణం ఆమెకు పిల్లలు ఉండటమే! ప్రెగ్నెన్సీలో సెలవులు, పిల్లలు వెళ్లడంతోపాటు ఆన్‌సైట్ ఉద్యోగాలకు అనుమతించేవారు. ఎంత పనిచేసినా పదోన్నతుల విషయంలో పక్కన పెట్టేవారు. దీనితో ఆవిడ ఒత్తిడికి కావలసినవారు. పూర్వ కాలంలో ఇలాంటి ఎన్నో సంఘటనలు చూసిన పూజకు పరిష్కారం కనిపెట్టాలి అనిపించింది. ఇబ్బందులు వారికి తెలిపాయి. ఆ విషయంలో వారికి కాస్త అనుకూల వాతావరణం కల్పిస్తే వాళ్లూ దూసుకెళతాదనిపించి 2020లో సేవర్స్ ఇన్ ప్రారంభించారు.ఒక ఉద్యోగానికి సమాన అర్హతలున్న ఇద్దరు మగవారు, ఒక మహిళ దరఖాస్తు చేసుకుంటే తొలి ప్రాధాన్యత మగవారికే వాళ్లిద్దరూ విఫలమైతేనే మహిళలకు అవకాశమిస్తారు. విరామం తీసుకున్న వారికి కొన్నిసార్లు అవకాశం ఉండదు. మేం వాళ్ల పేరు, అర్హతల వివరాలు సీవీలనే సంస్థలకు సంపుటం అలా సమాన అవకాశాలు దక్కేలా చేస్తున్నాం. పెళ్లి, పిల్లలు, స్థలమార్పిడి... మహిళలను ఉద్యోగాలకు దూరం చేస్తున్న ప్రధాన కారణాలివి. మూడు, ఆపై సంవత్సరాల అనుభవం ఉన్నవారు తిరిగి కెరియర్‌లో కొనసాగాలని అనుకున్నాం. ముందుగా మహిళతో మాట్లాడే వాళ్ల అవసరాలను కనుక్కుంటాం. తరువాత ఇంటి నుంచే పని, పార్టం. రాత్రుళ్ల షిఫ్ట్ లేకపోవడం... ఇలా వాళ్ల అవసరాలకు తగ్గ సంస్థలేవో గుర్తించి, ఉద్యోగావకాశాలు కల్పిస్తాంఖి అంటోన్న పూజ డెల్, టెక్ మహీంద్రా, టీఎస్ఎస్ వంటి 150 సంస్థలతో కలిసి పనిచేస్తోంది. అవకాశాలే కాదు సమాన వేతనాలు, వారి ఆరోగ్యం, పిల్లలకు డేకేర్ అవకాశాలు వంటి వాటికోసమూ సంస్థలను ఒప్పిస్తోంది. వేలమందికి అవకాశాలు కల్పించిన ఆమె కల టెక్ రంగంలో మహిళ ప్రాధాన్యం పెంచాలనే అట! కల టెక్ రంగంలో మహిళ ప్రాధాన్యతను పెంచడానికి ఆట ▫

## వ్యవసాయంలో ఆమె ఓ స్ఫూర్తి




**ఆ అమ్మాయి కాలేజీలో ప్లేస్మెంట్ సెల్‌కి ప్రెసిడెంట్ సంస్థల ప్రతినిధులతో చకచకా మాట్లాడుతుంది. తోటివారందరికీ ప్రాంగణ నియామకాల్లో కొలువు వచ్చేలా చూస్తుంది. అలాంటమ్మాయికి జాబ్ ఆఫర్లకు కొదవేముంది? అందుకే అందరి ఆసక్తి తనే సంస్థను ఎంచుకుంటుందా అని! కానీ అనుష్క వైశ్వాల్ మాత్రం వ్యవసాయంలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచింది.**

జెన్స్ టీషర్టుతో పొలంలోకి దిగింది అనుష్క 'మోడరన్ దుస్తుల్లో... అదీ వ్యవసాయం ఫ్యాషన్ షో అనుకుంటోందా ఏంటి!' ఆమెను చూశాక పక్క పొలాల్లోని వారంతా అన్న మాటలే ఇవి. కానీ, ఆ అమ్మాయి అవేమీ పట్టించుకోలేదు. అనుష్కది పుని ఢిల్లీలో ఏకనామిక్స్‌లో డిగ్రీ పూర్తి చేసింది. తోటివారంతా ఇంటర్వ్యూలకు సిద్ధమవుతోంటే అనుష్క, మాత్రం ఆలోచనలో పడింది. అనలే చురుకైన అమ్మాయి, పైగా ప్లేస్మెంట్ సెల్ ప్రెసిడెంట్. మంచి ప్యాకేజ్ ఖాయం అనుకున్నారంతా. తగ్గట్టుగానే మంచి ఆఫర్లూ వచ్చాయి. కానీ అది తిరస్కరించింది. తన లక్ష్యం ఉద్యోగం కాదు మరి! గ్రామస్థాయిలో ప్రభావం చూపేలా ఏదైనా చేయాలన్నది తన లక్ష్యం. అదేమిటా అని ఆలోచిస్తూ ఇంటికి చేరింది. ఖాళీ సమయంలో సరదాగా టెర్రస్ పై మొక్కలు పెంచడం మొదలు పెట్టింది. ఆపై కొన్ని కూరగాయలు తను పెంచిన మొక్కలు పూస్తూ, కాయలు కాస్తుంటే చాలా ఆనందమేసింది. అప్పుడు వ్యవసాయాన్నే కెరియర్గా మార్చుకోవాలి అనుకుంది. అది చూసి స్నేహితులు అనుష్క... వ్యవసాయమా అని ఆశ్చర్యపోయారు. కష్టమని సలహా ఇచ్చారు. తను మాత్రం నోయిడాలో హార్టీకల్చర్ కోర్సుల్లో చేరింది. అక్కడామెను పాలీహౌజ్ ఫార్మింగ్ ఆకట్టుకుంది దానిపై రిసెర్చ్ చేసి,పుణె తిరిగొచ్చింది. ఆరు ఎకరాల్లో సాగు మొదలుపెట్టింది. నీడపట్టిన మొక్కల పెంపకం, బెల్‌పెప్పర్ వంటి కూరగాయల సాగు చేయడం చూసి అంతా ఖిఈ అమ్మాయి చేయలేదు. నష్టం కాయం" అనుకున్నారు. కానీ తొలి ఏడాదే బాబాలు అందుకు అనుష్క పండించడమే కాదు... వాటిని వేదికలు, సూపర్ మార్కెట్లతో ఒప్పందం చేసుకుని అమ్మకాలు చేసింది. వ్యవసాయ నేపథ్యం లేని అమ్మాయి విజయం సాధించ డం చూసి అందరూ ఆశ్చర్య పోయారు. తొలికి సాధించిన విజయంతో చెట్యూస్, బార్ బాయ్ జు, కేర్, పారే, రెడ్ క్యాబేజ్ మంటివెన్నో ప్రయత్నించింది. సొంతంగా నచ్చడాన్ని ప్రారంభించింది. తన కూరగాయలు ఢిల్లీ, వారణాసి వంటి నగరాలకూ వెళుతున్నాయి. టర్నోవర్ రూ. కోటికి పైమాటే 30 మంది మహిళలకి ఉపావరి అంటోంది. రైతులకూ మార్గనిర్దేశం చేస్తోంది. 20 ఏళ్లమ్మాయి వ్యవసాయమ నగానే చేయలేదు అనుకున్నా నుతా కానీ నాపై నాకు నమ్మకం ఉంది. కుటుంబ ప్రోత్సాహమూ తోడైంది. నేర్చుకోవడం ఒకెత్తు. తీరా చేయడానికి వచ్చేసరికి సవాళ్లు ఎదురవుతాయి. వాటిని తట్టుకోవడం మరొత్తనేనని ముందే అన్నింటికి సిద్ధమయ్యే అవకాశం ఉంది కాబట్టి విజయవంతమయ్యా, ఆసక్తి ఉంటే గృహిణులూ దీన్ని సాధించొచ్చు అంటోన్న అనుష్క కథ స్ఫూర్తినాయకమే కదూ! ▫



## ఆరోగ్యానికి ఓ కౌగిలింత



**బిడ్డను తొలిసారి కౌగిలించుకున్న అనుభవం** ఎప్పటికీ మధుర జ్ఞాపకమే, ఆ సంతోషం, ప్రేమ మాటల్లో వర్ణించలేం. కానీ, పెద్దయ్యే కొద్దీ వారిని దగ్గరకు తీసుకోవడం తగ్గిపోతుంది. పిల్లలకు కడుపునిండా ఆహారాన్ని పెడితే సరిపోదు... శారీరక స్పర్శ కూడా అందించాలి అంటున్నాయి. పలు తాజా అధ్యయనాలు. ముఖ్యంగా చిన్నారుల్లో బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సెన్సరీ స్టిమ్యులేషన్ అవసరం. తగిన స్పర్శ అందకపోతే... మెదడు పనితీరు మందగిస్తుంది. ఓ పరిశోధనలో కనీసం ఇరవై నిమిషాలైనా పసిపిల్లల్ని హత్తుకొని ఉండాలంటోంది. ఇలా చేస్తే ఆరోగ్యంగా ఉంటారట. ప్రేమగా ఆలింగనం చేసుకుంటే.. చిన్నారుల్లో ఆక్సిటోసిన్ విడుదలకు సాయపడుతుంది. ఇది శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. భావోద్వేగాల నియంత్రణ సాధ్యమవు తుంది. వ్యాధినిరోధకశక్తి పెరిగి తరచూ అనారోగ్యాలపాలవకుండా ఉంటాడు, ఒత్తిడీ ఉపమనిపోతుంది. మానసికంగా దృఢంగా మారతారు. నిజానికి ఎదిగే పిల్లలు ఓ పట్టాన మాట వినరు. వాళ్లు మీ మాట వినేలా చేయాలంటే... మీ బిడ్డలపై మీకున్న నమ్మకాన్నీ, ప్రేమనూ కౌగిలి రూపంలో తెలియజేయండి. దిగులుగా ఉన్నా, ఇతరులతో కలవకుండా ఒంటరిగా ఉంటోన్న చిన్నారులకు హగ్ థెరపీ భలేగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా వారిలో ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు... ఇద్దరి మధ్య భావోద్వేగ బంధాన్ని ఏర్పరుస్తుంది. ▫

## వ్యాయామం చేసే సమయం లేదా !

మారిన జీవనశైలి, పెరిగిన ఖర్చులు, చదువుకున్నవారు పెరగడానికి కారణం ఏదైనా ఉద్యోగాలు వీరినే. ఈ ఒత్తిడినేఒత్తిడికి గురవ్వడం అధికం చేయడం వల్ల అనారోగ్యాలు స్థిరంగా చక్కము అవుతున్నాయి. మరి వీటి నుంచి తలంటే తప్పక వేయాలి



**డెస్క్‌స్ట్రెచ్:** తీసుకున్నా ఆహారానికి తగిన శ్రమ చేయలేకపోవడమే కారు ఎక్కువ సమయం కూర్చుని ఉంచటం కూడా కారణమే అందుకే గంటకోసారి కుర్చీలోనే స్ట్రెన్లు చేయండి. నిటారుగా తల వేలకు అన్పిన పాతాలయ తాకం లేదా చేతయిలీ వెనక్కి సాగడం, లేని మునివేళ్లపై కాసేపు నిలబడటం వంటివన్నీ మీ శరీరాన్ని ఆహ్లాదకరంగా ఉండేవే.

**కుర్చీ స్క్వాటీలు...** మొదట కాళ్లను ఎదంగా ఉంచి నిలబడండి. ఆపై చేతుల్ని ముందుకు చారి. ఉంచు. ఇప్పుడు కుర్చీలో కూర్చొని లేస్తూ కనీసం పదిసార్లయినా చేయండి. అదనపు కొవ్వులను కరిగిస్తుంది.

**మెట్లు ఎక్కాల్సిందే.** ఉదయాన్నే ఆఫీసుకి వచ్చే హడావుడి సాయంత్రం వెళ్లే తొందరలో లిఫ్ట్‌నే వాడుతుంటాం. కానీ ఏ మాత్రం అవకాశమున్నా కనీసం ఒక్కసారైనా మూడంత స్థులైనా మెట్లు ఎక్కింది. ఈ అలవాటు మీ కండరాలను పెంచుతుంది. గుండెని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**బంచ్ బ్రేక్ వర్కవుట్లు :** లంచ్ సమయంలో సీటులోనే తినే అలవాటు చాలామందిది. ఆ తరువాత అక్కడే ఉంటారు. మీరలా చేయొద్దు. కాస్త దూరంలో ఉన్నా... లటికీ వెళ్లండి. తినకముందూ, నడవడం వల్ల కావలసిన ఆహారం త్వరగా తినగలరు.

**గంటకోసారి లేవాలి...**పనిలోనుంచి కనీసం గంటకోసారైనా లేవాల్సిందే. లేచినప్పుడు ఓ కాలుని నెమ్మదిగా పైకి లేపి పట్టుకోండి. రెండో కాలుమీద అలా కనీసం ఒకటి రెండు నిమిషాలైనా నిలబడండి. తరవాత అలానే మరో కాలుతో చేయండి. ఇది నిలబడే సామర్థ్యాన్ని పెంచడమే కాదు కండరాల కదలికకూ మంచిది. గోడకు జారబడి.. కింద కూర్చుని లేవండి. ▫

## చెలి చిట్కా

✹ చింత గింజలను తేనెతో గంధము తీసి పచ్చకూర్పరమును చేర్చి కంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.

✹ ఎలుక కాటుకు పత్తిఆకును పరగడుపున కోసి నూరి ఇవ్వవలయును.

ఉప్పుతో కాచిన కాళ్ళతీతలు పోవును మజ్జిగలో సుద్ధ (సున్నము) కలిపి రాసిన కాలినపుండ్లు మానును. ▫

## బ్యాగులపై త్రీడీ కళ











ఉన్ని దారాలను చకచకా అల్లేస్తూ.. దుస్తుల నుంచి వాడుకునే వస్తువుల వరకూ అన్నిరకాలనూ తయారు చేస్తుంటారు క్రోషె ఆర్టిస్టులు. ఆ జాబితాలో బ్యాగులూ ఉండటం కొత్తేమీ కాదు కానీ.. వాటిపైన ప్రకృతి సౌందర్యం, ఔరా అనిపించే కోటలూ, అందమైన యువతుల బొమ్మలూ ఛేరి త్రీడీ లుక్‌లో మాయ చేయడమే నయా థీమ్ మరి. అందుకే ఆధునిక క్రోషె కళాకారులు రంగురంగుల ఉన్నిదారాలతో ఇదిగో ఇలా వర్ణరంజితమైన చిత్రాలను బ్యాగులపైన అల్లేసి ఆశ్చర్యపరుస్తున్నారు. అరె, భలే అల్లారే అంటూ కళాభిమానుల నుంచి ప్రశంసలూ అందుకుంటున్నారు. కట్‌చేస్తే.. బాల్కనీలో నిల్చున్న వాలుజడ వయ్యారీ..మొక్కలకు నీరు పోస్తున్న సొగను.. ఉయ్యాల ఊగుతూ ఆనందిస్తున్న చిన్నారులూ.. బుజ్జి బుజ్జి తాబేళ్లతో కాలక్షేపం చేస్తున్న బామ్మగారూ.. పూదోటలో విహరిస్తుననన రంగురంగుల సీతాకోకచిలుకలూ.. బుజ్జిపిట్టలూ.. ఇలా ఒకటేమిటి, తమ ఊహాశక్తికి పదునుపెట్టి క్రోషె అల్లికలో ఎన్నెన్నో చిత్రాలను చూపిస్తూ కనికట్టు చేస్తున్నారు. కళాఖండాలుగా కనిపిస్తున్న ఈ బ్యాగుల్ని చూసి ఎవరు మాత్రం ఫిదా కాకుండా ఉంటారు చెప్పండీ!











## గోవిందుణ్ణి భజించు!

**ఆదిశంకరాచార్యుల వారిని సాక్షాత్తు పరమేశ్వరుడే అంటారు.** భజగోవిందంలో అద్భుత తాత్విక సూత్రాలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారాయన. ఆ శ్లోకాల్లో కొన్ని ముఖ్యాంశాలను గుర్తుచేసుకుందాం..

అవసాన కాలంలో నీ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించలేవని గ్రహించి, గోవిందుణ్ణి భజించు మూర్ఖుడా! అంటూ ఒక వ్యాకరణ పండితుడికి శంకరులు చేసిన హితోపదేశం అమూల్యమైంది. దేహంలో ఊపిరి ఉన్నంత వరకు నీ యోగక్షేమాలు తెలుసుకుంటారు. తర్వాత చెంతకు చేరారు. సంపాదించే శక్తి ఉన్నంతవరకూ అంతా బాగానే చూస్తారు. తర్వాత ఆ గౌరవం ఉండదు. కనుక ధనంపై ఆశ వదిలేసి సదాలోచనలకు చోటివ్వు ఇంకా డబ్బు కావాలంటూ అత్యాశపడకు. ధనం గొప్పదని ఎన్నడూ తలవకు. దానివల్ల ఏ మాత్రమూ సుఖం ఉండదు. ధనికులకు కన్న కొడుకును చూసినా భయంగానే ఉంటుంది. మనసులోని మాలిన్యాలను తొలగించే గోవిందుణ్ణి భజించు శరీరాన్ని చూసుకుని మోహానికి లోనవకు. అది కేవలం నెత్తుటితో నిండిన మాంసపుముద్ద. జనమంతా రోగపీడితులై, దేహాభిమానం విడిచిపెట్టకుండా దుఃఖంలో పడి కొట్టుకుపోతున్నారే కానీ సుఖపడేవారు ఎవరూ లేరు. వయసు పెరిగే కొద్దీ బంధాలు పెరుగుతాయి. రాత్రి, పగలు, శిశిరం, వసంతం.. ఒకదాని వెంట ఒకటిగా కాలచక్రం పరిభ్రమిస్తూనే ఉంటుంది. ఆశ అనే పెనుగాలి నిన్ను సంసారబంధంలోకి ఈడ్చుకెళ్తుంది. కర్మలు, బంధాల నుంచి విముక్తం అయ్యేందుకు గోవిందుని భజించు అంటూ ఆశామోహాలను వివరించారు. బాల్యంలో ఆటలు, యవ్వనంలో శ్రీవ్యామోహం, వృద్ధాప్యంలో వ్యాకులం ఇలా ప్రతి దశలోనూ లౌకిక విషయాలే తప్ప పరమాత్మునిపై ఆసక్తి ఉండదు. బ్రహ్మ జ్ఞానం కలిగించే గోవిందుని స్మరించు అంటూ మాయాప్రపంచం



ఆధ్యాత్మికం

## చలికాలంలో చుండ్రా..



టీట్రీ ఆయిల్‌లో యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలెక్కువ ఇవి చుండ్రుతో పోరాడతాయి. పావుకప్పు కొబ్బరినూనెకి స్పూను టీట్రీ ఆయిల్ కలిపి, తలకు పట్టిస్తే సరి. వారానికి రెండుసార్లు రాస్తే కురులు చక్కగా ఎదగడంలోనూ సాయపడుతుంది. ఈమధ్య ఎక్కువమంది వాడటానికి ఇష్టపడుతున్న నూనె... రోజ్ మేరీ రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి కురులు పెరగడం సాయపడుతుందని వారి నమ్మకం ఆకృతుల ఫంగల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మాడుపై అతిగా విడుదలయ్యే నూనెలను అడ్డుకుని, చుండ్రు తగ్గించడంలోనూ బాగా సాయపడతాయి. పావుకప్పు గోరువెచ్చని కొబ్బరి లేదా ఆలివ్ నూనెకి పది చుక్కల రోజ్మేరీ ఆయిల్ కలిపి.. వారానికి రెండుసార్లు రాస్తే ప్రయోజనం ఉంటుంది. చల్లగాలికి జుట్టు పొడిబారడం, చిక్కులు పడి రాలడం లాంటి సమస్యలు తెగ ఇబ్బంది. పెడతాయి. అలాంటప్పుడు ఆర్గన్ అయిల్ని వాడండి పట్టుకుచ్చులా మారడం మాయం. ఈ మాయ చేస్తుంది. అంతేకాదు, మాడును తేమగా ఉంచి, పొట్టులా రాలడం, దురద వంటి సమస్యలనీ అడ్డుకుంటుంది. ▫

## ఇది సంచి కాదు నీళ్ల సీసా

పిల్లల నీళ్ల సీసాలు ఒకరివి మరొకరికి మారిపోతుంటాయి. అలా మారకూడదంటే అది ఇతరులకంటే ప్రత్యేకంగా ఉండాలి అనుకుందో తల్లి. అంతే.. ఒక ముచ్చటగొలిపే బాస్కెట్ను వాటర్ బాటిల్లా మార్చే సింది. ఎలాగంటారా.. పుచ్చ, అనాస పండ్ల జ్యూస్కు నీళ్లు, ఐస్క్యూబ్స్, నిమ్మరసం జతచేసి.. హ్యాండిల్స్ ఉన్న ప్లాస్టిక్ బుట్టలో పోసి, ఎంచక్కా స్ట్రాగా అమర్చారు. అది పల్చటిది కావడంతో లోపలి జ్యూస్ ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తూ నోరూరిస్తోంది. ఇక తాగకుండా ఉండగలడా చిచ్చరపిడుగు?! మా అబ్బాయి దీన్ని తన స్నేహితులకు గర్వంగా చూపిస్తాడు. ఎక్కడా మర్చిపోడు కూడాఖి అంటూ సంతోషంగా చెబుతోందామె. నీళ్లు లేదా పండ్ల రసాలు తాగడానికి ఇష్టపడని పిల్లలకు ఇలాంటి హంగులూ ఆర్భాటాలూ అవసరమే మరి. 'ఇట్స్ గుడ్ బై ట్వంటీస్' అకౌంట్‌లో ఖిమై సన్స్ న్యూ స్కూల్ వాటర్ బాటిల్ఖి పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ రీల్‌కు ఐదున్నర లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. అలాగే సరదా సరదా కామెంట్స్ వహ్వా అనిపిస్తున్నాయి. ▫



## ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- ★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ★ ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
- ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

**Gmail: cheli@vaartha.com**

## చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. గుకేశ్, లిరెన్ మధ్య మళ్లీ డ్రా



**ఢిల్లీ:** డ్రాల పర్వం కొనసాగుతున్న ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో పదో గేమ్‌లో సైతం అదే ఫలితం నమోదైంది. గుకేశ్, లిరెన్ మధ్య జరిగిన పదో గేమ్ కూడా డ్రా గా ముగిసింది. ఈ టోర్నీలో ఇది ఎనిమిదో డ్రా కాగా వరుసగా ఏడోది. 36 ఎత్తుల తర్వాత ఇరువురు ఆటగాళ్లు డ్రాకు అంగీకరించారు. ఈ టోర్నీ తొలి గేమ్‌ను లిరెన్ గెలుచుకోగా మూడో గేమ్‌ను గుకేశ్ నెగ్గాడు. ఆ తర్వాత ఇద్దరూ గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నా ఫలితాలలో మాత్రం మార్పు రావడం లేదు. పదో గేమ్ ముగిసిన తర్వాత ఇరువురూ 5 పాయింట్లతో సమానంగా నిలిచారు.

## బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్స్‌కు అన్మోల్





**ఢిల్లీ:** యువ భారత మహిళా షట్లర్ అన్మోల్ ఖర్బ్ గువహటి మాస్టర్స్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. అన్మోల్‌తో పాటు పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్, మహిళల డబుల్స్‌లో అశ్విని-తనీషా జోడీ సైతం ఫైనల్స్‌కు అర్హత సాధించింది. గూవహటిలో జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో 17 ఏండ్ల అన్మోల్ 21-19, 21-17తో భారత్‌కే చెందిన మాన్సి సింగ్‌ను 40 నిమిషాల్లోనే ఓడించింది. అలాగే మహిళల డబుల్స్‌లో మూడో సీడ్ భారత ద్వయం తనీషా-అశ్విని 21-14, 21-14తో చైనాకు చెందిన షు లియాంగ్‌వాంగ్ టింగ్ జిను చిత్తు చేశారు. మరోపక్క పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కుమార్ 13-21, 21-14, 21-16తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్‌తో జరిగిన హోరాహోరి పోరులో విజయం సాధించాడు.

ఆట



## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. కేరళపై బెంగళూరు హ్యాట్రిక్

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ ఏడో విజయం నమోదు చేసుకుంది. స్టార్ స్ట్రయికర్ సునీల్ ఛెత్రి 8వ నిముషం, 73వ నిముషం, 90+8వ నిమిషాల్లో హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించడంతో ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ విజయం సాధించింది. ఈ పోరులో బెంగళూరు జట్టు 4-2 గోల్స్‌తో కేరళ బ్లాస్టర్స్‌పై గెలుపొందింది. భారత మాజీ కెప్టెన్ ఛెత్రి ఇండియన్ సూపర్ లీగ్‌లో హ్యాట్రిక్ నమోదు చేసిన పెద్ద వయస్కునిగా (40 ఏళ్ల 126 రోజులు) రికార్డుల్లోకి ఎక్కాడు. గతంలో ఒగ్బచే (38 ఏళ్ల 96 రోజుల్లో) పేరిట ఉన్న ఈ రికార్డును ఛెత్రి తిరగ రాశాడు. ర్యాన్ విలియమ్స్ 38వ నిమిషంలో ఒక గోల్ చేశాడు. కేరళ బ్లాస్టర్స్ తరపున జీసెస్ జిమెన్జ్ 56వ నిమిషంలోను, ఫ్రెడ్డీ 67వ నిమిషంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో ప్రత్యర్థి గోలో పోస్ట్‌పై ఐదుసార్లు దాడి చేసి అందులో నాలుగు గోల్స్ సాధించగా. కేరళ బ్లాస్టర్స్ ఏడు సార్లు ప్రయత్నించి అందులో రెండు సార్లు మాత్రమే సఫలమైంది. కాగా ఈ సీజన్లో 11 మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఫుడ్‌బాల్ క్లబ్ 7 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 23 పాయింట్లు ఖాతాలో వేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అలాగే కేరళ జట్టు 11 పాయింట్లతో పట్టిక పదో స్థానంలో నిలిచింది. మరో మ్యాచ్లో ఈస్ట్ బెంగాల్ 2-0 గోల్స్ తేడాతో చెన్నైయిన్ ఫడ్‌బాల్ క్లబ్‌పై గెలుపొందింది. ఈస్ట్ బెంగాల్ జట్టు తరఫున విష్ణు 54వ నిమిషంలో, జాక్సన్ సింగ్ 84వ నిమిషంలో చెరో గోల్‌తో సత్తా చాటారు.

# రోహిత్ సేన ఘోర పరాజయం

### 157 పరుగులతో ఆస్ట్రేలియా ఘన విజయం

### పింక్ దెబ్బకు భారత్‌కు వరల్డ్ ఛాంపియన్ ఫైనల్స్ డౌటే





**ఢిల్లీ:** పెర్త్ టెస్టులో విజయం సాధించి, కాలర్ ఎగరేసిన టీమిండియా జట్టుకు అడిలైడ్‌లో ఘోర పరాజయంతో నేలకు దిగి వచ్చింది. అడిలైడ్ వేదికగా జరిగిన డేనైట్ టెస్టులో ఆస్ట్రేలియా మరోసారి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుని టీమ్ ఇండియాకు ఘోర పరాజయాన్ని అందించింది. ఈ డేనైట్ టెస్టులో భారత జట్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల కంటే తక్కువ స్కోరుకే కుప్పకూలింది. టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 180 పరుగులకే పరిమితం కాగా, ఆ తర్వాత ఆస్ట్రేలియా 337 పరుగులు చేసి భారత్‌పై 157 పరుగుల ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 157 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా కంటే వెనుకబడిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.

ఈ విధంగా, ఆస్ట్రేలియా కేవలం 19 పరుగుల లక్ష్యాన్ని అందుకుంది. ఆతిథ్య జట్టు దానిని సులభంగా సాధించి 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆదివారం నాడు టీమిండియా 5 వికెట్లకు 128 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. క్రీజులో రిషబ్ పంత్, నితీష్ కుమార్‌రెడ్డి ఉన్నారు. అయితే, మిచెల్ స్టార్క్ రిషబ్ పెవిలియన్‌కు చేర్చడంతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత్ 200 పరుగులు చేయలేకపోయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రానాలను అవుట్ చేశాడు. అదే సమయంలో నితీష్ కొట్టిన షాట్లు జట్టును 157 పరుగులకు మించి తీసుకెళ్లి ఇన్నింగ్స్ కోల్పోయే ప్రమాదాన్ని నివారించాడు.

అయితే, అతనిని ఔట్ చేయడం ద్వారా కమిన్స్ తన 5 వికెట్లను పూర్తి చేశాడు. చివరి వికెట్ స్కాట్ బోలాండ్‌కు దక్కింది. అతను మొదటి ఇన్నింగ్స్‌లో మాదరిగా రెండవ ఇన్నింగ్స్‌లో కూడా ముఖ్యమైన టాప్ ఆర్డర్ వికెట్లను తీసుకున్నాడు. భారత మొత్తం 175 పరుగులకే ఆలౌట్ కావడంతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 200 పరుగుల మార్కును కూడా దాటలేకపోయింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 180 పరుగులకే ఆలౌటైంది. తిరిగి జట్టులోకి వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలమయ్యాడు.

అతను మిడిల్ ఆర్డర్‌లో ఆడడం కూడా జట్టుకు సహాయం చేయలేదు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా, పెర్త్ టెస్ట్ స్టార్లు యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి కూడా ఈ మ్యాచ్‌లో విఫలమయ్యారు. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఊహించని షాక్.

ఈ ఓటమితో టీమిండియాకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ రూపంలో మరో దెబ్బ తగలింది. ఈ మ్యాచ్‌కు ముందు 110 పాయింట్లు, 61.11 శాతంతో అగ్రస్థానంలో నిలిచిన భారత్, అడిలైట్ ఓటమి తర్వాత ఏకంగా 3వ స్థానానికి పడిపోయింది. పాయింట్ల శాతం 57.29కి పడిపోవడంతో మూడవ స్థానంలోకి దిగజారింది. ఇక ఆస్ట్రేలియా అగ్రస్థానం చేరుకోగా, 60.71 పాయంట్ల శాతంతో డబ్ల్యూటీసీ ఫైనల్ దిశగా అడుగులు వేసింది. టీమిండియాకు ఊహించని షాక్ ఇచ్చిన సౌతాఫ్రికా రెండో స్థానంలో ఎగబాకింది. 59.26 పాయింట్ల శాతంతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడేందుకు దూసుకొస్తోంది.

## టెస్టు సిరీస్ ఇంగ్లండ్ కైవసం

### 323 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు





**ఢిల్లీ:** న్యూజిలాండ్ గడ్డపై ఇంగ్లండ్ జట్టు తమ జోరును కొనసాగించి టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెల్లింగ్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్‌ను 323 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తు చేసింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీసును మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో ఇంగ్లీష్ జట్టు కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సొంతం చేసుకోవడం 16 ఏళ్ల తర్వాత ఇదేతొలిసారి కావడం విశేషం. ఇక మ్యాచ్ విషయానికివస్తే 583 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బ్లాక్ క్యాప్స్ 259 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో టామ్ బ్లండెల్ 115 పరుగులతో సెంచరీ చేసి టాప్ స్కోరర్గా నిలిచాడు. ఇంగ్లం డ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 3 వికెట్లు పడగొట్టగా, క్రిస్ వోక్స్ 2 వికెట్లు, కార్సే మరో 2 వికెట్లు సాధించారు. అంతకుముందు ఇంగ్లండ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 427 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ 106 పరుగుల సూపర్ సెంచరీతో చెలరేగాడు. అదేవిధంగా బెన్ డకెట్ 92 పరుగులు, జాకెబ్ బెతల్ 96 పరుగులు చేసి తృటిలో వీరిద్దరూ సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నారు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 10 వికెట్లు నష్టానికి 280 పరుగులు చేయగా, న్యూజిలాండ్ 10 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. ఇక ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 424 పరుగులు చేసి డిక్లేర్ చేయగా, న్యూజిలాండ్ 10 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. ఫలితంగా 323 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు.

## వాణిజ్యం

# ఈక్విటీల్లో పెట్టుబడులకు అవగాహన ముఖ్యం

**ముంబై, డిసెంబరు 8:** స్టాక్ మార్కెట్‌ను ఎలాంటి కష్టం లేకుండా డబ్బు సంపాదించే మార్గంగా చాలా మంది భావిస్తారు. ఇందులో కొంతవరకు వాస్తవం లేకపోలేదు. కానీ, ఫ్రీగా డబ్బులు రావన్న తర్వాత మాత్రం విస్మరించకూడదు. గతంలో స్టాక్ మార్కెట్ లావాదేవీలన్నీ కాగితాల మీది జరిగేవి. ఒక షేర్ కనాలన్నా, అమ్మలన్నా పెద్ద తతంగమే ఉండేది. పైగా ఆ షేర్లు మన ఖాతాలో జమ అయ్యేందుకు రజుల్ పట్టింది. కానీ ప్రస్తుతం టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. దాంతో ట్రేడింగ్ చాలా సులువైంది.



అంటే క్షణాల్లో స్టాక్ అమ్మడం, కొనడం జరిగి పోతుంది. కానీ గతంలో స్టాక్ మార్కెట్లోకి వచ్చిన వ్యక్తులు డబ్బు పోగుట్టుకున్నా అనుభవం గడించేవారు. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఎవరో చెప్పారని, యూట్యూబ్‌లో ఏదో వీడియోలు చూశామని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టి భారీగా నష్టపోతున్నారు. దీంతో మార్కెట్ పై నిందలేస్తూ, ఇదో జూదమని, గ్యాంబ్లింగని స్టాక్ మార్కెట్ నుంచి నిరమిస్తున్నాయి. సరైన అవగాహన పెంపొందించుకోకుండా మార్కెట్లోకి ప్రవేశించి చేతులు కాల్చుకుని మార్కెట్లను నిందించడం సరికాదు. మార్కెట్లోకి రావాలనుకునేవారు, ఇప్పటికి వచ్చినవారు: ముందుగా అవగాహన పెంచుకోవాలి. కేవలం స్టాక్స్ లోనే కాకుండా ఇండెక్స్‌లు, మ్యుచువల్ వంద, ఈటీ ఎఫులు వంటి ఎన్నో మార్గాల్లో పెట్టుబడి పెట్ట వచ్చు. స్టాక్స్ కొనాలంటే ఏ సమయంలో తీసుకోవాలి. ఎందుకు వాటిని ఎంచుకోవాలి. వాల్యుయేషన్ల మాటేంటి, త్రైమాసిక ఫలితాలు ఎలా ఉన్నాయి. ఎలాంటి సమయంలో తీసుకోవాలి.. ఎందుకు వాటినే ఎంచుకోవాలి.. వాల్యుయేషన్ల మాటింటీ, త్రైమాసిక ఫలితాలు ఎలాఉన్నాయి. కంపెనీ కాన్ఫరెన్స్ కాలాల్లో ఏం చెప్పాలి, మార్కెట్లో ఉన్నవారు చేయాల్సి న, చేయకూడని కొన్ని అంశాలను పరిశీలిద్దాం. అవగాహన లేనప్పుడు ట్రేడింగ్‌కు దూరంగా ఉండండి. ఇన్స్టాంట్ మనీ కోసం తాప త్రయపడకండి. పెట్టిన గంటలోనో, ఒక రోజులోనో లాభాలు వచ్చేయాలని ఆశించకండి. ట్రెడింగ్‌లో లాభాలతో నష్టపోయేది ఎక్కువ. కాబట్టిపూర్తిజ్ఞానం లేకుండా డబ్బులతో ప్రయోగాలు చేయకండి. సామాజిక మాధ్యమాల్లో రకరకాలవ్యక్తులు ఊదరగొట్టి జాగ్రత్తలు చూసి మీ కష్టార్జితంతో చెలగాటమాడుతారు. వారి మాటలు నమ్మకండి. మీరు ట్రేడింగ్ చేస్తున్నారా, అంటూ ఫోన్ కాల్స్ చేసి మీకు అందిస్తాం. అనేవాళ్లను నమ్మకూడదు.ఏ పని చేసిన మీద ఆధారపడి కుటుంబం ఉందనడం మరవకూడదు. ఏ పని మీపై ఆధారపడి కుటుంబం ఉందనే పరిశీలన మరవకూడదు. మార్కెట్ పై అవగాహన పెంచుకోండి. రియల్టైమ్లో పేపర్డ్ చేస్తూ క్రమంగా పట్టు సాధించండి. మీదగ్గర ఎంత డబ్బున్నా ప్రారంభంలో ట్రేడింగ్‌కు దూరంగా ఉండండి. ఇన్వెస్ట్‌మెంట్‌పై దృష్టి పెట్టండి. ట్రేడింగ్ వేరు ఇన్వెస్ట్మెంట్ వేరనే పరిశీలించి నిత్యం గుర్తుంచుకోండి.

# పెళ్లిళ్ల సీజన్‌లో కార్ల విక్రయాల జోరు

**ముంబై, డిసెంబరు 8:** పండుగల సీజన్ ముగిసినప్పటికీ భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీలో జోష్ తగ్గలేదు. పెళ్లిళ్ల సీజన్‌తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మంచి గిరాకీ నెలకొనడంతో కార్ల విక్రయాలు నవంబర్ మాసంలో జోరందుకున్నాయి. మారుతి సుజుకీ ఇండియా, టాటా మోటార్స్, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తదితర దిగ్గజ వాహన సంస్థ దేశీయ అమ్మకాలు పెరిగాయి. 2024 నవంబర్ మాసంలో దాదాపు 3,50,000 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గత యేడాది (2023) ఇదే నెల నవంబర్ మాసంతో పోల్చితే కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధి నమోదయ్యింది. 2023 నవంబర్‌లో 3,35,954 యూనిట్ల విక్రయాలు జరిగాయి. పలు కారణాలతో నవంబర్ మాసంలో విక్రయాల జోరు కొనసాగడంతో భారత ఆటోమొబైల్ పరిశ్రమలో ఉత్సాహం నెలకొంది. పెళ్లిళ్ల సీజన్, గ్రామీణ ప్రాంతాల నుంచి డిమాండ్ నెలకొనడంతో పాటు ఎస్‌యువి (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్స్) అమ్మకాలు పెరగడం, లిమిటెడ్ ఎడిషన్ మోడళ్లకు డిమాండ్ నెలకొనడం వాహన విక్రయాల పెరిగేందుకు దోహద పడినట్లు మారుతి సుజుకీకి చెందిన మార్కెటింగ్ అండ్ సేల్స్ విభాగ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ఫలితంగా ఫెస్టివల్ సీజన్ కారణంగా అక్టోబర్ మాసంలో ఏర్పడిన కార్ల విక్రయాల జోరు నవంబరు మాసంలో కూడా కొనసాగిందన్నారు. మారుతీసుజుకీ నవంబర్ మాసంలో దేశీయ మార్కెట్‌లో 1,41,312 యూనిట్ల విక్రయాలను నమోదు చేసుకుంది. గత ఏడాది నవంబర్ మాసంలో నమోదైన 1,34,158యూనిట్ల విక్రయాలతో పోల్చితే 5శాతం వృద్ధిని సాధించింది. మారుతీ మొత్తం పోర్ట్‌ఫోలియోలో ఎస్‌యూవీల వాటా 29 శాతంగా ఉన్నట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదట్లో ఇది 25.2 శాతంగానే ఉంది. చిన్న కార్ల విక్రయాలు స్వల్పంగా తగ్గాయి. ఇటీవల స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్ అయిన హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దేశీయ విక్రయాలు 2శాతం తగ్గాయి. 2024 నవంబర్‌లో 48,246యూనిట్ల విక్రయాలను హ్యుందయ్ ఇండియా నమోదుచేసుకుంది. టాటామోటార్స్ నవంబర్‌లో 47,117 యూనిట్ల విక్రయాలతో 2023 నవంబర్ మాసంతో పోల్చితే 2.1 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ 24,446 యూనిట్ల విక్రయాలతో 44.4 శాతం వృద్ధిని సాధించింది.



# పరుగులు పెడుతున్న ఇపిఎఫ్ఓ కార్పస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రతి నెలా వారికి వచ్చే జీతంలో కొంత భాగం దీనిలో జమచేస్తారు. యజమాని కూడా అదే మొత్తం ఆ ఉద్యోగి, కార్మికుడి ఖాతాలో వేస్తారు. ఉద్యోగ విరమణ సమయానికి అది పెద్ద మొత్తంగా మారి ఆదుకుంటుంది. ఈపీఎఫ్ పథకాన్ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్‌ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఓ) నిర్వహిస్తుంది. కాగా, ఇపిఎఫ్ఓపెట్టుబడి కార్పస్ గత ఐదేళ్లలో రెట్టింపుఅయ్యింది. దాదాపు రూ.24.75 లక్షల కోట్లకు చేరుకుంది. కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఇటీవల లోక్ సభలో ఇపిఎఫ్ఓ కార్పస్ గురించి వివరించారు. 2024 మార్చి 31 నాటికి రూ.24.75 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించారు. ఈ మొత్తం 201920లో కేవలం రూ.11.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఐదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగి రికార్డు నెలకొల్పింది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం తెలియజేసిన పెట్టుబడి నమూనాకు అనుగుణంగా ఇపిఎఫ్ఓ వివిధ మార్గాలలో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుంది. వాటిలో డెట్ సెక్యూరిటీలు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లుఉంటాయి. 2015 మార్చి 31వ తేదీన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ), ఇపిఎఫ్ సమావేశం జరిగింది. దానిలో ఆమోదించిన ప్రకారం అదే ఏడాది నుంచి సెంట్రల్ ఎక్స్ఛేంజ్ ఫండ్‌లలో ఇపిఎఫ్ఓ పెట్టుబడులు మొదలయ్యాయి. ఇపిఎఫ్ఓ క్రమం తప్పకుండా ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సూచనలను తీసుకుంటుంది. ముఖ్యంగా ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ఫండ్స్‌ల ద్వారా డబ్బులను ఇన్వెస్ట్ చేస్తుంది. అలాగే భారత ప్రభుత్వ వాటాల ఉప సంహరణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఇపిఎఫ్ఓలలో కూడా పెట్టుబడులు పెడుతుంది. లోక్ సభలో మంత్రి తెలిపిన వివరాల ప్రకారం 2024-25 (అక్టోబర్ 2024 వరకూ) ఇపిఎఫ్ఓ రూ.34,207 కోట్లను ఇపిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేసింది. కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్



మాండవియా అధ్యక్షతన నవంబర్ 30వ తేదీన ఇపిఎఫ్ఓ సెంట్రల్ బోర్డు ట్రస్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధిక ఆదాయం పొందే విధానంలో భాగంగా సీపీఎస్ఈ, భారత్ 22 ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్ పెట్టుబడుల కోసం రిడెంప్షన్ పాలసీని ఆమోదించారు. అలాగే సెబీ నియంత్రణలో ఉండే పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ (పీఎస్‌యూ) స్పాన్సర్డ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్టీలు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు జారీ చేసిన యూనిట్లలో పెట్టుబడుల కోసం విధివిధానాలను రూపొందించారు. ఈపీఎఫ్ చందాదారులందరికీ మెరుగైన రాబడిని అందించే క్రమంలో భాగంగా అనేక నిర్ణయాలను ఇపిఎఫ్ఓ తీసుకుంటోంది.

# యేడాదిలో లక్ష దాటనున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 8:** వేగంగా వృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత స్టాక్‌మార్కెట్ 2025లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. తాజాగా అందించిన నివేదిక ప్రకారం, బీఎస్ఈ సెన్సెక్స్ 105,000 వరకు వెళ్లవచ్చని అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ తెలిపింది. ఇందుకు బలమైన ఆదాయాలు, ఆర్థిక స్థిరత్వంతోపాటు దేశీయ పెట్టుబడి కారణంగా ఉంటుందని చెప్పుకొచ్చింది. మోర్గాన్ స్టాన్లీ ప్రకారం, సెన్సెక్స్ 105,000కి చేరుకునేందుకు 30 శాతం అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 93,000 వరకు వెళ్లవచ్చు అని ఉద్ఘాటించింది. ఇది ప్రస్తుత స్థాయి కంటే 14 ఎక్కువగా ఉంటుంది. మోర్గాన్ స్టాన్లీకి చెందిన రిధమ్ దేశాయ్ ప్రకారం, భారతదేశం ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్తే, ప్రైవేట్ పెట్టుబడులను పెంచి, వడ్డీరేట్లు, వృద్ధి మధ్య సమతుల్యతను కొనసాగిస్తే, సెన్సెక్స్ 23పి/ఇ నిష్పత్తిలో ట్రేడ్ అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఇది గత 25సంవత్సరాల సగటు కంటే 20 రెట్లు ఎక్కువ ఉంది. ప్రతిదీ సాధారణంగా ఉంటే, సెన్సెక్స్ ఆదాయాలు ప్రతి సంవత్సరం 17 పెరుగుతాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇందు కోసం, ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన రిటైల్ పెట్టుబడి, నియంత్రిత స్టాక్ సరఫరా ఉండాలని సూచించింది. దీనితో పాటు భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, ప్రభుత్వ సంస్కరణలు, విదేశీ పెట్టుబడులు పెరగడం సెన్సెక్స్‌కు సానుకూల సంకేతాలుగా ఉంటాయని తెలిసింది.



# మహిళలకు కేంద్ర ప్రభుత్వం బెస్ట్ స్కీమ్

**ముంబై, డిసెంబరు 8:** మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభు త్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ఒకటి మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎంఎస్ఎస్‌సి). మహిళలను పెట్టుబడుల వైపు ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టబడింది. మహిళలు చేసిన పెట్టుబడులపై ఆకర్షణీయమైన రాబడిని అందిస్తోంది. కేంద్ర బడ్జెట్ 2023లో భారత ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మహిళలకు మద్దతుగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా రూ. మహిళలు లేదా బాలికల పేరుతో 2 సంవత్సరాల కాలానికి 2 లక్షలు అందజేస్తున్నారు. దీనిపై అధిక వడ్డీ చెల్లిస్తున్నారు. ఈ పథకం పోస్టాఫీసుతో పాటు అనేక బ్యాంకుల్లో అందుబాటులో ఉంది. 2023లో ప్రారంభించిన ఈ పథకం రెండేళ్లపాటు అంటే మార్చి 2025 వరకు అందుబాటులో ఉంటుంది. మహిళా పెట్టుబడిదారులే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టే వారికి సంవత్సరానికి 7.5శాతం స్థిర వడ్డీ లభిస్తుంది. వడ్డీ ప్రతి 3 నెలలకు లెక్కిస్తారు. తర్వాత ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. ఈ స్కీమ్‌లో చేరేందుకు ఏ మహిళకైనా అనుమతి ఉంది. ఈ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ ఖాతా ఉన్నవారు.. ఇందులో కనిష్ఠంగా రూ.1,000 నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చు. దీని కాల పరిమితి రెండేళ్లని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్ కాలిక్యులేటర్ ప్రకారం, మహిళలు ఈ స్కీమ్‌లో రూ.50,000 పెట్టుబడి పెడితే, రెండేళ్లలో వారికి రూ.8,011 వడ్డీని అందజేస్తారు. అంటే మెచ్యూరిటీ సమయంలో మొత్తం రూ.58,011 అందుకుంటారు. అదే రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో 7.5 శాతం వడ్డీ రేటుతో రూ.1,16,022 పొందుతారు. రూ.1,50,000 డిపాజిట్ చేస్తే రెండేళ్ల తర్వాత రూ.1,74,033 అందుకుంటారు. ఇందులో వడ్డీ ఆదాయం రూ.24,033. ఈ పథకంలో రూ.2,00,000 పెట్టుబడి పెడితే, వడ్డీ కింద 32,044 రూపాయలు లభిస్తుంది. మొత్తంగా మెచ్యూరిటీ సమయానికి 2,32,044 రూపాయలు అందుకుంటారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.